20-6Pg1fB.qxd:20-6Pg1fB.qxd 01/01/01 7:45 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 141 పేజీలు: 12 వెల: 6.50


తమిళనాట కల్తీ మద్యానికి 9 మంది బలి 2లో

ఢిల్లీలో భారీగా వడగాడ్పులు: 15 మంది మృతి 9లో

# పాలన గాడిలో పెడతా

**• అధికారులు అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలి • పరిధికి మించి తప్పులు చేసిన వారిపైనే చర్యలు • ప్రతి వాగ్దానం అమలు చేస్తా: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,జూన్19.ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో ప్రజలకు చేసిన ప్రతి వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఇప్పటికే సామాజిక ఫింఛనులు పెంచామన్నారు.ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం విషయంలో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామన్నారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పట్టుగొమ్మలుగా అధికార యంత్రాంగం వ్యవహరించాలని సూచించారు. అధికారులు అంకితభావంతో ప్రజలకు సేవ చేసే దిశలో అడుగులు ముందుకు వేయాలి తప్పించి రాజకీయ నేతలు చెప్పింది చేయ కూడదన్నారు.గత అయిదేళ్ల కొందరు అధికారుల వ్యవహరించిన తీరువల్ల ప్రభుత్వ పాలనా వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందన్నారు. సిఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి పూర్తి స్థాయిలో వివిధ శాఖలపై క్షణంగా పరశీలిస్తూ సమీక్షించారు.ఆయా శాఖల్లో వివిధ పెండింగ్ డాక్యుమెంట్లు.ఇతరంశాలపై ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019కి ముందు తమ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి పనులు పెండింగ్ ఫైల్స్ చేరడం బాధకలిగిస్తోందన్నారు..అఖిల భారత సర్వీసులకు చెందిన కొందరు అధికారులు గత ఐదేళ్లలో వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు బాధ్యతలను స్వీకరించిన సందర్భంలోను, పలువురు ఉన్నతాధికారులు తనను కలిసి అభినందిస్తున్న వేళ ఆయన చాలా నిష్కర్షగా వ్యాఖ్యానించారు.తాను ఈ అంశాలను వేటిని పట్టించుకోను, కక్షసాధింపులు ఉండవన్నారు. అయితే పరిధికి మించి తప్పులు చేసిన వారు ఆ పరిధిలో చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఐఎఎస్, ఐపిఎస్ వంటి గౌరవప్రదమైన సర్వీసులో ఉన్న అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తారని తాను భావించలేదన్నారు.

'నాకేదో అన్యాయం జరిగిందన్న బాధ లేదు. నాకు జరిగిన అన్యాయం గురించి నేనెప్పుడూ మాట్లాడను. రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి మళ్లీ మీతో వివరంగా మాట్లాడతాను' అని వారికి స్పష్టంచేశారు. వ్యవస్థలను మళ్లీ పరిపాలన గాడిలో పెడతానని అన్నారు.పరిపాలన భ్రష్టుపట్టడంలో కొందరు అధికారులు పోషించిన పాత్రపై ఆయన తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విభాగాలన్నీ నిస్తేజమయ్యాయని, వ్యవస్థలన్నీ గాడి తప్పాయని మండిపడ్డారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పింఛను పథకానికి పెట్టిన "ఎన్టీఆర్ భరోసా" పేరునే ఇప్పుడు కుడా కొనసాగించనున్నారు. వృద్దులు,వితంతువు,ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు,కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జులై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు.ఇందులో ఏప్రిల్,మే,జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6 వేలకు పెంచారు. పూర్తి >>2



బుధవారం డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్

## పంచాయతీరాజ్ వ్యవస్థ ఇక బలోపేతం 2లో

**మంత్రిగా అధికార బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్**

**పలు దస్త్రాలపై సంతకాలు చేసిన డిప్యూటీ సిఎం**

## నేడు అమరావతిలో సిఎం పర్యటన

**ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి ప్రారంభం**

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల20న రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించనున్నారు.ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచి ఉదయం 11గంటలకు పర్యటన ప్రారంభమవుతుంది. 2015 అక్టోబరు 22న ఉద్దండురాయుని పాలెంలో రాజధాని శంకుస్థాపనజరిగిన ప్రాంతాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించనున్నారు.అనంతరం సీడ్ యాక్సిస్ రోడ్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు,మంత్రులు,న్యాయమూర్తులు.,గృహ సముదాయాలు,ఐకానిక్ నిర్మాణాల కోసం పనులు మొదలుపెట్టిన సైట్‌లను పరిశీ >>2

## కొత్త డిజిపిగా ద్వారకా తిరుమలరావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్19:** ఎపి డిజిపిగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి ద్వారకా తిరుమలరావు, బుధవారం మధ్యాహ్నామే సిఎం చంద్రబాబును సిఎం ఆఫీస్‌లో కలిశారు. ఆ సమయంలోనే సిఎం ఆయన్ను డిజిపిగా నియమిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చారని తెలుస్తోంది.

## గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 100 రోజుల ప్రణాళిక

**దిశ స్టేషన్ల పేరుమార్చుతాం**

**హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనిత**

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో ఎవ్వరైనా వ్యవహరించాలని చూస్తే వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.లైంగిక వేధింపులకు పాల్పడే వారిని అసలు వదిలేదన్నారు.దిశ చట్టాన్ని అనుసరించి ఏర్పాటైన పోలీసుస్టేషన్లు కొనసాగిస్తామన్నారు. దిశ పేరును మారుస్తామని స్పష్టం చేసారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తామ >>2



బుధవారం హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వంగలపూడి అనిత




20-6pg2exHMNWJQE.qxd:20-6pg2exHMNWJQE.qxd 01/01/01 7:39 AM Page 1





బుధవారం రాజ్‌గిర్‌లో ఉన్న నలంద విశ్వవిద్యాలయం నూతన క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

# 'నలంద'కు కొత్త వెలుగు

## విశ్వవిద్యాలయాన్ని పునఃప్రారంభించిన ప్రధాని మోదీ

**పాట్నా, జూన్ 19:** అగ్నిజ్వాలలు పుస్తకాలను కాల్చగలవు, జ్ఞానాన్నిమాత్రం కాదు అని నలంద విశ్వవిద్యాలయ నూతన క్యాంపస్ ప్రారంభోత్సవ సభలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఉన్న నలంద విశ్వ విద్యాలయంలోని నూతన ప్రాంగణాన్ని మోదీ ప్రారంభించారు. కొత్త క్యాంపస్‌కు వెళ్లడానికి ముందు ప్రధాని యునెస్కో వారసత్వ కట్టడం నలంద మహావీరను విజిట్ చేశారు. నలందలో ఉన్న ప్రాచీన కళలకు చెందిన శిథిలాలను ఆయన పరిశీలించారు. అయితే కొత్తగా నలంద విద్యాసంస్థను 2010లో ప్రారంభించారు. 2014 నుంచి ఇది ఫంక్షనింగ్‌లో ఉంది. ప్రాచీన నలంద యూనివర్సిటీ 5వ శతాబ్దం నుంచి ఉన్నది. ఆ రోజుల్లో ప్రపంచదేశాలనుంచి విద్యార్థులు వచ్చి చదివేవారు. సుమారు 800 ఏళ్ల పాటు నలంద విద్యాసంస్థ వర్ధిల్లింది. అయితే 12వ శతాబ్దంలో విదేశీయుల దండయాత్రతో ప్రాచీన నలంద విద్యాసంస్థ ధ్వంసమైంది. విద్యాసంస్థ పునఃప్రారంభసభలో మోడీ మాట్లాడుతూ నలంద కేవలం భారతదేశ పునరుజ్జీవన భూమిక మాత్రమే కాదు. దీనికి ప్రపంచంతో పాటు ఆసియాలోని అనేక దేశాల వారసత్వంతో అనుబంధం ఉందని అన్నారు. నలంద విశ్వవిద్యాలయ పునర్నిర్మాణంలో మన భాగస్వామ్య దేశాలు కూడా పాలుపంచుకున్నాయని, ఆయా స్నేహపూర్వక దేశాలకు అభినందిస్తున్నానని మోడీ పేర్కొన్నారు. నలందలోని ఈ కొత్త క్యాంపస్ భారతదేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేయనున్నదని మోడీ పేర్కొన్నారు. బలమైన మానవ విలువలపై నిలబడే దేశం మనదని, చరిత్రను పునరుద్ధరించడం ద్వారా మెరుగైన భవిష్యత్తుకు పునాది వేయడం ఎలాగో మనకు తెలుసన్నారు. నలంద అంటే ఒక గుర్తింపు, గౌరవం, ఒక విలువ, ఒక మంత్రం, ఒక అమోఘ కథ. నలంద అనంత సత్యానికి నిదర్శనం. పుస్తకాలు అగ్ని జ్వాలల్లో కాలిపోవచ్చు. కానీ అవే అగ్ని జ్వాలలు జ్ఞానాన్ని నాశనం చేయలేవని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, సిఎం నితీశ్ కుమార్, విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు.

## సిఎం పర్యటన

>> లించనున్నారు.గత ప్రభుత్వం అయిదేళ్ల తన పాలనలో రాజధాని నిర్మాణాలను నిలిపివేసిందని చంద్రబాబు ఆరోపించారు.భవనాలను పాడుబెట్టారని దుయ్యబట్టారు.70నుంచి 80శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను సైతం గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.గతంలో ప్రతి పక్షనేతగా రాజధాని పర్యటనకు వెళ్లిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం అడ్డుకుందన్నారు, ఆయన సిఎం హోదాలో రాజధాని ప్రాంతంలో పర్యటించి నిర్మాణస్థితి గతులను తెలుసుకోనున్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ ఇక బలోపేతం

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ స్థానికసంస్థలను ,పంచాయతీరాజ్ శాఖను అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతామని ఏపి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పంచాయతీ రాజ్ శాఖలో వినూత్నమైన మార్పులు తీసుకుని వస్తామన్నారు.అడవుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ,శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాష్ట్రాన్ని సమగ్రవంతంగా ముందుకు నడిపిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ తన నిర్దేశిత శాఖలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలు దస్త్రాలపై ఆయన సంతకాలు చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధుల మంజూరు దస్త్రంపై, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణ దస్త్రాలపై ఆయన సంతకాలు చేసారు.ఈ సందర్భంగా తమ మంత్రిత్వశాఖలో పనుల అమలులో జాప్యం జరుగకూడదన్నారు.ప్రతి అంశం నిర్ధిష్ట సమయంలోనే అధికారులు పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్కడ ఏ అవసరత ఉంది ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. అవినీతి లేని రీతిలో పారదర్శకతతో మనం పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనే మాట రాకూడదన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు.పనిదినాల పెంపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా నవరోగాల స్వీకరించి పరిష్కరించాలన్నారు.పల్లె సంత్సృప్తితో ఉన్నా నన్నారు.తనకు కేటాయించిన శాఖలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కట్టడం లేకుండా కృషి చేస్తానన్నారు.మంత్రిగా ప్రజల దగ్గరగా వెళ్లి సేవలుచేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు.జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు.

అటవీ సంపదను కాపాడి,పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు.ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. తమ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులకు ప్రజా ప్రయోజన శాఖల బాధ్యతలు అప్పగించడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు.సిని పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు.విశాఖ ఏజెన్సీ లో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.మంచి నీటి కొరత ఎక్కడా లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు.గ్రామీణ రహదారి వ్యవస్థకు మహార్దశను కల్పిస్తామన్నారు డిప్యూటీ సిఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కల్యాణ్‌కు మంత్రులు, జనసేన నేతలు అభినందనలు తెలిపారు.ఆయన్ను కలిసి వారిలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ పిఠాపురం నేత మాజీ ఎమ్మెల్యే వర్మ తదితరులున్నారు. వర్మ పవన్‌ను ఆలింగనం చేసుకుని భావోద్వేగానికిలోనయ్యారు. డిప్యూటీ సిఎంగా పవన్ బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు తెలియడంతో భారీగా అభిమానులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు.

## గాడిలో పెడతా

>> స్థాయిలో అస్వస్థతకు గురైనవారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు,కిడ్నీ,కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి,డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.కుష్ఠు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. అధికారులు అలసత్వం వదిలి ఉత్సాహంగా ఉండాలన్నారు.ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల మందుకు తీసుకుని వచ్చామన్నారు.వీటిలో మహిళలకు ఉచిత ప్రయాణం,ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు వంటి పథకాలు అమలుకు సంబంధించి నిర్మాణాత్మక కార్యాచరణ కావాలన్నారు.



మధ్యప్రదేశ్‌లోని దిన్‌దోరిలో గల చంద్రవిజయ్ మహావిద్యాలయ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ దంపతులు

# విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

## ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉద్యోగాల పంటకు

## 100 రోజుల యాక్షన్ ప్లాన్: మంత్రి నారా లోకేష్

**అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతలు స్వీకరానికి ముందే యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఎన్నికల్లో అపూర్వ విజయం తర్వాత మరో ఆలోచనకూడా లేకుండా తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాష్ట్ర ప్రజల కోసం తొలిరోజు నుంచి పని మొదలుపెట్టారు. ప్రజా దర్బార్‌తో ఓ వైపు నిత్యం వందలది ప్రజలు, కార్యకర్తలు, నాయకులను కలిసి వారి కష్టాల్ని పాల్పంచుకుంటూనే, హెచ్‌ఆర్‌డిమంత్రిగా విద్యా వ్యవస్థలో సమూల మార్పుల కోసం అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారు. త్వరలోనే ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, తల్లి దండ్రులతో భేటీ అయి. వారి ఆశలు, ఆకాంక్షల మేరకు దీర్ఘకాలికంగా విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని సంకల్పించారు. ఇందుకోసం వినూత్నమైన ఆలోచనా విధానంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సైతం సిద్ధం చేశారు. పేద బిడ్డలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించటం, విలువలతో కూడిన విద్యనందించటం తప్ప, సంబంధించిన పనులను ఉపాధ్యాయులకు అప్పగించరాదన్నది ఆయన అంతరంగంగా ఉంది.

**పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన:** పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పన, ఏళ్ల తరబడి హయ్యర్ ఎడ్యుకేషన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించటం, కోర్టుల్లో ఉన్న చిక్కుముడులను తొలగించి, ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ చేయటం, చిన్నారులకు దేశంలోనే నాణ్యమైన స్కూల్ కిట్స్ అందించి, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితోపాటు అయిదేళ్ల జగన్ పాలనలో ఉనికి కోల్పోయిన ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలకుమళ్లీ గతవైభవం తెచ్చి, ఉద్యోగాల పంట పండించేందుకు ప్రత్యేకంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్‌రూపొందించారు. అయిదేళ్లపాటు నిద్రావస్థలో ఉన్నయంత్రాంగాన్ని యాక్టివేట్ చేసే తనదైనముద్ర వేసేందుకు మంత్రి లోకేష్ సిద్ధమయ్యారు.

**పరిపాలనలో ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానం:** 2017-19 మధ్యకాలంలో కేవలం రెండేళ్ల మాత్రమే రాష్ట్రగ్రామీణాభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా లోకేష్ పనిచేసినప్పటికీ, ఆయా శాఖల్లో గతంలో ఎవరూసాధించనంత అభివృద్ధి చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఆయన తెచ్చిన సంస్కరణలకుగాను 2018లో ఆయనకు స్కోచ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. పరిపాలనలో ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నందుకుగాను, డిజిటల్ లీడర్ ఆఫ్ ది అవార్డు సాధించారు. గ్రామీణ పాలనలో సాంకేతికతను విజయవంతంగా ఏకీకృతం చేయటంలో లోకేష్ చేసిన కృషిని గుర్తించి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం ఇన్నోవేషన్ అవార్డును అందజేసింది. కలాం ఇన్నోవేషన్ఇన్ గవర్నెన్స్ అవార్డు లభించటం విశేషం.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 102429
2nd Prize Rs.7000/- 94121
3rd Prize Rs.3500/-
27271 31017 43599 51040 51591
63998 64368 75377 77845 99516
4th Prize Rs.200/-
0151 1998 2211 2501 3959 4220 6122
6514 7900 9467
5th Prize Rs.100/-
0634 1449 1584 2695 3170 3773 6872
7849 8995 9689
6th Prize Rs.50/-
0060 1508 2778 4171 5795 7315 9112
0245 1539 2808 4206 5834 7335 9396
0377 1585 2919 4293 5961 7438 9403
0399 1781 3035 4383 6073 7776 9446
0470 1824 3049 4502 6256 7872 9469
0763 1862 3067 4532 6317 7898 9560
1039 2147 3205 4562 6358 8077 9639
1175 2158 3220 4676 6724 8078 9838
1226 2367 3231 5019 6756 8127 9960
1286 2444 3659 5339 6993 8158 9983
1388 2472 3714 5375 7010 8256
1401 2483 3750 5536 7034 8446
1419 2484 3904 5576 7071 8788
1442 2651 4002 5652 7228 9060
1458 2693 4075 5779 7296 9111

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 188375
2nd Prize Rs.7000/- 34723
3rd Prize Rs.3500/-
11434 18701 30278 33581 35545
43402 46731 52508 60822 93009
4th Prize Rs.200/-
3055 5097 5701 6747 7195 7299 8770
8930 9006 9269
5th Prize Rs.100/-
0138 0838 2731 4125 4529 6672 7227
7779 7918 8964
6th Prize Rs.50/-
0246 1830 3481 4502 6392 7498 8824
0315 1898 3569 4637 6533 7647 8888
0580 2079 3647 4647 6622 7833 9054
0589 2084 3672 4657 6698 7943 9267
0724 2101 3803 4754 6782 8024 9341
1063 2178 3929 4761 6868 8034 9512
1175 2222 4060 4861 6917 8040 9518
1178 2337 4061 4974 6926 8116 9724
1353 2488 4097 5354 7080 8149 9741
1401 2624 4215 5418 7140 8183 9770
1426 2626 4223 5555 7278 8213
1536 2818 4240 6087 7283 8431
1642 2874 4311 6184 7292 8531
1652 2899 4421 6326 7477 8658
1793 3077 4447 6349 7489 8659

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 527841
2nd Prize Rs.7000/- 27457
3rd Prize Rs.3500/-
09983 10843 25956 30230 60646
62584 69806 72506 77577 90003
4th Prize Rs.200/-
0023 0740 1650 1934 2304 3573 3754
5187 5364 8850
5th Prize Rs.100/-
0332 0609 2378 3113 4763 4867 5777
7680 9485 9629
6th Prize Rs.50/-
0073 1472 2535 4320 5095 6597 8667
0108 1487 2542 4375 5133 6745 8697
0250 1507 2619 4404 5139 6916 8733
0498 1551 2870 4504 5248 7203 8895
0500 1558 3045 4528 5255 7265 8977
0614 1611 3270 4546 5376 7372 9256
0623 1687 3442 4620 5531 7414 9460
0627 1730 3527 4675 5599 7479 9463
0770 1757 3535 4708 5632 7489 9702
0812 1954 3810 4760 5713 7611 9704
1004 2070 3905 4773 5768 7688
1271 2080 3969 4880 5967 7689
1389 2185 3988 4886 6218 7726
1390 2401 4158 5067 6299 8052
1394 2404 4241 5071 6507 8417

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 354440
2nd Prize Rs.7000/- 32355
3rd Prize Rs.3500/-
15547 19211 25489 30173 33266
51502 52073 64424 83869 88296
4th Prize Rs.200/-
0270 0520 2778 3279 3408 3763 5514
5894 9136 9293
5th Prize Rs.100/-
2520 3165 3307 4456 5161 5416 6106
6373 7676 8273
6th Prize Rs.50/-
0153 1700 2672 4419 6349 7654 9307
0327 1716 2723 4677 6360 7667 9343
0416 1739 2834 4695 6404 7939 9431
0512 1846 2864 5281 6598 8253 9555
0645 1871 2918 5483 6633 8295 9568
0651 2027 2990 5586 6660 8320 9594
0665 2155 2995 5695 6935 8339 9663
0738 2162 3157 5704 7066 8722 9813
0828 2268 3174 5770 7248 8751 9877
0962 2300 3404 5838 7317 8831 9930
1098 2386 3470 5911 7340 8952
1129 2410 3524 5943 7365 9051
1418 2580 3761 6006 7367 9097
1549 2593 4204 6165 7369 9124
1626 2655 4330 6343 7541 9224

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 438266
2nd Prize Rs.7000/- 42659
3rd Prize Rs.3500/-
03199 03867 38596 44347 62149
65287 78331 80565 85954 91927
4th Prize Rs.200/-
0044 0461 0529 1047 1074 2923 7666
7770 7880 9625
5th Prize Rs.100/-
0527 2406 2545 2850 5123 5366 6240
6646 7279 8020
6th Prize Rs.50/-
0186 1323 3233 4697 5678 6987 8919
0315 1371 3295 4802 5876 7059 8935
0448 1474 3330 4879 5911 7074 9065
0481 1542 3352 5117 6031 7215 9137
0751 1791 3423 5182 6203 7536 9354
0862 1911 3543 5255 6234 7579 9360
0879 1929 3588 5258 6425 7635 9470
0922 2048 3609 5272 6457 7688 9490
0964 2345 3931 5361 6481 7852 9729
1084 2654 4030 5370 6544 8094 9737
1093 2663 4076 5501 6587 8119
1109 2782 4270 5554 6717 8254
1142 2866 4391 5617 6724 8291
1149 3016 4538 5660 6797 8422
1263 3226 4601 5662 6827 8716

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 315749
2nd Prize Rs.7000/- 35561
3rd Prize Rs.3500/-
02523 09301 22034 38228 48555
59050 61214 72540 83698 97216
4th Prize Rs.200/-
0879 1484 1638 1822 5991 6204 7486
7575 8323 8387
5th Prize Rs.100/-
1344 2663 4783 6197 6732 7057 7724
7769 8026 8513
6th Prize Rs.50/-
0023 1490 2898 4903 5939 7645 8876
0028 1647 3130 4964 6303 7783 8904
0068 1653 3170 5028 6309 7844 9361
0110 1682 3206 5157 6413 7968 9367
0403 1719 3400 5161 6480 8003 9522
0433 1817 3450 5166 6951 8142 9640
0561 2197 3526 5186 7014 8239 9757
0590 2272 3604 5294 7021 8279 9766
0649 2273 3885 5322 7033 8310 9854
0688 2435 4031 5349 7371 8347 9944
0753 2690 4576 5351 7378 8591
0963 2705 4643 5557 7385 8599
0982 2762 4725 5607 7416 8688
1156 2837 4797 5754 7448 8696
1418 2848 4888 5775 7613 8775

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 138691
2nd Prize Rs.7000/- 50245
3rd Prize Rs.3500/-
10221 18794 24405 38791 46729
47533 63879 72740 85482 91372
4th Prize Rs.200/-
0619 1012 1459 1465 1702 2836 3488
3764 5633 6384
5th Prize Rs.100/-
3986 5141 5918 6175 6565 7821 8019
8061 8680 8808
6th Prize Rs.50/-
0115 1713 2762 4317 5457 6853 9182
0373 1737 2863 4375 5604 6906 9188
0387 1760 3000 4430 5606 6921 9239
0437 1771 3015 4476 5644 7044 9331
0778 1794 3017 4523 5664 7203 9445
0812 1805 3126 4543 5764 7570 9547
1016 1876 3181 4591 5824 7582 9612
1054 2085 3272 4734 5967 7720 9669
1181 2095 3364 5086 6225 8138 9683
1269 2273 3459 5107 6381 8203 9755
1273 2354 3501 5151 6392 8204
1369 2356 3512 5240 6432 8670
1543 2389 3656 5247 6484 8711
1550 2395 4234 5314 6615 8729
1623 2398 4274 5335 6814 9159

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 237268
2nd Prize Rs.7000/- 57658
3rd Prize Rs.3500/-
10616 11315 15556 18225 46976
49404 59668 62020 70907 92439
4th Prize Rs.200/-
0711 0864 1102 2244 2348 4303 6529
8421 8977 9939
5th Prize Rs.100/-
0046 1359 1892 2958 5193 5728 6536
6732 7596 8268
6th Prize Rs.50/-
0105 1576 2787 4286 5785 7552 9007
0161 1593 2985 4423 5816 7557 9026
0291 1688 3005 4523 5930 7824 9176
0316 1810 3370 4630 6216 7872 9257
0405 2078 3375 4635 6392 8110 9301
0571 2104 3542 4772 6398 8184 9357
0607 2216 3545 5003 6409 8215 9526
0697 2247 3673 5325 6671 8253 9621
0816 2276 3714 5348 6689 8494 9707
0853 2350 3816 5380 6777 8536 9867
0932 2405 3892 5469 6778 8560
1024 2458 4111 5485 6832 8636
1197 2569 4150 5548 6862 8705
1215 2631 4248 5595 7321 8753
1228 2784 4266 5716 7472 8833

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 827923
2nd Prize Rs.7000/- 56656
3rd Prize Rs.3500/-
06459 30510 38231 38929 45173
49981 57545 65747 66214 98455
4th Prize Rs.200/-
1530 3055 3401 5089 6972 7163 7350
8475 9134 9462
5th Prize Rs.100/-
0206 2212 3445 3620 4234 5230 5332
6760 8078 9050
6th Prize Rs.50/-
0024 1052 3278 4917 6285 7555 8610
0036 1120 3361 5126 6462 7612 8767
0037 1156 3377 5202 6491 7649 8843
0069 1209 3597 5242 6501 7759 8945
0134 1485 3613 5426 6527 7778 9370
0233 1501 3677 5447 6644 7871 9383
0351 1691 3697 5572 6828 7947 9631
0428 1731 3707 5629 6846 7970 9726
0508 1862 3939 5647 7059 8025 9783
0516 1994 4023 5748 7088 8044 9967
0567 2570 4137 5790 7105 8266
0731 2661 4154 5851 7255 8267
0768 2768 4472 6062 7290 8294
0907 3001 4484 6068 7296 8350
1040 3226 4699 6189 7523 8596

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 847166
2nd Prize Rs.7000/- 63849
3rd Prize Rs.3500/-
00135 13539 27056 47404 59800
63254 77711 79673 80603 81499
4th Prize Rs.200/-
0016 0049 0513 1036 2427 5439 5879
5912 8655 9886
5th Prize Rs.100/-
0370 0605 0700 1756 1891 3802 4019
4716 5018 7962
6th Prize Rs.50/-
0115 0974 2096 3953 5866 7532 9068
0128 1161 2130 3960 6351 7541 9111
0140 1175 2151 4048 6418 7573 9340
0321 1212 2204 4079 6493 7595 9507
0382 1271 2309 4093 6496 7596 9512
0469 1308 2640 4210 6567 7987 9627
0503 1315 2873 4223 6804 8164 9628
0510 1380 2887 4502 6844 8220 9664
0525 1403 2942 4777 6959 8470 9682
0533 1571 2947 4827 7001 8581 9947
0666 1592 3091 4975 7050 8641
0683 1766 3487 5353 7164 8708
0706 1846 3547 5449 7384 8782
0754 1919 3814 5493 7386 8787
0951 1927 3815 5526 7410 9060

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 638895
2nd Prize Rs.7000/- 51965
3rd Prize Rs.3500/-
16418 16950 27842 38420 49320
51537 62739 73494 84495 95423
4th Prize Rs.200/-
0682 0899 3888 4774 6047 6516 7252
8021 8340 8773
5th Prize Rs.100/-
1124 2057 2530 3177 5327 5351 5779
7802 9177 9970
6th Prize Rs.50/-
0078 1322 2441 3779 5227 6376 9057
0177 1448 2520 3852 5286 6521 9123
0282 1721 2599 3859 5293 6738 9181
0357 1764 2769 3881 5354 6752 9294
0391 1888 2851 3886 5398 7077 9486
0403 1920 2982 4024 5426 7368 9496
0454 1932 3083 4053 5429 7395 9557
0614 2046 3111 4172 5560 7813 9682
0664 2083 3222 4221 5706 7988 9936
0702 2124 3224 4258 5774 8069 9976
0837 2165 3428 4583 6117 8202
0881 2213 3442 4788 6203 8690
0925 2235 3468 4797 6221 8903
0995 2331 3491 4903 6252 8948
1129 2404 3650 5038 6288 9045

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 237813
2nd Prize Rs.7000/- 94899
3rd Prize Rs.3500/-
15163 15921 26627 37254 48676
59575 59924 61785 72429 83482
4th Prize Rs.200/-
0594 1058 2600 3396 4704 5152 5302
7145 8032 9824
5th Prize Rs.100/-
0098 1458 2266 3797 5441 6190 6340
9420 9833 9978
6th Prize Rs.50/-
0064 1518 2802 4350 6608 7500 9459
0079 1588 2862 4359 6634 7555 9500
0137 1613 2959 4579 6672 7572 9505
0246 1654 3062 4591 6790 7914 9534
0333 1688 3131 4776 6848 8017 9535
0473 1775 3340 5071 6872 8114 9755
0549 1843 3405 5262 6881 8406 9784
0650 2255 3508 5312 6956 8501 9793
0654 2296 3567 5432 7005 8644 9878
0733 2348 3576 5601 7076 8748 9879
0931 2417 3711 5732 7148 8942
1094 2431 3940 5974 7261 8945
1182 2449 4117 6268 7299 8999
1516 2495 4128 6451 7374 9182
1517 2560 4214 6536 7467 9255

# శాప్ కార్యాలయాన్ని పరిశీలించిన క్రీడామంత్రి



బుధవారం శాప్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న క్రీడాశాఖా మంత్రి రాంప్రసాద్

**విజయవాడ, జూన్ 19, ప్రభాతవార్త :** శాప్ కార్యాలయాన్ని రాష్ట్రక్రీడలు, యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పరిశీలించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్)కార్యాలయానికి బుధవారం వచ్చిన మంత్రి కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన వస తులు కల్పించాలని ఆదేశించారు. ఈసందర ్భంగా క్రీడాకారుల సందర్శనార్థం శాప్‌కార్యాలయంలో తగు మార్పులు చేయాలని సూచించారు. సమ స్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇదే స్టేడియంలోని జిల్లా క్రీడాప్రాధి కారసంస్థను పరిశీలించారు. తొలిసారి శాప్ కార్యాలయానికి వచ్చినమంత్రికి శాప్ విసి పిఎస్ ప్రద్యుమ్న పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈకార ్యక్రమంలో రామకృష్ణ తదితర క్రీడాఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 24న కేబినెట్ భేటీ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రివర్గ సమావేశం ఈ నెల 24న జరుగనుంది. సిఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మొత్తం 25 మందితో ఏర్పడిన మంత్రి మండలి సమావేశం ఇదే. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10గంటలకు ఈ భేటీ నిర్వహించనున్నారు. కేబినేట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలను పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జారీ చేసారు. 21వ తేది సాయంత్రంలోపుగా ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం స్పష్టంచేసింది.ఈ క్రమంలో చంద్రబాబురేపటి నుంచి అమరావతి ప్రాంతంలో పర్యటించే అవకాశం ఉంది.

# తమిళనాట కల్తీ మద్యానికి 9 మంది బలి

**చెన్నై, జూన్ 19:** తమిళనాడు రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కలకలం సృష్టించింది. కళ్లకురిచి జిల్లాలలో కల్తీ మద్యం తాగి తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 10 మంది ఆసుపత్రి పాలయ్యారు. అస్వస్థతకు గురైనవారు కళ్లకురిచి ప్రభుత్వ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ సారా విక్రయాలపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈఘటన నేపథ్యం అధికారులు అప్రమత్తమయ్యారు. కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# 100 రోజుల ప్రణాళిక

>> న్నారు. గంజాయి,మాదక ద్రవ్యాలు చేసే వారిపై 100 రోజల యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్ళనున్నట్లు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.బుధవారం వంగలపూడి అనిత సచివాలయంలోని తన ఛాంబర్‌లో హోంమంత్రిగా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఉన్నతస్థాయి పోలీసు అధికారులు, ఇతర శాఖ అధికారులు,నాయకులు,కార్యకర్తలు ఆమెను అభినందించారు.అనిత మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ రవాణాను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పోలీసుల్లో గత ప్రభుత్వ ఆలోచనలతో ఉన్న వారు పక్కకు తప్పుకోవాలని కోరారు. తప్పు చేసే వారికి శిక్షణ తప్పదన్నారు. సిఎం చంద్రబాబు తనపై పెట్టిన గురుతర బాధ్యతను నిర్వహిస్తామన్నారు.స్త్రీలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారు విపక్షం వారైనా,అధికార పక్షం వారైన సహించేది లేదన్నారు.పోలీసులు ప్రజల కోసం పనిచేయాలి తప్పించి, పలుకుబడి ఉన్న వారి కోసం పనిచేయకూడదన్నారు.పోలీసులు గత ప్రభుత్వ హయంలో రాజ్యాంగ విలువలు కొల్పోయి వ్యవహరించారన్నారు.ఒక మహిళా నేతగా తాను డిజిపి కార్యాలయానికి వెళితే కనీస అనుమతి లభించలేదన్నారు.'మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై డిజిపికి వినతిపత్రం ఇద్దామని వెళ్తే కార్యాలయం గేటు లోపలకు కూడా అనుమతించకుండా రోడ్డుపైనే అడ్డగించారు. హెడ్‌కానిస్టేబుల్‌కు ఇచ్చి వెళ్లిపోవాలంటూ జులుం చూపారు. ఇదే డిజిపి కార్యాలయం లోపలకు ప్రోటోకాల్‌తో నన్ను తీసుకెళ్లే రోజు ఒకటి వస్తుందని అప్పుడే వారికి చెప్పా. చంద్రబాబు ఆశీర్వాదంతో ఇప్పుడు అదే జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను అవమానించిన చోట.నన్ను అధికారిక మర్యాదలతో తీసుకెళ్లే రోజు వచ్చింది" అన్నారు., గత ఐదేళ్లుగా వైఎస్సార్సీతో అంటకాగిన పోలీసులు..తీరు మార్చుకోకపోతే వారినే మర్చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నేరాల రేటు తగ్గిస్తామని, గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. "వైకాపా ప్రభుత్వ అక్రమాలు, అరాచకాలపై పోరాడుతున్నందుకు సామాజిక మాధ్యమాల్లో అత్యంత హేయమైన భాషలో నాపై ట్రోలింగ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టారు. గతంలో అనేక మందిపై తప్పుడు కేసులు పోలీసులు పెట్టారన్నారు.పలువురు బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై గతంలో నమోదు చేయని కేసులు ఇప్పుడు పరిశీలించి చేస్తామన్నారు.పలు కేసులు ప్రజలు కోరితే రీఓపినింగ్ చేయిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి ఉ.7.50,
అనూరాధ సా.6.09,
వర్జ్యం రా.11.48-1.25,
దు.ఉ.10.05-10.58, 2) మ.3.21-4.14,
శుభ సమయం : ఉ.6.00-6.50,
సా.6.00-6.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృషభం :** ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన వస్తు సేకరణ.

**సింహం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయాలలో కాస్త జాగ్రత్త అవసరం.

**తుల :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు.సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం. పోటీ పరిక్షలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో స్థాన మార్పులు. వివాదాలకు చాలాదూరంగా ఉండండి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** నూతన ప్రయత్నాలలో ముందడుగు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖుల కలయిక. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-6Pg3exHMNWJQE.qxd:20-6Pg3exHMNWJQE.qxd 01/01/01 6:43 AM Page 1



# ఇళ్ల నిర్మాణం పేరిట పేదలను మోసగించిన గత ప్రభుత్వం

## - గృహనిర్మాణ శాఖ మంత్రి కొలను పార్థసారధి



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**పేదలందరికి ఇళ్ళని గత ప్రభుత్వం వారిని తెలివిగా మోసగించిందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలను పార్థసారధి వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వంలో 26లక్షల ఇళ్ళు నిర్మిస్తామని తెలిపి, కేవలం 6లక్షలు మాత్రమే నిర్మించారని తెలిపారు.బుధవారం ఇక్కడ ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పథకాలన్ని నేతి బీరకాయ తరహాలో అమలయ్యాయన్నారు.పేదలందిరికి ఇళ్ళు అని చెప్పి సగం.,సగం పనులు చేసారని విమర్శించారు.గడిచిన ఇదేళ్ళలో రాష్ట్రం దేశంలో అధమ స్దానంలో నిలిచిందన్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం యూనిట్ నిర్మాణ వ్యయాన్ని కుడా తగ్గించింది.లబ్దిదారులకు రూ.945 కోట్లు మేర బిల్లులను కుడా ఎగొట్టారు.గృహ నిర్మాణ శాఖకు ఇవ్వాల్సిన రూ.3,070 కోట్లు మేర నిధులు కుడా ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు .పెండింగ్లో ఉన్న ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వంబ ఇచ్చే నిధులు దారి మళ్ళించడంతో పాటు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వలేదు,.గడిచిన అయిదేళ్ళలో పశ్చిమ బెంగాల్లో 45లక్షలు ఇళ్ళు నిర్మించారు. ఏపీలో కేవలం 6.08 లక్షల ఇళ్ళు మాత్ర మే కట్టగలి గారు. లే అవుట్లుల సదు పాయ ల కొర త ఉంద న్నా రు. మళ్ళించిన నిధులు దేనికి వాడారన్నది ప్రస్తుతం ప్రశ్నగా మిగిలింది,ఆ నిధులు రుషికొండ ప్యాలెన్ ను మళ్ళించారా ? లేదా ఇతర అంశాలకా? అన్నది తేలుస్తామన్నారు. గత ప్రభుత్వం లబ్దిదారుల పేరిట రుణాలు తీసుకుంబదన్నారు. జగనన్న కాలనీల్లోను రాష్ట్ర వాటా నిధుల్లేవు. అన్ని కేంద్రానివే అని మంత్రి అన్నారు,.సంక్షేమం పేరిట అడుగడుగున పేదలను మాజీ సీఎం జగన్ మోసగించారన్నారు. సంక్షేమ పథకాలేవి సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు.

# కరవు పరిస్థితిపై ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై బుధవారం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్తో కలిసి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ, సిఈఒ, పిఎంఎఫ్బివై డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్, న్యూఢిల్లీ) రితేష్చౌహాన్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్ డైరెక్టర్ చిన్మయ్ పుండ్లిక్రావ్ గోత్మారే, రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఏపిఎస్డిఎంఎ ఆర్.కూర్మనాథ్, జాయింట్ కలెక్టర్ కేతన్గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఏపిఎస్డిఎంఎ ఆర్,కూర్మనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు. 2023-24 రబీలో 87 మండలాలు కరువు మండలాలుగా గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్-2023లో మైనస్ 19.1 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందన్నారు. రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో 10 మండలాలు, కర్నూల్ జిల్లాలో 18 మండలాలు, నంద్యాల జిల్లాలో 13 మండలాలు, అనంతపురం జిల్లాలో 14 మండలాలు, శ్రీసత్య సాయి జిల్లాలో ఒక మండలం, ప్రకాశం జిల్లాలో 31 మండలాలు, కలిపి మొత్తం 87 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఎన్డిఆర్ఎఫ్ నామ్స్ ప్రకారం 2,37,565 మంది రైతులకు సంబంధించి 2,52,577.03 హెక్టార్లలో 228.03 కోట్ల రూపాయల నష్టం జరిగిందని తెలిపారు. జిల్లాల వారిగా పంటనష్టం వివరాలు, పశుసంవర్ధకశాఖ, తాగునీటి సరఫరా, అర్బన్ వాటర్ సప్లై వివరాలు, ఉపాధి హామీ పథకం కింద రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ వివరాలను పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు ఉపాధి హామీ పథకం కింద ఎంత మంది 100 రోజులు పని పూర్తి చేసుకున్నారు. గత ఐదేళ్లలో 100 రోజుల పని పూర్తి చేసిన మండలాలు ఎన్ని వున్నాయి. ఉపాధి హామీ కింద అదనంగా మరో 50 రోజులు పని దినాలు ఎక్కడెక్కడ కావాలని అడుగుతున్నారు, గత ఏడాది వేజ్ ఎంప్లాయిమెంట్, క్రాఫ్ కటింగ్ ఎక్స్పరిమెంట్ పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సమీక్షలో వర్చువల్ విధానంలో నెల్లూరు నుండి ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు పాల్గొన్నారు.



కరువు పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తున్న ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

## ఆర్టీసి ఉద్యోగుల అంత్య క్రియల ఖర్చు పెంపు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వంలో విలీనం కాకముందు 2019 డిసెంబరు 31 వరకు ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులుగా ఉంటూ..పదవీ విరమణ చేసినవారు మరణిస్తే వారి కుటుంబీకులకు అందించే అంత్యక్రియల ఖర్చును రూ.15వేల నుంచి రూ.25 వేలకు పెంచారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు మంగళవారం ఉత్తర్వు జారీ చేశారు. 2022 జనవరి ఒకటి నుంచి మరణించిన ఉద్యోగులకు ఇది వర్తిస్తుందని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే మరణించిన ఉద్యోగులకు సంబంధించి వారి కుటుంబీలకు అంత్యక్రియల ఖర్చుకింద రూ.15వేల చెల్లించి ఉంటే, మిగిలిన రూ.10వేలను కూడా అందజేయనున్నారు. ఆర్టీసీలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉద్యోగులకు వారి మ్యాన్పవర్ ఏజెన్సీలు, గుత్తేదారులు తప్పనిసరిగా ప్రమాద బీమా సదుపాయం కల్పించేలా ఆదేశిస్తూ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో ఉద్యోగికి రూ.10 లక్షలకు తక్కువ కాకుండా ప్రమాద బీమా పాలసీ కల్పించాలని అందులో పేర్కొన్నారు. కొత్తగా పొరుగుసేవల ఉద్యోగుల కోసం పిలిచే టెండర్లలో తప్పనిసరిగా ఈ నిబంధన చేర్చాలని, ఇప్పటికే ఈ టెండరు పొందిన కాంట్రాక్టర్లు ఒప్పందాన్ని పునరుద్ధరించి, ఈ నిబంధన అదనంగా చేర్చాలని అధికారులను ఆదేశించారు.

## రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ జెస్సీరాజ్కు లోకేష్ అభినందన

**అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూజిలాండ్లో ఇటీవల జరిగిన ప్రపంచ ఓషియానిక్ రోల్ స్కేటింఫు ఛాంపియన్షిప్ పోటీల్లో భారత్కు ప్రాతినిధ్యం వహించిన విజయవాడకు చెందిన మాత్రపు జెస్సీరాజ్ అత్యున్నత ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో నిలవటం హర్షణయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇన్ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జెస్సీరాజ్కు ప్రత్యేక అభినందనలు అని తెలిపారు. విజయవాడ బాలిక భారత ప్రతిష్ట లను ఇనుమడింపజేయటం గర్వంగా ఉంద్నారు.

## టమాటా ధరల నియంత్రణ కోసం జిల్లాకు రూ.5లక్షల రివ్వాలింగ్ ఫండ్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో టమాటా(రామముస్నాయ) ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రాంతాలను బట్టి రామమున్నాయ కిలో రూ.65 నుంచి రూ.120కిపైగా ధర పలుకుతుంది. ఈ సీజన్ చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా సాగులో ఉండే టామోటా ధర రూ. 80వరకు కిలో ఒక్కింటికి పలికిన సందర్భాలున్నాయి. నుంచిదీంతో ఒకరకంగా నిత్యావసర వస్తువైన టమాటా ధరను చూసి వినియోగదారులు నివ్వెర పోతున్నారు.ఈ క్రమంలో టామోటోను రైతు బజారుల్లో వినియోగదారుని అందుబాటు ధరల్లో విక్రయించేందుకు చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ శాఖ కమీషనర్, రైతు బజారుల ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రశాంతి తెలిపారు. రిటైల్ మార్కెట్లో భారీ ధర పలుకున్న నేపథ్యంలో వాటిని అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని ప్రశాంతి తెలిపారు.పక్క రాష్ట్రాలో ఈ పంట సాగు ఈ ఏడాది తక్కువగా ఉందన్నారు.దీంతో ఇతర రాష్ట్రాలకు టమాటాలను ఎగుమతి చేసే పరిస్దితి లేదన్నారు.చిత్తూరు జిల్లాలో మాత్రమే లభ్యమవుతుండటంతో ధర పెరుగుతొందని చెప్పారు,చిత్తూరు,అన్నమయ్య జిల్లాల్లోని మార్కెట్ల నుంచి టామోటాను 30 టన్నులు కొనుగోలు చేసామన్నారు. గుంటూరు, ఎన్టీఆర్:, కృష్ణాజిల్లాల్లోని రైతుబజారుల్లో కొనుగోలు ధరలకే విక్రయించామని తెలిపారు.ఈ కొనుగోలు ప్రక్రియను చేపట్టేందుకు ప్రతి జిల్లా అధికారి ఆధీనంలో రూ.5లక్షల రివ్వాలింగ్ పండ్ అందుబాటులో ఉంచామనా తెలిపారు.

# ప్రత్యేక దర్శనాలు ఆన్లైన్లోనే!

## - వృద్ధులు, దివ్యాంగుల దర్శనాలపై అపోహలు నమ్మొద్దు

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో వృద్ధులు, దివ్యాంగులు,అనారోగ్యకారణాలతో బాధపడే భక్తులకు అమలవుతున్న దర్శనాలపై అపోహలను నమ్మొద్దని, ఆన్లైన్లోనే టోకెన్లు జారీ అవుతున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానమ్ స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక దర్శనాలపై వారంరోజులుగా ప్రచారమవుతున్న తప్పుడు సమాచారాన్ని ,పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది. ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటలకు ఆలయంలోనికి ఈ ప్రత్యేక దర్శన భక్తులను అనుమతించే సమయంలో అన్ని దర్శన క్యూలైన్లను పూర్తిగా నిలిపివేసి వీరికి ప్రశాంతంగా, సంతృప్తికరంగా దర్శనం చేయిస్తుండటం జరుగుతుంది. ఇప్పుడు వస్తున్న పుకార్లను టిటిడి ఖండించింది. కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొంటున్న భక్తుల్లో వృద్దులు, దివ్యాంగులు, పలురకాల ఆరోగ్యరీతా కారణాలతో బాదపడే వ్యక్తులు ఉంటున్నారు. వీరికి ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటుచేసి, ఆలయానికి సమీపంలో దగ్గరగా తక్కువ సమయంలో సులభంగా ఆలయంలోపలకు చేరుకుని స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంది. ఇందుకోసం మూడునెలల ముందుగానే తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఆన్లైన్లో రోజుకు వెయ్యివరకు ఉచిత టోకెన్లు జారీచేస్తుంది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు ఆయా రోజుల్లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు తిరుమలలోని ఆలయానికి దక్షిణంవైపు ఉన్న ప్రత్యేకషెడ్లలో వేచిఉంటారు. ఆ సమయంలో నిరంతరాయంగా పాలు,టీ, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. వీరిందరినీ మధ్యాహ్నం గంటలకు ఆలయంలోనికి అనుమతినిస్తారు. వీరికి సుమారుగా 40నిమిషాలు పాటు ఆలయంలో ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు. అయితే గత రెండేళ్ళుగా ఆన్లైన్లోనే ఈ దర్శన టోకెన్లు టిటిడి జారీ చేస్తోంది. 2019 కరోనా వైరస్ ప్రభావం చూపకముందు తిరుమలలోనే ఆధార్కార్డు, హెల్త్కార్డులు, వైద్యుని రిపోర్టులను బట్టి టోకెన్లు ఏరోజుకారోజు జారీచేసేవారు. ఈ టోకెన్లు అందుకున్న వృద్దులు, దివ్యాంగులు ఆలయం వరకు బ్యాటరీ వాహనాల్లో చేరుకుని అక్కడ నుండి ఆలయంలోనికి నిర్ధేశిత సమయానికి వెళ్ళేఅవకాశం ఉండేది. భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తులతో టిటిడి ఆన్లైన్లో ఈ టోకెన్లు కోటా 90రోజుల ముందుగానే విడుదల చేస్తోంది. ఇప్పటికీ రానున్న ఆగస్టు నెలవరకు టోకెన్లు బుక్చేసుకున్నారు. వీరికి 50రూపాయలు లడ్డూ ఒకటి ఉచితంగా లభిస్తుంది. ఇకపైన కూడా భక్తులు తగిన సమాచారం కోసం టిటిడి అధికారిక వెబ్సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్జి.టిటి దేవస్థానమ్స్. ఎపి.ఇన్"మాత్రమే సంప్రదించాలని సూచించింది.



## నేనేం తప్పు చేశానని నా బస్సులను ఆపారు : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూన్ 19 ప్రభాతవార్త** తాడిపత్రి మున్సిపల్చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డి అనంతపురంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొంతమంది అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ ఏం తప్పు చేశామని మా బస్సులను ఆపారని ఎవరైతే అధికారులు మా బస్సులను ఆపారో వారు తగిన మూల్యం చల్లించుకోవాలని, నా బాధ ప్రజలకు తెలపాలన్న ఉద్దేశ్యంతోనే మీడియా ముఖంగా అధికారులను హెచ్చరించారు. తనను ఎంత ఇబ్బంది పెట్టారో వైసిపి ప్రభుత్వంలో ఆ ఆవేదన నాకు మాత్రమే తెలుసని ప్రజల వద్ద నేను దోషిని కాకపోయినా నన్ను నా కుటుంబాన్ని ముద్దాయిలుగా నిలబెట్టారని మీడియా ముఖంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంచి వారిని చెడు చేసే ప్రభుత్వాలు వద్దని మంచిని మంచి చెడును చెడుగా చూపించే ప్రభుత్వం కావాలని జె.సి పేర్కొన్నారు.



పవన్కళ్యాణ్ను సన్మానించి దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

## వైభవంగా స్వామి అమ్మవార్ల పల్లకీసేవ

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే పల్లకీ సేవలో శ్రీ గంగాభవానీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి వార్లు విహరించారు. బుధవారం జరిగిన పల్లకీసేవ కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. పల్లకి సేవ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. నూతన రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పదవీ బాధ్యతలను బుధవారం చేపట్టిన సందర్భంగా ఆయన క్యాంప్కార్యాలయంలో కనకదుర్గమ్మకు, పలువురు దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఆలయ వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్కళ్యాణ్కు దుర్గమ్మవారి శేషవస్త్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## ఎన్డిఏ కూటమి విజయోత్సవానికి బ్రహ్మయజ్ఞం

### - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆహ్వానం

**విజయవాడ, జూన్ 19, ప్రభాత'వార్త' :** ఎన్డిఎ కూటమి విజయోత్సవంకోసం ఈనెల 23న ఉదయం 8 గంటలకు నిర్వహించే బ్రహ్మయజ్ఞానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సతీసమేతంగా పాల్గొనాలని తాము కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని యజ్ఞ నిర్వహకులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సత్యవాడ దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రిని కలిసి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. రాబోయే 5సంవత్సరాల కాలం జనరంజక పాలన కొనసాగాలని, ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి లభించాలని, ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక లోటు రాకుండా నిర్విఘ్నంగా అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం, టిడిపి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన బ్రాహ్మణ సంక్షేమ పథకాలు త్వరితగతిన అమలు చేయాలనే సంకల్పంతో శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి మహాస్వామీజి ఆశీస్సులతో గన్నవరం ఎయిర్పోర్టు వద్ద శ్రీ భువనేశ్వరి పీఠంలో ఈ యజ్ఞం నిర్వహిస్తామని బ్రాహ్మణులు యావన్మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడి జనార్దన్, బుచ్చిరాంప్రసాద్, పొదిల నారాయణమూర్తి, యామిజాల నరసింహమూర్తి పాల్గొన్నారు.



చంద్రబాబుకు బ్రహ్మయజ్ఞంకు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

## పోలవరం నిర్మాణం పూర్తి చేసే బాధ్యత కేంద్రానిదే: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,జూన్19, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసే బాధ్యత కేంద్రానిదే అన్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేప్టిన పిదప మీరు పోలవరం ప్రాజెక్టును సందర్శించి, ప్రాజెక్టు లోపాలపై మాట్లాడటం అభినందనీయం అన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మానం పరిపూర్తికే కేంద్రానికే బాధ్యత అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ కాలంలోనే నిర్వాసితులకు పునరావాసం కల్పించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి..ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన నిర్వాసితుల పునరావాస ప్యాకేజీకి రూ.33 వేలకోట్ల నిధుల విడుదలకై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని లేఖలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు.

# తిరుమల సమాచారం

## ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకం ప్రారంభం

### - వజ్రకవచంలో మెరిసిన వెంకన్న



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలు అభిషేకాలతో అరిగిపోకుండా సంరక్షించేందుకు వీలుగా ప్రతి ఏటా జ్యేష్టమాసంలో జరిపించే జ్యేష్టాభిషేకాలు బుధవారం మధ్యాహ్నం ఆరంభమయ్యాయి. ఆగమోక్తంగా మొదలైన ఈ ఉత్సవాల్లో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు పాల్గొని నిర్వహించారు. ఉత్సవాల దేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు,కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహించారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామికి పంచామృత స్నపన తిరుమంజనం వేదమంత్రాలతో జరిపించారు. తొలిరోజు ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరింపజేశారు. అనంతరం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో పాల్గొని ఆలయ మాఢవీధుల్లో వజ్రకవచంలోనే ఉత్సవ మూర్తులు ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం దాతలకు ప్రోత్సాహం

### - ఒకరోజు విరాళం రూ.38లక్షలు ఇస్తే దాతపేరున వడ్డింపు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది. దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## భక్తులకు నాణ్యతగా అన్నప్రసాదాలు ఉండాలి

### - మజ్జిగ నాణ్యత పాటించాలి : టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** అక్షయపాత్రలా తిరుమలకు వచ్చిన భక్తులకు నిరంతరాయంగా రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలను ఇకనుండి మరింత నాణ్యత పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో అందిస్తున్న మజ్జిగ కూడా మరింత నాణ్యతగా ఉండాలన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంటచేసే స్థలంలో ఆవరణను మరింత పరిశుభ్రంగా, పొడిగా ఉంచాలని సూచించారు.ఆహారపదార్థాలను ఎప్పటికప్పుడు నాణ్యతను తనిఖీ చేయాలని పుడ్క్వాలిటీ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు వరుసగా నాల్గవరోజు ఉదయం గోకులం అతిదిగృహంలో అన్నప్రసాదంపై జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి,అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, క్యాటరింగ్ అధికారి శాస్త్రితో కలసి సమీక్షించారు. ఒకరోజుకు అన్నప్రసాదం వితరణకు 38లక్షలుగా ఉందని, ఈ సందర్భంగా కూరగాయల దాతలు, ఒకరోజు విరాళం పథకం తదితర అంశాలపై ఇఒ సమీక్షించారు. తిరుమల తిరుపతిలో కలిపి రోజుకు సగటున 1.92లక్షలమంది అన్నప్రసాదం స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తిరుమలకు రోజువారీగా దాదాపు 1.75లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అన్నప్రసాదం తయారుచేసే కేంద్రాలను, వంటశాలలను ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు పరిశీలించారు. తాత్కాలికంగా నిలిపివేసిన పాంచజన్యం వంటశాలలను త్వరగా ప్రారంభించాలని అన్నప్రసాదం, ఇంజనీరింగ్ అధికారులను ఇఒ ఆదేశించారు.

## ఫెర్రర్ స్ఫూర్తిగా ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దాం: మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవతామూర్తి, ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఫెర్రర్ స్ఫూర్తిగా ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

వార్త

నీవు కావాలనుకున్నది సాధించుకోవాలనుకుంటే
నీలో ఉన్న శక్తిని నీవు విశ్వసించాలి.

-రాబర్ట్ ఆంథోనీ

# మాటలతో మత్తును మట్టుపెట్టలేం!

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తుందని, దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతూనే ఉన్నారు. మన దేశానికి సంబంధించి కూడా ఈ మత్తును ఉక్కుపాదంతో అణచివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర పెద్దలు పదేపదే ప్రకటిస్తున్నారు. రాష్ట్రాలకు సంబంధించిన నేతలు కూడా ఈ విషయంలో రాజీలేనిపోరాటం చేస్తున్నామని, ప్రజాస్వామ్యవాదులు కూడా సహకరించాలని విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ రాక్షసిని రాష్ట్రం నుంచి పారద్రోలేందుకు అవసరమైన సిబ్బందిని, నిధులను, మౌలిక వసతులను పెంచి దాదాపు యుద్ధమే ప్రకటించారు. ఏ పరిస్థితుల్లోనూ డ్రగ్స్ ఉనికి రాష్ట్రంలో ఉండకూడదని అధికారులను హెచ్చరించారు. ఇక ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నేతలు కూడా ఈమత్తును కూకటివేళ్లతో పెకిలించేందుకూ సాయశక్తులుగా కృషి చేస్తున్నారు. ప్రత్యేకంగా ఆ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మొన్న విశాఖపట్నంలో మాట్లాడుతూ ఏ పరిస్థితుల్లోనైనా గంజాయి ఉనికిని తుడిచిపెట్టివేయా లని అధికారులను ఆదేశించారు. రాబోయే మూడునెలల్లో మత్తుపదార్థాలు రాష్ట్రంలో ఎక్కడా వినియోగంకానీ, సరఫరా కానీ ఉండకూడదని స్పష్టంచేశారు. పొరుగునున్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఈ మత్తుపై పోరాటం చేస్తూనే ఉన్నారు. అధికారగణం కూడా శక్తివంచన లేకుండాప్రయత్నం చేస్తున్నది. కోట్లాది రూపాయల విలువైన ఈ మాదకద్రవ్యాలను పట్టుకుంటూనేఉన్నారు. ఎందరినో జైలుకు పంపుతున్నారు. అయినా ఈ మత్తు వ్యాపారం, వినియోగం ఏమాత్రం ఆగడంలేదు. మరోవైపు నేరాలసంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదక ద్రవ్యాలమత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచవ్యాప్తంగా డార్క్ నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండంవాటా పద్నాలుగు శాతానికిపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం. 2004లో భారతదేశంలో కోటిడెబ్బైలక్షల మందికిపైగా వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదికోట్లకుపైగా చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. మత్తుమందుల వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పదివేలకోట్ల రూపాయలకుపైగా మత్తుమందులపై ఖర్చుపెడుతున్నట్లు అంచనా. తెలుగురాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నిత్యం ఎక్కడో ఒకచోట పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో బాగావిస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. మూడేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో నల్గొండ జిల్లా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిక్షాలమధ్య మాటలయుద్ధానికి దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని పరస్పరఆరోపణలు చేసుకున్నారు. దీంతోపాటు తెలుగురాష్ట్రాలకు విదేశాల నుండి భారీఎత్తు డ్రగ్స్ చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్ ముంద్రాపోర్టులో ఇరవై ఒక్క వేల కోట్లరూపాయల విలు వైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినప్పుడు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరా కోట్ల డాలర్ల వ్యవహారంలో అగ్రభాగం ఉగ్రవాదసంస్థలకే చేరుతుందని దర్యాప్తు సంస్థల సమాచారం. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికాదేశాలు ఇందులో పాల్గొంటున్నట్లు గతంలో పోలీసులకు పట్టుబడిన కేసుల్లో బయటపడింది. కాశ్మీర్ ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తు మందు సరఫరాదారులకు సంబంధాలున్నట్లు కూడా వెలుగు చూసింది. అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యం త లాభదాయకం కావడంవల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేర ముఠాలు ఈమాదకద్రవ్యాల ఉత్పత్తి రవాణాను వ్యాపారంగా మలుచుకుంటున్నాయి. మత్తుముఠాలు సొంతంగా ఒక్క పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు సైతం రవాణా చేయగలిగిన రకరకాలమార్గాలను ఏర్పర్చుకుంటున్నారు. ఇప్పుడు అటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంతోపాటు ఇటు తెలంగాణలో హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నది. పట్టుబడిన కేసుల్లోకూడా పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే జైలునుంచి బయటకు వచ్చిన వారు మళ్లీ అదే వ్యాపారంలో కొనసా గుతున్నారు. ఏది ఏమైనా మానవ జీవనంతో ఆటలాడు కుంటున్న ఈ మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకూడదు. అలాగే ఏదో ఒకరాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలు చేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అంతేకాదు ఈ విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్య వాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన తరుణమిది.

చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.



నెహ్రూ

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



జార్జిమూల్

# జీవిస్తూ మరణిస్తున్నవారే శరణార్థులు!

***అన్ని దేశాలు, ఐక్యరాజ్యసమితి ఆలోచనలు చేసి పరిస్థితి అదుపులోకి తేవాలి. స్వచ్ఛంద సంస్థలు మరింత సేవలు అందివ్వాలి. మీడియా వీరి సమస్యలను వెలుగులోకి తేవాలి. మత సామరస్యంతో అన్ని దేశాలు మెలగాలి. నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి. శాంతిచర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. రక్షణకోసం ఒక దేశపుపౌరులు, తప్పని పరిస్థితుల్లో ఇంకో దేశాల్లోకి వలసవెళ్లడం, వారి ప్రాథమిక హక్కుగా భావించాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం పేర్కొంది. ఆ రకంగావచ్చిన శరణార్థులను మానవతాదృక్పథంతో ఆదరించాలి. రక్షణ చర్యలు చేపట్టాలి. ఈ 2024 సంవత్సరంలో 'రైజ అవేర్నెస్' థీమ్‌తో జరుపుతున్నారు. కనీస హక్కులు కల్పించి, సాటి మానవులుగా ఆదరించుటయే మన జీవిత పరమార్థం.***



ఐ.ప్రసాదరావు

గత రెండు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవలన గత పదినెలలుగా పాలస్తీనా, గాజా ప్రాంతాల్లో ఇజ్రాయెల్ చేస్తున్న దమనకాండతో అనేకమంది మరణించడం తోపాటు, లక్షల సంఖ్యలో పెద్దలు, బాలలు శరణార్థులుగా మారుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సమస్యగా ఉంటుంది. ఇరుగుపొరుగు దేశాలకు పెనుభారంగా ఉంటుంది. అనేక అంతరాలకు, వివక్షతలకు, అనేక రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలకు కారణం అవుతున్న శరణార్థుల గురించి ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా మరి కొన్ని విషయాలు తెలుసుకోవడం సముచితంగా ఉంటుంది. ఈ సమస్య పరిష్కారానికి అన్ని దేశాలు ఉమ్మడి కృషి చేయాలి. ప్రస్తుతం 110 మిలియన్ల శరణార్థులుగా ఉన్నట్లు సమాచారం. ఆపదలో ఉన్నశత్రువుకి కూడా ఆశ్రయం ఇవ్వాలనేది పెద్దలమాట. అనగా 'అతిథి దేవోభవ' అనే ఆర్యోక్తిని మానవత్వం ఉన్న మనం అందరం పాటించే సామాజిక న్యాయసూత్రం. అయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచవ్యాప్తంగా ముందుకువచ్చి, నేటికీ మనదేశంతోపాటు అనేక దేశాలు ఎదుర్కొంటున్న సామాజిక సంకటం 'శరణార్థుల సమస్య'. వీరి సమస్యల పరిష్కారం కోసం ఐక్యరాజ్య సమితి 1950 డిసెంబర్ 14వ తేదీన 'శరణార్థుల ఉన్నత స్థాయి కమిషన్' (యన్.హెచ్.సి.ఆర్) ఏర్పాటు చేసి పెద్ద దిక్కుగా నిలబడి, రక్షణగా ఉంటూ వారి బాగోగులు చూస్తున్నది. కరవు పరిస్థితులు తదితర కారణాల వల్ల పొట్టకూటి కోసం పొట్టచేతపట్టుకుని పక్కదేశాలకు, ఇతర ప్రాంతాలకు పోయే ప్రజలు శరణార్థులు. తమ ఆస్తులేకాదు, అస్తిత్వాన్ని కోల్పోయే బతుకులు వీరివి. మహిళలు, చిన్నారులు అధికంగా ఉంటూ, వీరు పడుతున్న బాధలు, హింసలు చూసి మనసు తర్కుపోతుంది. 1960 దశకంలో ఆఫ్రికా దేశాల వలస విముక్తి కారణంగా పెద్దఎత్తున ఈ సమస్య ముందుకు వచ్చింది. 2001 నాటికి శరణార్థుల సంఖ్య పన్నెండు (12) మిలియన్లకు చేరిన క్రమంలో ఐక్యరాజ్యసమితి సమావేశమై వీరి సమస్యలు పరిష్కారం కోసం ప్రతీ సంవత్సరం జూన్ 20వ తేదీన ప్రపంచ శరణార్థుల దినోత్సవం జరపాలని నిర్ణయించారు. 1951నుంచి డెన్మార్క్ దేశం ఈ సమస్య పట్ల చొరవ, సహకారం అందిస్తే నేటికీ 146 దేశాలు భాగస్వామ్యం అయ్యాయి. ఐక్యరాజ్యసమితి 2011 వరకూ ఈ సమస్యను ఆయా దేశాల వ్యక్తిగత సమస్యగా చూసింది. అయితే అంతవరకూ ఆశ్రయం ఇస్తున్న దేశాలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండేది. రెడ్‌క్రాస్, రెడ్‌క్రిసెంట్, ఇతర స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించినివి. అయితే 2011 'సిరియా' యుద్ధబాధితులతో ఈ సమస్య రెండింతలై ప్రపంచ దేశాలు అన్ని ఆలోచన చేయవలసి వచ్చింది. శరణార్థులకు గుర్తింపు, ప్రయాణపత్రాలు అందించుట, భద్రత, ఉపాధి కల్పించడం, వారి పిల్లలకు చదువు తదితర సౌకర్యాలు కల్పించాలని 1967లో రాసుకున్న 'ప్రోటోకాల్' అమలు చేయాలని నిర్ణయించారు. 2016 సెప్టెంబర్‌లో న్యూయార్క్‌లో సమావేశంలో శరణార్థుల మానవ హక్కులు కాపాడాలని చిన్నారులకు చదువు అందించుట, లింగ, లైంగికపరమైన దాడులు నివారించాలని, ఆశ్రయం కల్పించే దేశాలకు సహాయసహకారాలు అందించాలని నిర్ణయించారు. 'జెన్‌ఫోబియా' జాతి వర్ణ వివక్షతో ఎవరినీ తిరస్కరించకుండా, పునరావాసం కల్పించాలి. 2018 నుంచి మరింత స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతున్నారు. అఫ్ఘానిస్థాన్, ఇరాక్, సోమాలియా, సూడాన్, కాంగో దేశాల నుంచి ఎక్కువగా శరణార్థులు ఇతరదేశాలకు వలస వెళుతున్నారు. ప్రస్తుతం పాలస్తీనా, గాజా, ఉక్రెయిన్ దేశాల నుంచి భారీఎత్తున



శరణార్థులుగా మారుతున్నారు. 'సిరియా' ప్రపంచశరణార్థుల ఉత్పత్తి కేంద్రంగా మారింది. కఠిన దారిద్ర్యమే అసలు కారణంగా ఆసియా, ఆఫ్రికాదేశాల నుండి వలసలు పెరుగుతున్నాయి. అదే సమయంలో టర్కీ, బంగ్లాదేశ్, ఉగాండా ఎక్కువ మందికి ఆశ్రయం ఇస్తున్నారు. దక్షిణ ఆసియాలో లక్షల మంది శరణార్థులకు ఆశ్రయం ఇచ్చేదేశంగా భారత్ నిలబడింది. దేశ విభజన సమయంలో, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ సమయంలో శ్రీలంక ఎల్‌టిటి ఈ యుద్ధం సమయంలో భారత్‌ఎంతో మందికి ఆశ్రయం ఇచ్చింది. గొప్పగా చెప్పుకునే అమెరికా, జర్మనీ, ఇటలీ తక్కువగా ఆశ్రయం కల్పిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 68.5కోట్ల మంది శరణార్థులుగా ఉన్నారని, వీరిలో అధికంగా మహిళలు, పిల్లలు కాగా, 18 సంవత్సరాలలోపు వారు 22.5 కోట్ల మంది ఉన్నారు. ప్రతీ రెండు సెకండ్లకు ఒక శరణార్థిగా, ప్రతీరోజూ 44,500 శరణార్థులుగా మారుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. 1991లో సోమాలియాలో అంతర్యుద్ధం కారణంగా 10 లక్షల మంది శరణార్థులుగా మారి కెన్యా, ఇథియోపియా దేశాలకు, 2011లో సిరియా నుండి 56 లక్షల మంది శరణార్థులుగా మారి టర్కీ, లెబనాన్, జోర్డాన్, జర్మనీ దేశాలకు, అఫ్ఘానిస్థాన్‌లో తరచూ యుద్ధం, తాలిబన్ల వలన సుమారు 26 లక్షల మంది శరణార్థులుగా మారి, పాకిస్థాన్, ఇరాన్‌కు, దుర్భిక్ష కారణాలచే దక్షిణ సూడాన్ నుంచి 14 లక్షల మంది శరణార్థులు, ఉగాండా, ఇథియోపియా దేశాలకు వలస వెళ్లినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2017లో మయన్మార్ నుంచి 12 లక్షల రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు, మరోమూడు లక్షల మంది ఇతర ప్రాంతాలకు, భారతదేశంలోకి నలభైవేల మంది శరణార్థులుగా తరలివెళ్లారు. యుద్ధోన్మాదం, జాతి, మత, కుల ప్రాంతీయ తత్వాలు, పాలకులు పరిపాలన, అణచివేతలు ప్రధాన కారణాలుగా శతాబ్దాల తరబడి ఈ వలసలు కాందిశీకులు, శరణార్థుల పంథా కొనసాగుతున్నది. ప్రాచీన రోమన్ కవి 'ఓవిడ్' ఆగస్టన్ పాలనలో ప్రసిద్ధి ఫ్రెంచ్ కవి, రచయిత తత్వవేత్త 'వోల్టేయర్' ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్స్టీన్ కూడా జర్మనీ దేశంవదిలి అమెరికాలో స్థిరపడ్డారు. ఆనాటి పాలకుల చేతిలో చర్యలు వలన విదేశాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది. 2015 సెప్టెంబర్‌లో టర్కీ సముద్ర ఒడ్డున శవంగా తేలిన 'అలన్‌కుర్దీ' మూడేళ్ల బాలుడు ఉందంతం చూసి ప్రపంచం చలించిపోయింది. ప్రపంచ శరణార్థులలో 62శాతం పిల్లలే. మహిళల శరణార్థ శిబిరాల్లో ఆహారం కోసం తమ శీలాన్ని తాకట్టుపెట్టే దుస్థితిలో ఉన్నారని ముఖ్యంగా సిరియా శిబిరాల్లో అధికారులను తాత్కాలిక వివాహం చేసుకుని, 'సెక్సువల్ సర్వీసు'అందిస్తూ బతుకుతున్నారు అని 'వాయిస్ ఫ్రం సిరియా' తెలియచేస్తుంది. సొంత ఇల్లు, దేశం వదిలి ప్రతీ నిమిషానికి సగటున 20 మంది వలసబాటపడుతున్నారు అంటే ఆదేశ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో గ్రహించాలి. పది లక్షల మందికి ఏ దేశ పౌరసత్వం లేదు. మనదేశంలో తమిళనాడులో కడలూరు సమీపంలో ఉన్న సుమారు ముప్పైవేల శ్రీలంక తమిళులకు ఏరకమైన పౌరసత్వం లేకపోవుట గమనార్హం. అలాగే అసోంలో పౌరసత్వం సమస్యలున్నాయి. యన్.ఆర్.సి, సి.ఎ.ఎ అమలు జరిగితే ఇంకా ఎంత మందికి పౌరసత్వం సమస్యలు వస్తాయో వేచి చూడాలి. అందుచేతనే ఇటీవల మనదేశం శరణార్థుల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తుంది. శరణార్థుల మూలంగా ఆయా ప్రాంతాల్లో స్థానిక సమస్యలు ఉత్పన్నమై, జాతి, మతఘర్షణలకు దారితీస్తున్నాయి. వీరికి విద్య, వైద్య, ఉపాధి ఏకరకమైన సేవలు అందుటలేదు. సీరియస్‌గా అన్ని దేశాలు, ఐక్యరాజ్యసమితి ఆలోచనలు చేసి పరిస్థితి అదుపులోకి తేవాలి. స్వచ్ఛంద సంస్థలు మరింత సేవలు అందివ్వాలి. మీడియా వీరి సమస్యలను వెలుగులోకి తేవాలి. మత సామరస్యంతో అన్ని దేశాలు మెలగాలి. నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి. శాంతి చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకోవాలి. రక్షణ కోసం ఒక దేశపు పౌరులు, తప్పని పరిస్థితుల్లో ఇంకో దేశాల్లోకి వలసవెళ్లడం, వారి ప్రాథమిక హక్కుగా భావించాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం పేర్కొంది. ఆ రకంగావచ్చిన శరణార్థులను మానవతా దృక్పథంతో ఆదరించాలి. రక్షణ చర్యలు చేపట్టాలి. ఈ 2024 సంవత్సరంలో 'రైజ అవేర్నెస్' థీమ్‌తో జరుపుతున్నారు. కనీస హక్కులు కల్పించి, సాటి మానవులుగా ఆదరించుటయే మన జీవిత పరమార్థం. •

# పిల్లలు పనుల్లోకాదు.. బడుల్లో ఉండాలి

**ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి**

సాంకేతికపరంగా ప్రపంచం ఎంత అభివృద్ధి చెందుతున్నా బాలకార్మిక వ్యవస్థ మాత్రం సమాజాన్ని వదిలిపోవడం లేదు. పేదరికం, నిరక్షరాస్యత, అక్రమ రవాణా తదితరాల వల్ల ఎంతో మంది పిల్లలు బాలకార్మికులుగా మగ్గిపోతున్నారు. వారు తీవ్రమైన దోపిడీకి, దౌర్జన్యాలకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి బాలల నిధి లెక్కల ప్రకారం 2020 నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 16 కోట్ల మంది బాలకార్మికులు ఉన్నారు. కొవిడ్ మూలంగా వారి సంఖ్య మరో 90 లక్షల దాకా ఎగబాకింది. వారిలో సగం మంది ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదకరమైన పనుల్లో కొనసాగుతున్నారు. బాలకార్మిక వ్యవస్థవల్ల విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక హక్కులు మంటగలుస్తున్నాయి. బాలకార్మికులు లైంగిక, ఆర్థిక దోపిడులకు గురవుతున్నారు. వలస, శరణార్థి బాలల విషయంలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకుంటున్నాయి. పిల్లల జీవితాలను, గౌరవాన్ని సర్వనాశనం చేసే సామాజిక రుగ్మతగా బాలకార్మిక సమస్య పరిణమించడం ప్రపంచ దేశాలను కలవరపరుస్తోంది. 2011 లెక్కల ప్రకారం దేశీయంగా దాదాపు కోటి మంది బాలకార్మికులు ఉన్నట్లు తేలింది. అయితే వాస్తవానికి వారిసంఖ్య మరింత అధికంగా ఉంటుందని స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి. దేశీయంగా బాలకార్మికుల్లో అత్యధికులు ఏదో ఒకరూపంలో భౌతికంగా వేధింపులకు గురవుతున్నారు. తల్లిదండ్రులు అనాథలు కావడం, కుటుంబ పేదరికం, నిరక్షరాస్యత, తదితర కారణాల వల్ల బాలలు కార్మికులుగా మారుతున్నారు. కర్మాగారాల్లో, హోటళ్లలో, రైల్వే, బస్‌స్టేషన్లలో వీధులలో, బాలకార్మికులు కనిపిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో పనులుచేస్తూ బతుకు బండిని లాగుతున్నారు. పట్టణాలు, నగరాలలో బాలకార్మికులు రోడ్ల వెంబడి వెళ్లే పాదచారులు వాహనాలపై వెళ్లేవారి దగ్గర డబ్బుల కోసం చూస్తున్నారు. కొంతమంది చెడువ్యసనాలకు బానిసలై దొంగతనాలు చేయడం, హత్యలు చేయడం లాంటివి చేస్తున్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల ముందు కూడా బాలకార్మికులు భిక్షాటన చేస్తున్నారు. బాలకార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిచర్యలు చేపడుతున్నాఫలితాలుశూన్యం అని చెప్పవచ్చు. సరైన సమయానికి తిండి దొరకక పస్తులుంటూ రోగాల పాలవుతున్నారు బాలకార్మికులు. కొంతమంది తల్లి దండ్రులు అధికసంఖ్యలో పిల్లలను కని వారిని బాలకార్మికులుగా మార్చుతున్నారు. వీధుల్లో తిరుగుతూ వాడిపారేసిన వాటర్ బాటిళ్లు, చిత్తుకాగితాలు, కవర్లు ఏరుకుంటూ జీవితం గడుపుతున్నారు. దొంగతనాలు, నేరాలసంఖ్యను చూస్తే బాలకార్మికులు కూడా దోషులుగా ఉన్నట్టు పోలీసుల రికార్డులు తేటతెల్లం చేస్తున్నాయి. ఇలాంటి వారినందరినీ గుర్తించి వారు బడిబాట పట్టేలా ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి. మానవ అక్రమ రవాణా ముఠాలపై ఉక్కుపాదంమోపాలి. పేద, మధ్య తరగతి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడితేనే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం సాధ్యమవుతుంది. ఇందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరం తమవంతు ప్రయత్నం చేయాలి. •

# ప్రజావాక్కు



### ఇవియంలపై నిందలా?

ఎన్నికలలో గెలుపోటములు సహజం. ప్రజాతీర్పు అంతిమం. ఇటీవల పార్లమెంటులో ఎన్నికలో ఓడిన కాంగ్రెస్ పార్టీ ఇంకా ఓటమిని జీర్ణించుకోలేకపోతుంది. తమ ఓటమికి కారణం ఇవియంలని నింద వేస్తుంది. టాంపరింగ్ జరగడం వల్ల తమ పార్టీ ఓడినట్లు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పదేపదే అనడం హాస్యాస్పదం. ఇలా ఓడిన పార్టీలన్నీ ఓటమికి ఇవియంలని సాకుగా చూపించడం సమంజసంకాదు. బ్యాలెట్ పేపర్ విధానంలో రిగ్గింగ్ అవకాశాలు ఎక్కువశాతం ఉంటాయి. అందుకే భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఇవిఎంలను తయారు చేయించి ప్రజలకు అవగాహనకల్పించింది. దేశంలో అత్యంత నైపుణ్యం కలిగిన కంపెనీల నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయబడింది. కావున ఇకనైనాఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. ప్రజల నిర్ణయాన్ని శిరసావహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### తప్పటడుగులు..

**తమకు** ఎదురేలేదని తమపై పోటీ చేసి గెలిచే సత్తా ప్రతిపక్షాలకు లేదని లోక్‌సభ ఎన్నికల్లో 370 స్థానాల్లో సొంతంగా గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల సభల్లో గొప్పగా చెప్పుకున్నా బిజెపి నాయకులు. అయితే బిజెపి 370కాదుకనీసం 300స్థానాలనైనా గెలుచుకోలేకపోయింది. బొటాబొటి మెజార్టీనైనా సాధించలేక ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిపక్ష పార్టీలను తక్కువ అంచనా వేశారు. తమ పదేళ్ల పాలనలో ఎన్నో తప్పటడుగులు వేశారు. అందుకే ప్రజలు వారికి లోక్‌సభ సీట్లలో కోత విధించారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సరిపడా ఆర్టీసీ బస్సులు నడపాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వివిధ పనుల మీద స్కూళ్లకు, కాలేజీలకు పిల్లలు సరైన సమయానికి బస్సులురాక అనేకఇబ్బందులు పడుతున్నారు. వారు చేరాల్సిన సమయానికి చేరడం లేదు. సిటీలో కూడా అదే పరిస్థితినెలకొంది. మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టిన నాటి నుండి ఆర్టీసీ పరిమితంగా బస్సులు నడుపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని బస్సులు నడపాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### సెబీ విచారణ!

**లోక్‌సభ** ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ వెలువడిన అనంతరం స్టాక్ మార్కెట్‌పైకెగసి, వాస్తవ ఫలితాలొచ్చాక అమాంతం పడిపోవడంతో భారతీయ మదుపరులు దాదాపు 21 లక్షల కోట్ల రూపాయలు కోల్పోవడం మరో భారీ స్టాక్ కుంభకోణంగా ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో చిన్నపాటి మదుపరులు, మధ్యతరతగతి ప్రజానీకం గణనీయంగా తమ పొదుపు సొమ్మును పోగొట్టుకొని వీధినపడ్డారు. కాబట్టి ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలన్న విపక్షాల డిమాండ్ సమర్థనీయమే. ఎగ్జిట్‌పోల్స్‌కు ఒకరోజు ముందు పెట్టుబడులుపెట్టి, ఐదు కోట్ల మంది భారత రిటైల్ ఇన్వెస్టర్లను పణంగా పెట్టి పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జించిన విదేశీ ఇన్వెస్టర్లకు మధ్యగల సంబంధం ఏమిటన్నది సదరుదర్యాప్తులో తేలాల్సి ఉంది. అక్రమ పద్ధతిలో స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేసేలా వచ్చిన ఎగ్జిట్ పోల్స్‌పై మార్కెట్ రెగ్యులేటర్ సెబీతో విచారణ జరిపించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఖాళీలను భర్తీ చేయాలి

**ఆదర్శపాఠశాలలో** ఖాళీలు త్వరగా నింపి అధ్యాపకుల సమస్య రాకుండా చూడాలి. కేజీటూ పిజి ఉచితవిద్య ఉద్యమం పురుడుపోసుకున్న నేలమీద ఖాళీలు లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. విద్యాకమిషన్ ఏర్పాటు అనే హామీని త్వరిత గతిన పూర్తి చేయాలి. కొఠారి కమిషన్ చెప్పినట్టు ఈ యేడు బడ్జెట్‌లో ఆరు శాతం నిధులు కేటాయింపు జరిపి చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఇటీవల గురుకుల పాఠశాలలు పెద్దఎత్తున మంచి ఫలితాలు సాధిస్తున్న విషయం గుర్తుపెట్టుకోవాలి. అదే పునాదిగా చేసుకొని ప్రభుత్వ విద్యాసౌకర్యాల గురించి విస్తృతంగా వినూత్నంగా ప్రచారం చేయాలి. అన్నింటిని మించి ప్రభుత్వంతమ ప్రాధాన్య అంశంగా విద్యను గుర్తించాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రజాపాలన చేయాలి

**మనదేశంలో** పార్లమెంట్ ఎలక్షన్లు కొన్నిరాష్ట్రాలలో అసెంబ్లీ ఎలక్షన్లు ముగిశాయి. ప్రభుత్వాలు ఏర్పడినాయి. ప్రభుత్వాలు కేవలం ప్రజాపాలన మీదనే దృష్టి పెట్టాలి. ప్రతిపక్షాలు పాలకపక్షాలకు సహకరించాలి. కేవలం విమర్శలు, ప్రతి విమర్శలకే కాలం వృథా చేయకుండా ప్రజాపాలన మీదే దృష్టి పెట్టాలి. లేకపోతే అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విలువ లేకుండాపోతుంది.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పరిణతితో కొలువుతీరిన కూటమి నేతలు



అన్నవరపు బ్రహ్మయ్య

నూతన ప్రభుత్వం, మంత్రుల శాఖల ఏర్పాటు సందర్భంగా మూడు పార్టీల కూటమికి చెందిన నేతలు ఎవరికివారే ఎంతో పరిణితితో వ్యవహరించారు. గత అనుభవాల రీత్యా సంకీర్ణ ప్రభుత్వాలు కొత్త కాకపోయినా ప్రస్తుతం కొలువు తీరిన కూటమి నేతల తీరు ఎంతో ఉన్నతంగాఉంది. మంత్రి మండలి కూర్పు నుంచి శాఖల కేటాయింపువరకు పార్టీ నేతలందరూ ఎంతో పరిణితితో వ్యవహరించారు. కాపురం చేసేకళ కాళ్లగోళ్ల నాడే తెలుస్తుందన్నట్లుగా ఎన్నికలవేళ పార్టీల మధ్య కుదిరిన సీట్ల ఒప్పందం సమయంలోనే కూటమికి చెందిన నేతల గొప్పతనాన్ని ప్రజలు గుర్తించారు. నిజానికి సీట్లసర్దుబాట్ల సందర్భంగా నేతలు ఎవరికి వారు పట్టుదలకుపోయి ఘర్షణకు దిగివున్నట్లయితే ప్రజలలో ఇంత పెద్దఎత్తున విశ్వాసం లభించి ఉండేదికాదు. కూటమి సభ్యపార్టీల మద్దతు అవసరం లేకుండానే తెలుగు దేశం పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగిన బలం ఉంది. ఇక కూటమి ఏర్పాటు దగ్గర నుంచి సీట్ల సర్దుబాటు వరకు ఎంతో పరిణితితో వ్యవహరించడమే కాకుండా పోటీ చేసిన అన్నిశాసన సభ, లోక్‌సభ స్థానాల్లో నూరుశాతం విజయం సాధించిన ఘనత పవన్ కళ్యాణ్‌ది. దేశీయంగా, అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు తెచ్చుకోవ డమే కాకుండా దేశంలో మూడోసారి అధికారంచేపట్టిన నేత నరేంద్రమోడీది. అయినప్పటికీ ఎవరికి వారు ప్రమాణ స్వీకారసభలోఎంతో ఉన్నతంగా వ్యవహరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మధ్య రాజకీయ సఖ్యత లేదనిఎంతో కాలంగా ప్రచారం ఉంది. కానీ ఆ ప్రచారానికి విరుద్ధంగా ప్రమాణ స్వీకార వేదికపై ప్రధానమంత్రి మోడీ, చంద్రబాబు నాయుడులు ఎంతో ప్రేమపూర్వకంగా, అప్యాయతగా పలుకరించుకోవడం, అభినందించుకోవడం సభకు ప్రత్యక్షంగా హాజరైన ప్రజలే కాకుండా టెలివిజన్ల ఎదురుగా కూర్చున్న కోట్లాది మంది ప్రజలు గమనించారు. నేను ముఖ్యమంత్రి అయినా, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి అయినా తమకు పదవులు ముఖ్యంకాదు, ప్రజల ఆశలను అమలు పర్చడమే మాకు ప్రధానం అని చంద్రబాబునాయుడు వ్యాఖ్యా నించినట్టుగానే నేతలు వ్యవహరించడమే కాకుండా జనసేన పార్టీ కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు వ్యవహరించడం గొప్పగా అనిపించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ నేతల వ్యక్తిత్వంముందు పదవులు చిన్నబోయాయని చెప్పొచ్చు. సహజంగా మంత్రిపదవుల వివరాలు ప్రకటించిన తర్వాత పదవులు దక్కని సీనియర్ నేతలు అసంతృప్తికి గురవుతుంటారు. ఈఎన్నికలలో తెలుగుదేశం పార్టీలో ఏడు పర్యాయాలు విజయం సాధించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నాలుగు పర్యాయాలు విజయం సాధించిన చింత కాయల అయ్యన్నపాత్రుడు వంటి ఎంతో మంది నేతలకు మంత్రి పదవులు



లభించలేదు. అయినా సీనియర్ నేతలెవ్వరూ తమకు పదవులు లభించకపోయినా అసంతృప్తి వెల్లడించలేదు. ప్రమాణస్వీకార కార్యక్రమమే కాదు, 13వతేదీ సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయ ప్రవేశ కార్యక్రమం కూడా గతంలో ఎన్నడూ లేనివిధంగా జరిగింది. సీడ్ యాక్సెస్ రోడ్డు పొడవునా అమరావతి రైతులు, రాజధాని ప్రాంత ప్రజలు ఘనస్వాగతంపలికారు. సహజంగా ప్రభుత్వ ఉద్యోగులు, పాలకులు కలసి పనిచేయాల్సి ఉన్నావారి మధ్య సన్నని అసంతృప్తిపొర ఉంటుంది. కాని చంద్రబాబు సచివాలయ ప్రవేశంసందర్భంగా సచివాలయ ఉద్యోగులుస్వాగతం పలికిన తీరుచూస్తే వారి మధ్యఉన్న పొర పటాపంచలైనట్టుగా కనిపించింది. సచివాలయంలో ప్రవేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబును చూసిన ఉద్యోగులలో ఎంతో కాలంగా నిగూఢమై ఉన్న ఉత్సాహం ఉరకలు వేసింది. పదేపదే స్మశానం అంటూ వేల కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలను గత పాలకులు పాడుపెట్టారు. చంద్రబాబు సచివాలయ ప్రవేశానికి ముందే కంపచెట్లను తొలగించడం, రహదారులను శుభ్రపర్చడం, వెలగని వీధిలైట్లను వెలిగించడంతో రాజధాని ప్రాంతమంతా కళాకాంతులతో సుందరంగా మారింది. గత పాలకులు, సచివాలయం ప్రాంతంలో నేటి పరిస్థితులను చూస్తే సిగ్గుతో తలవంచుకోవాల్సిందే. ముందుగా చెప్పినట్టుగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి హోదాలో తొలి సంతకం యువతకు మేలు చేసేవిధంగా మెగాడిఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ చట్టం వెనక్కి తీసుకోవడం, మూడో సంతకం సామాజికపెన్షన్లను నాలుగువేల రూపాయలకు పెంచడం, నాలుగో సంతకం అన్న క్యాంటీన్ల పునఃప్రారంభానికి అనుమతించడం, అయిదో సంతకం స్కిల్ సెన్సెస్ సేకరణకు సంబంధించిన ఉత్తర్వులపై చేశారు. ప్రధానంగా పెన్షన్ నాలుగువేల రూపాయలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఉత్తర్వులు విడుదల కావడం పట్ల పేద ప్రజలలో ఆనందం కలిగింది. గతానికి వస్తే 1982, మార్చి నెలలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఆనాడు లారీ ట్రాన్స్‌పోర్టు రంగానికి విజయవాడ కేంద్రంగా ఉండేది. విజయవాడ కృష్ణలంక ప్రాంతంలో కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉండటమే కాకుండా ఇంచుమించు ప్రతికుటుంబానికి ఒకటో, రెండో లారీలుండేవి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు ప్రకటించిన సమయంలో కమ్మ, కాపుఅనే భేదంలేకుండా వారందరూ తమ లారీలపై తెలుగుదేశం జెండా కట్టుకొని ఊరూర తిరిగారు. ఇదే పరిస్థితి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా కనిపించింది. కానీ కాలక్రమంలో విజయవాడ నగరంలో ఇరువురు నేతలమధ్య జరిగిన ఆధిపత్య పోరులో రెండు సామాజికవర్గాల మధ్య అగాధం ఏర్పడింది. దానిని ఇరుసామాజిక వర్గాల ప్రజలు ఆమోదించారు. ఆ కారణంగానే పోలింగ్‌లో ఎటువంటి పొరపొచ్చలకు తావులేకుండా నూటికి నూరుశాతం కూటమి అభ్యర్థులకు ఓటువేయడంతో సునామీలాంటి విజయం లభించింది. ఎన్నికల అనంతరం జరిగిన కూటమి లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా చంద్రబాబును ఎన్నుకొన్న సమయంలో ఆ తర్వాత పదవిప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఒకరిపట్లమరొకరు చూపించుకొన్న గౌరవ మర్యాదలు, అప్యాయతలను ఇరుసామాజికవర్గ ప్రజలు గమనించారు. ప్రధానంగా తెలుగుదేశంపార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ ప్రమాణస్వీకార ఉత్సహ సభలోనే పవన్‌కళ్యాణ్‌కు పాదాభివందనం చేయడం ఇరువురి మధ్య ఉన్న బంధాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. కులాలకు అతీతంగా ప్రజలందరికీ మేలు జరిగే విధంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. •

june20MN 5 PG -GNT.qxd:june20MN 5 PG -GNT.qxd 01/01/01 7:32 AM Page 1



గుంటూరు వార్త

### దేశ ఆర్థికాభివృద్ధి, పగతిలో
# వ్యవసాయం కీలక పాత్ర

బాపట్ల,జూన్19,ప్రభాతవార్త: భారత దేశ అభివృద్ధి, గ్రామీణ జనాభా సంక్షేమంలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తోందని రాష్ట్ర గవర్నర్. విశ్వవిద్యాలయం చాన్సలర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్సం బాపట్లలోని వ్యవసాయ కళాశాలలోని బివి నాథ్ అడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయం చాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ ఉత్పాదకత,వనరుల




వినియోగాన్ని పెంచడానికి కృత్రిమ మేదస్సు,డ్రోన్,రిమోట్ సెన్సింగ్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ పరిశోధన విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. భారత దేశం ప్రపంచ వ్యవసాయానికి శక్తి కేంద్రంగా నిలుస్తోందన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాలు,పప్పులు,సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తి చేస్తుందన్నారు. వ్యవసాయం తప్పుదోవ పడితే

**-భారతదేశం ప్రపంచ వ్యవసాయానికి శక్తికేంద్రం**
**-ప్రతిష్టాత్మక విద్యాలయం నుంచి డిగ్రీని సంపాదించడం గొప్ప అనుభూతి**
**-ఆచార్య ఎన్జీరంగా వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్**

మిగతాదేది సరిగ్గా జరిగే అవకాశం ఉండదన్నారు. దేశ ఆర్దికాభివృద్ది ప్రగతిలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని ,స్దిరమైన వ్యవసాయం,విలువ అదారిత ఉత్పత్తులు, మార్కెట్ అనుసందానాల కోసం సృజనాత్మకంగా అలోచించాలన్నారు.వినూత్న పద్దతిలో పరిష్కారాలను అబివృద్ది చేయాలన్నారు. వ్యవసాయ భవిష్యత్తు మీ భుజాలపైనే ఉందనే విషాన్ని విస్మరించకూడదన్నారు. ప్రపంచంలోనే అత్యదిక పశువులు,గోదుమలు,బియ్యం, పత్తి,సాగులో ఎక్కువ విస్తీర్ణం మన దేశానికే




ఉందన్నారు. వాతావరణంలో మార్పు వ్యవసాయ ఉత్పత్తుల సరళిని మార్చేస్తుందన్నారు. అదే విధంగా జనాబా పెరుగుదల వనరులపై ఒత్తిడి పెడుతుందన్నారు. బౌగోళిక ఉద్రిక్తతలు ప్రపంచ అహార భద్రతను ప్రమాదంలో పెడుతుందన్నారు. ఈ సవాళ్ళను ఎదుర్కోనడానికి కొత్త తరహా వ్యవసాయ నిపుణులు అవసరమన్నారు. జ్ఞానం,కొత్త అలోచనలు ,వ్యాపారాత్మక భావన కల్గిన వ్యక్తులు ముందుకు రావాలన్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన గ్రాడ్యుయేట్స్ అందరూ కీలక పాత్ర పోషించాలన్నారు. అంధ్రప్రదేశ్ ,భారత దేశం ప్రపంచంలోని వ్యవసాయ భూబాగాన్ని మార్చగల శక్తి మీకుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డైరెక్టర్ జనరల్ ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ సెక్రటరీ,డిపార్ట్‌మెంట్ అఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో భారత దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళాలన్నారు. విద్య ఖాళీ మనస్సు తెరిచిన మనసుగా మార్చి దేశానికి సేవ చేసేలా నురికొలుపుతుందన్నారు. సమాజానికి ,ప్రత్యేకంగా రైతుకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కళాశాల నుంచి డిగ్రీలు పొందిన ఎందరో గొప్ప వ్యక్తులు ఉన్నారన్నారు. రైతు సమాజానికి ఎనలేని సేవలు అందించిన ఈ ప్రఖ్యాతీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించటం అనందంగా ఉందన్నారు. మన దేశంలోని 77 వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో అచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఒక వజ్రం వంటిదన్నారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్ అవ్వాలన్నారు. అ భాద్యత మీ పై అదార పడి ఉందన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అందుకున్న పురస్కారాలు ,గౌరవాలను గురించి వివరించారు.విశ్వ విద్యాలయం విద్యార్థులు వివిధ జాతీయస్థాయి పరీక్షల్లో ప్రతిభ కనపరిచారన్నారు. ఎన్‌జిఆర్‌ఎయూ పిజి స్కాలర్‌షిప్ అవార్డును అందుకుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం నుంచి విడుదలైన వరి రకాలు రాష్ట్రంలో 87 శాతం ,వేరుశనగ 90 శాతం,.కంది59.5 శాతం,మినుము49శాతం పెసర 47 శాతం పంట విస్తీర్ణంలో సాగులో ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు డిగ్రీ పట్టాలను, అవార్డులను ప్రధానం చేశారు. .ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ,కళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు,యూనివర్శిటి రిజిస్ట్రార్ జి.రామ చంద్రరావు, యూనివర్శిటి అధికారులు,ఆర్డీవో రవీందర్,బోర్డు అఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు,అకడమిక్ కౌన్సిల్,అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు
### --కేజీ 400గ్రాముల గంజాయి స్వాధీనం

మంగళగిరి,జూన్ 19,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా మంగళగిరిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం మంగళగిరి



పట్టణ పోలీస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలపై పటిష్టవంతమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఈ మేరకు మంగళగిరి రైల్వే స్టేషన్ పరిసరాల్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో కలసి దాడులుచేసి గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు రూ.15వేలు విలువచేసే 1కేజీ 400గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ప్రజలు మీ మీ ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి సేవించినా,లేక గంజాయి విక్రయించినా ఆ సమాచారాన్ని తమకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాలని అలా చెప్పిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## వృద్ధురాలు హత్య



వినుకొండ,జూన్19,ప్రభాతవార్త: పట్టణంలోని కొత్తపేట గీతాంజలి స్కూల్ ఎదురు బజారులో వృద్ధ మహిళ హత్య జరిగింది. ద్విచక్రవాహనంపై దొంగతనానికి వచ్చిన ఇద్దరు యువకులు ఆమె ఇంటిలోకి వెళ్లి వృద్ధురాలి మెడలోని బంగారు అభరణాలు దొంగిలించేందుకు ప్రయత్నించగా వృద్ధురాలు పెనుగులాడటంతో హత్య చేసి పరారైనట్లు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని పట్టణ సీఐ సాంబశివరావు పరిశీలించి విచారణ చేపట్టారు.



డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు అభినందనలు తెలియజేస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్

# డిప్యూటీ సిఎంగా పవన్ కళ్యాణ్ ప్రమాణం

## విజయవాడ క్యాంపు కార్యాయలంలో సందడే సందడి...
### -రెండు ఫైళ్లమీద సంతకాలు చేసిన పవన్

అమరావతి, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ గ్రీమీణ మధ్య సమస్య రానుంది. పార్టీ కార్యాలయం నుంచి నేరుగా క్యాంపు కార్యాలయానికి చేరుకోగా, అక్కడ పేద పండితులు శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు పార్టీ నాయకులు అయిన వెంటరాగా కార్యాలయంలో కెలియుగ దైవం వెంకటేశ్వరుడికి ప్రత్యేకపూజలు చేశారు.అనంతరం ఉదయం 10.30 గంటలకు బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం చేశారు.





అనంతరం ఉద్యాన పంటలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసే దస్త్రంపై తొలిసంతకం చేశారు. రెండో సంతకంగా. గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణం కోసం చేశారు. పిఆర్ అండ్ ఆర్‌డి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కన్నబాబు, అటవీశాఖ పిసిసిఎఫ్ చిరంజీవి చౌదరి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొనాననరు. పార్టీ ప్రధాన కార్యదర్శి, పవన్ సోదరుడు నాగబాబు ఉన్నారు.

**డిప్యూటీ సిఎం పవన్‌కు శుభాకాంక్షల వెల్లువ:**



బాధ్యతలు తీసుకున్న అనంతరం పవన్ కళ్యాణ్‌కు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. మంత్రులు కందుల దుర్గేష్, పార్టీ ఎంపి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, లోకం మాధవి, పంచర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్, అరణి శ్రీనివాసులు, మండలి బుద్ధ ప్రసాద్, అరవ శ్రీధర్, పిఠాపురం టిడిపి ఇన్‌చార్జి ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, మాజీ మంత్రి, జనసేన నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు, పార్టీ జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, రాష్ట్ర నాయకులు, వివిధ సంఘాల నాయకులు, శాఖల సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**ఉన్నతాధికారులతో పవన్ సమీక్ష:**

ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయంలో శాఖాపరమైన విదుల్లో నిమగ్నమయ్యారు. తొలుత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై డిప్యూటీ సిఎం పవన్ సమీక్ష జరిపారు.

### ఉండవల్లిలో నాటి ప్రభుత్వం కూల్చిన 'ప్రజావేదిక' నుంచే అడుగు..
## నేడు సిఎం చంద్రబాబు అమరావతి పర్యటన
### -అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహసముదాయాలు, నిర్మాణాల పరిశీలన



అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధాని ప్రాంతంలో గురువారం సిఎం చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు. సిఎం హోదాలు తన రెండో పర్యటనలో భాగంగా ఆయన రాజధాని ప్రాంతంలో పర్యటించిన నిర్మాణాల స్థితిగతులను పరిశీలిస్తారు. గురువారం తన నివాసం నుంచి ఉదయం 11 గంటలకు పర్యటనకు బయలుదేరుతారు. ఉండవల్లిలో నాటి ప్రభుత్వం కూల్చిన 'ప్రజావేదిక' నుంచే సిఎం చంద్రబాబు తన పర్యటను ప్రారంభిస్తున్నారు. అనంతరం ఉద్ధండరాయునిపాలెంలో ప్రధాని మోడీ చేతులమీదుగా రాజధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శిసానతరు. అక్కడి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్, ఆలిండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహసముదాయాలను, ఇతర నిర్మాణాలను సిఎం చంద్రబాబు పరిశీలించనున్నారు. ఐకానిక్ భవనాల నిర్మాణం కోసం నాడు పనులు మొదలుపెట్టిన స్థలాలను కూడా పరిశీలిస్తారు. పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడనున్నారు.

## యార్డుకు 56వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, జూన్ 19, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 56,542 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 53,638 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 16,907 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 18,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.9,000నుంచి 16,000 వరకు, 273 నంబర్ రకం రూ.13,000 నుంచి రూ.17,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 17,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.20,000వరకు, బాడిగి రూ.8,500 నుంచి 17,000వరకు,తాలురకం రూ.4,500 నుంచి రూ.11,500 వరకు ధరపలికింది.

## తెలుగు సంస్కృతి,ప్రాభవాన్ని కాపాడుతున్న ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (ఓటిఎఫ్)

గుంటూరు కల్చరల్,జూన్ 19,ప్రభాతవార్త : ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి తెలుగు భారతిని అన్నట్లు కెనడా దేశం టొరంటో నగరంలోని ఒంటారియో తెలుగు ఫౌండేషన్ తెలుగు సంస్కృతి ప్రభావాలను సంగీతం,పద్యం,సాహిత్యం,కార్యక్రమాల ద్వారా కొనసాగించడం ప్రశంసనీయమని ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు,దర్శకులు తనికెళ్ళ భరణి పేర్కొన్నారు. ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (ఓటిఎఫ్) ఆధ్వర్యంలో కెనడాలోని నగరం గ్రాండ్ సినిమా బాంకెట్ సమావేశ మందిరంలో "సంగీతం-పద్యం- సాహిత్యం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం లిటిల్ ముసిషన్స్ అకాడమీ చిన్నారులు ఆలాపించిన భక్తిపాటలు భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నటుడు భరణి మాట్లాడుతూ కెనడాలోని తెలుగు వారందర్ని కలుసుకోవడం ఆనందంగా ఉందని శ్రీ సీతారామ సేవా మందిర నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా తనికెళ్ళ భరణిని దుశ్శాలువాలు,పూల దండులు,వెండి కిరీటంతో సత్కరించి "కళా కిరిటీ" బిరుదును ప్రధానం చేశారు.భరణి స్వయంగా రచించిన "ఆటగదరా శివ", "నాలోన శివుడు కలడు" వంటి శివతత్వాలు ఆలాపించి ప్రేక్షకులను పరవశులను గావించారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి,ప్రవీణ్ నీలా,ఇజ్జడ శ్రీని తదితరులు పాల్గొన్నారు.



## భారీగా రేషన్ బియ్యం పట్టివేత

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: పేదలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్ళిస్తే చూస్తూ ఊరుకోబోమని తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్ హెచ్చరించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలోని రేణుక అంకమ్మతల్లి ట్రేడర్స్‌లో భారీగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. ఇక్కటి బియ్యాన్ని నిగ్గు తేల్చేందుకు అధికారులు మూడురోజుల పాటు శ్రమించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బందిని తహశీల్దార్ అభినందించారు. పేద ప్రజల కోసం

**-మూడు రోజులపాటు శ్రమించిన అధికారులు**
**-ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన బియ్యం**
**-పేదల బియ్యం దారి మళ్ళితే చూస్తూ ఊరుకోబోం**
**-తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణ సింగ్**



ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది దారిమళ్ళించి సొమ్ము చేసుకొం టున్నారని, అలాంటివారిపై పీడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బియ్యం దొరికిన రైస్ మిల్లు పూర్తిగా వినియోగంలో లేదన్నారు. ఆ మిల్లు తరపున బియ్యం కొనుగోలు చేసి మర ఆడించిన దాఖలాలు కూడా ఎక్కడా లేవన్నారు. రేషన్ బియ్యాన్ని దారి మళ్ళించి వీటిని పాలిష్ చేసి విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసినట్లు చెప్పారు. 50కిలోల పరిమాణం కలిగిన 450బస్తాలు, 23కిలోల పరిమాణం కలిగిన 476బస్తాలు, 26కిలోలు పరిమాణం కలిగిన 393బస్తాల బియ్యంతోపాటు 158క్వింటాళ్ళ నూకను కూడా సీజ్ చేశామన్నారు. సంబంధిత యజమానులు వీటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు చూపించలేదన్నారు. ఇలాంటి అసాంఘిక చర్యలను తాము ప్రోత్సహించబోమని, సంబంధిత వ్యక్తులపై ఉక్కుపాదం మోపుతామని తహశీల్దార్ హెచ్చరించారు. బియ్యం సీజ్‌లో సివిల్ సప్లయాస్ డిప్యూటీ తహశీల్దార్ కంటే భువనేశ్వరి, రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, విఆర్వో కిరణ్ తదితరులున్నట్లు చెప్పారు.

## 'ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి'



కొల్లిపర,జూన్ 19 ప్రభాతవార్త: పేద ప్రజలందరూ ఉపాధిహామీ పనులను సద్వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ ఏపీవో రవి అన్నారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగి, కొల్లిపర, వల్లభాపురం,అన్నవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్లు వనుకూరు రాజేంద్ర,వల్లభాపురం బుజ్జి,కనపర్తి సాగర్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 'జనసేన' శ్రేణుల సంబరాలు



పెదకాకాని, జూన్19,ప్రభాతవార్త: మండల కేంద్రమైన పెదకాకానిలో జనసేనపార్టీ ఆఫీస్ నందు జనసేనపార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ ఉపముఖ్య మంత్రి,మంత్రి హోదాలో తొలిసారి సచివాలయం రావడంతో జనసైనికులు ఘనంగా సంబరాలు నిర్వహిస్తున్నారు. పెదకాకానిగ్రామజనసేన పార్టీ అధ్యక్షులు మండనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్,పెద్దఎత్తున బాణాసంచా పేల్చడం జరిగింది.ఈ సందర్భంగా మండనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపొందారాని.జనసేనపార్టీ అభ్యర్థులు 21స్థానాల్లో భారీ మెజారిటీతో గెలిచారని.పవన్‌కళ్యాణ్ మంత్రిహోదాలో సచివాలయంలో అడుగుపెట్టితొలి సంతకం చేశారని తెలిపారు.ఈకార్యక్రమంలో జనసేననాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

june20MN 6 PG -GNTffffffffff.qxd:june20MN 6 PG -GNTffffffffff.qxd 01/01/01 6:59 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



## స్థానిక సంస్థలకు మళ్లీ మంచి రోజులు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్19, ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వంతో రాష్ట్రంలోని స్థానిక సంస్థలన్నింటికి మళ్లీ మంచిరోజులు వచ్చాయని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వైకాపా ఐదేళ్లపాలనలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు, గాడితప్పిన పాలనంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో తిరిగి పట్టాలెక్కడం, చక్కబడటం ఖాయమని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. పైగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వద్దనే పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ఉండటం ఇప్పుడు ఒక గొప్ప అవకాశంగా అభివర్ణించారు. బుధవారం పట్టణంలోని ప్రత్తిపాటి నివాసంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటిని గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిష్టినా ఆమె భర్త సురేష్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని శాలువాతో సత్కరించి మొక్కను అందచేశారు. అనంతరం పట్టణంలోని బిఆర్‌ఐజి హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్తిపాటిని కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్తిపాటి చేతులమీదుగా విద్యాకిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో సంఘనాయకులు, పారిశుధ్య కార్మికులు ప్రత్తిపాటిని కలిసి అభినందనలు తెలియచేశారు. ఆనంతరం పారిశుధ్యకార్మికుల సమస్యలను తెలియచేసి వాటిని పరిష్కరించవలసినదిగా ఏఐటియుసి నాయకులు నాగబైరు సుబ్బాయమ్మ, పేలూరి రామారావు, చెరుకుపల్లి నిర్మల, బొంతా భగత్‌సింగ్, దాసరి వరహాలు ప్రత్తిపాటిని కోరారు. తప్పనిసరిగా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ స్థానిక సంస్థల పరిపాలనకు కేంద్రబిందువైన జిల్లా పరిషత్ కార్యాలయం ద్వారా గ్రామాల అభివృద్ధి దిశగా కృషి చేయాలని జడ్‌పి చైర్మన్‌కు సూచించారు. పల్నాడుజిల్లాను అన్నిరంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టికృషితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ నిధులతో ఉమ్మడి జిల్లాలో ప్రతిగ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ అవకాశాన్ని అధికారులంతాఉపయోగించుకొని ప్రజలకు మేలు చేయాలని కోరారు.







## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుక

చిలకలూరిపేట, జూన్19, ప్రభాతవార్త: కులాల కుమ్ములాటలో, మతాలమధ్య విద్వేషాలు, ప్రజల ఐక్యతకు చిచ్చుపెట్టే పాలన విధానాలతో విసిగిపోయిన ప్రజలకు అభిమానంపంచడం, ప్రేమ పంచడమే నిజమైన రాజకీయమని సాటిచెపుతూ భారతదేశ రాజకీయాలలో నవశకానికి శ్రీకారం చుడుతున్న ఆదర్శ ప్రజానాయకుడు, ప్రజా హృదయ చక్రవర్తి రాహుల్‌గాంధి అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. రాహుల్‌గాంధి 54వ జన్మదిన వేడుకలనుపట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. రాధాకృష్ణ మాట్లాడుతూ ఎండకు ఎండుతూ వానక తడుస్తూ చలికి వణుకుతూ భిన్న శీతోష్ణస్థితులు ఉన్న కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజల సమస్యలు అధ్యయం చేయాలనే లక్ష్యంతో వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఏకైక నాయకుడు రాహుల్‌గాంధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాస్, నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ నాయకులు షేక్ నసిరుద్దిన్, కాటూరి కోటేశ్వరరావు, షేక్ బాజీ, షేక్ కరిమూన్, షేక్ షమ్మీ, ఎన్ అలేఖ్య, భార్గవి, షేక్ భాషా, కే స్వప్నకుమార్, అమర్‌నాథ్, ఎ సుబ్బారావు, వి సుబ్బారావు, అంజిరెడ్డి, వెంకటరత్నం, శ్యాంబాబు, పి రాజు, చినకోటయ్య, కురం బుడే, బాబు, కొండలు, శంకర్, చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విదేశీ విద్యాపథకానికి 'అంబేద్కర్ విదేశీ విద్యానిధి'గా మార్చటం పట్ల హర్షం

చిలకలూరిపేట, జూన్19, ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 2014వ సంవత్సరంలో విదేశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే పథకంభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట అమలుచేయడం జరిగింది. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం ఆ పథకానికి అంబేద్కర్ పేరును తీసివేసి జగనన్న విద్యాపథకంగా మార్పుచేయడం జరిగింది. అంబేద్కర్ పేరును సదరు పథకానికి తొలగించడం పట్ల తెలుగుదేశం పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్ర భ్యంతరాన్ని తెలియచేసి పలు ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కానీ నాటి ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు భిన్నంగా జగనన్న పేరుతోనే అ పథకాన్ని కొనసాగించారు. నాటి ఆందోళన కార్యక్రమాల సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాగానే సదరు పథకానికి తిరిగి అంబేద్కర్ పేరునే కొనసాగిస్తామని ప్రకటించారు. నాటి ప్రకటన దృష్టిలో ఉంచుకొని నేడు ముఖ్యమంత్రిగా భాధ్యతలు తీసుకున్న వెంటనే చంద్రబాబు సదరు పథకానికి అంబేద్కర్ ఓవర్‌సిస్ విద్యానిధి పేరున ప్రకటించడం పట్ల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్‌సిసెల్ నేతలు బుధవారం పార్టీ కార్యాలయంలో హర్షం వెలిబుచ్చారు.

## కౌలు రైతులను గుర్తించాలి

దుర్గి, జూన్ 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని కౌలు రైతులను గుర్తించాలని తహాశీల్దారు రజనికుమారి సూచించారు. బుధవారం విఆర్వోలకు, వ్యవసాయ సిబ్బందితో జరిగిన సమావేశంలో కౌలు రైతుల గురి ్తంపుపై తహశీల్దారు రజనికుమారి పలు సూచనలు చేశారు. కౌలురైతు గుర్తింపు కోసం పొలం యజమాని కౌలు అగ్రిమెంట్, ఆధార్, పొలం పాస్‌బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్, పాస్‌పోర్టుసైజ్ ఫోటో అప్లికేషన్‌తో పాటు కౌలు రైతు ధరఖాస్తు చేయాలన్నారు. ధరఖాస్తు పరిశీలించిన విఆర్వో, వ్యవసాయ అసిస్టెంట్ పొలంలో ఏ పంట వేసింది ఫోటో తీయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలుంటే కౌలు రైతులను గుర్తించి కౌలు పత్రాన్ని అందించాలన్నారు. ఈకేవైసిని కూడా పూర్తి చేయాలన్నారు. కౌలు రైతు గుర్తింపులో ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో విఆర్వోలు, వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు: అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి

వినుకొండ, జూన్19, ప్రభాతవార్త: చట్టాన్ని అతిక్రమంచి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించేది లేదని అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి హెచ్చరించారు. బుధవారం వినుకొండ రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం జరిగిన గొడవలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కొన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఇప్పటికీ కొనసాగిస్తున్నట్లు చెప్పారు. సమస్యాత్మక గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సుధాకర్‌బాబు, ఐనవోలు ఎస్‌ఐ లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ సీఐ సాంబశివరావు, బండ్లమోటు ఎస్‌ఐలు పాల్గొన్నారు.



## మెరుగైన విద్యకు తొలి ప్రాధాన్యత : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : మెరుగైన విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని కందుకూరి వీరేశలింగం స్కూల్‌లో విద్యార్థులకు స్కూల్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. మెరుగైన వైద్యను అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాణ్యమైన విద్యను అందించినప్పుడే సమాజం అభ్యున్నతి సాధిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యను వ్యాపారంగా మార్చారని విమర్శించారు. రాజకీయ ప్రచారాల కోసం విద్యను వినియోగించుకోవడం దుర్మార్గమన్నారు. ఐదేళ్ళలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదన్నారు. విద్యను అభివృద్ధి చేయకపోగా విద్యా వ్యవస్థను ఉద్ధరించినట్లు ప్రచారాలు చేసుకున్నారని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డిఎస్సీపై పెట్టి 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి చొరవ చూపారని తెలిపారు. ప్రతి విద్య పథకాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేద పిల్లలకు మేలు జరగడమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసిస్తే సమాజం కూడా మెరుగైన స్థితిలో ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని, మెరుగైన ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, వాసిరెడ్డి రవి, వెంకట్రావు, రాము, కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతును రాజును చేసేలా టిడిపి పాలన : అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : రైతును రాజును చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పాలన అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ యంత్రాంగాలను ప్రజా సేవకై సిద్ధం చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ మార్కెట్‌యార్డులు, యార్డు కాంప్లెక్స్‌లు, రైతులకు సంబంధించిన ఇతర అంశాలను అధికారులతో కలిసి చర్చించారు. పలు ప్రాంతాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం కొరకు భూసార పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. యార్డులోని నూతన ఓవర్‌హెడ్ ట్యాంక్ ద్వారా ఎస్‌ఆర్‌కెటి కాలనీ, పట్టణ శివారు ప్రాంతాలకు మెరుగైన త్రాగునీటి సరఫరాను అందించవచ్చన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. మార్కెట్‌యార్డు, కమర్షియల్ కాంప్లెక్స్ షాపుల నుండి అద్దె బకాయిలు ఎవరైనా ఉంటే తక్షణమే వసూలు చేయాలన్నారు. మార్కెట్‌యార్డు నూతన కార్యాలయ నిర్మాణం, గోడౌన్స్‌కు మరమ్మత్తులను త్వరగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతుల తర్వాతే ఎవరికైనా ప్రాధాన్యత అన్నారు. రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించిన గిట్టుబాటు ధరలు, వారి వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకోవడానికి మెరుగైన సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, ఏడిఎం సూర్యప్రకాష్‌రెడ్డి, మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు, పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ కడియాల రమేష్, బొడ్డపాటి పేరయ్య, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, కొవ్వూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్‌లో ఆక్రమణలు తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశాలు

నరసరావుపేట బస్టాండ్‌లో ఆక్రమణలు తొలగించాలని, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బస్టాండ్ పరిసరాలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఆర్టీసీ స్థలాలు చిన్నాభిన్నంగా ఉండటం, బస్టాండ్ ఆవరణలో సౌకర్యాలు సక్రమంగా లేకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు.

## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కె.ఆర్.వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. నాయకులు అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిస్వార్ధ ప్రజా సేవకులు అన్నారు. పదవుల కోసం ఆశపడని గొప్ప వ్యక్తి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజలను మతాల వారీగా విభజించి పాలన చేస్తుందన్నారు. బిజెపి అన్యాయ పాలనకు వ్యతిరేకంగా దేశంలో శాంతి నెలకొల్పేందుకు భారత జోడోయాత్రను కనా ్యకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ నిర్వహించారన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి ఆధిక్యతను కాంగ్రెస్ తగ్గించిందని అలెగ్జాండర్ సుధాకర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.బాషా, ఎస్.కృష్ణ, ప్రసన్నకుమార్, స్వర్ణ శ్రీను, ఆర్.శ్రీనివాసరావు, సత్యం, కొండలరావు పాల్గొన్నారు.



## కౌలుదారుల గుర్తింపు కార్డులపై శిక్షణ

నరసరావుపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం కౌలు రైతుల గుర్తింపు కార్డుపై శిక్షణా కార్యక్రమం జరిగింది. తహశీల్దార్ ఎం.హరిబాబు అధ్యక్షతన విఆర్‌ఓలు, విఆర్‌ఏలకు శిక్షణ నిర్వహించారు. కౌలు రైతులకు గ్రామ వ ్యవసాయ సహాయకులు, గ్రామ రెవిన్యూ అధికారులు సహకరించాలన్నారు. కౌలుదారు గుర్తింపు కార్డులు ప్రతి రైతు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు కౌలుదారు గుర్తింపు కార్డుల ఉపయోగాలను తెలియజేశారు. మండలంలోని కౌలు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.



## జనసేన కార్యకర్తపై దాడిని ఖండించిన నాయకులు



నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : జనసేన పార్టీ కార్యకర్తపై దాడిని బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ఖండించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్త షేక్.గౌస్‌ను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ మాట్లాడుతూ ఎస్‌ఆర్‌కెటి కాలనీలో ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు జనసేన కార్యకర్తపై దాడి చేయడం జరిగిందన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాదయాత్ర చేస్తున్న నాయకులకు ఎమ్మెల్యే కన్నా అభినందన

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : కారంపూడి నుండి పెనుగొండకు 300 కిలో మీటర్లు పాదయాత్ర చేస్తున్న టిడిపి నాయకులు కర్నాటి గోపాలకృష్ణమూర్తిని బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే పెనుగొండకు పాదయాత్రగా వస్తానని గోపాలకృష్ణమూర్తి మొక్కు ఉన్నట్లు తెలిపారు. మొక్కు చెల్లించుకునేందుకు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నుండి పాదయాత్రను ప్రారంభించడం సంతోషమన్నారు. చిత్తశుద్ధితో మొక్కుబడిని చెల్లించడం సంతోషమన్నారు. ముఖ్యంగా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పానికి దైవం కూడా దీవెనలు అందించిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్, పిసిసి కార్యదర్శి ఎం.వేదాద్రి, షేక్.చాంద్‌బాషా, కొత్త లక్ష్మయ్య, షేక్.అజీమ్, కె.ఆనంద్, రవితేజ, ఆంథోని, శంకర్, శివ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.



## కార్మికశాఖ అధికారుల తనిఖీలు

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలో కార్మికశాఖ అధికారులు బుధవారం తనిఖీలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్మికశాఖ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టింది. ప్రతి వాణిజ్య దుకాణాన్ని తనిఖీ చేశారు. దుకాణాలలో 18 ఏళ్ల వయస్సు కంటే తక్కువగా ఉన్న బాల బాలికలను పనిలో పెట్టుకుంటే యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ళు నిండితేనే పనిలోకి తీసుకోవాలన్నారు. కార్మికశాఖ చట్టాలను ఉల్లంఘిస్తే ఆ దుకాణాల యజమానులపై చర్యలు ఉంటాయని కార్మికశాఖ అధికారులు తెలిపారు.

## అయిల్ ట్యాంకర్ బోల్తా

రాజుపాలెం, జూన్ 19 ప్రభాతవార్త : ఆయిల్ లోడుతో వెళ్తూ లారీ బోల్తా కొట్టిన సంఘటన అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిపై మండల పరిధిలోని నెమలిపురి గ్రామం వద్ద బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన లారీ నెల్లూరు కృష్ణపట్నం పోర్టు నుండి హైదరాబాద్‌కు పామాయిల్ లోడుతో వెళ్తుంది. మార్గమధ్యలోని నెమలిపురం గ్రామం బస్టాండ్ దగ్గరకు వచ్చేసరికే ముందు వెళ్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. పామాయిల్ లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిందని గ్రామస్తులకు తెలియడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు లారీ వద్దకు వచ్చి పామాయిల్‌ను తీసుకొని వెళ్లారు. లారీ ఓనర్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్.ఐ. షమీర్‌భాష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయిల్ టా ్యంకర్ పడటంతో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఎట్టకేలకు పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



## మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన జాస్తి

అమరావతి, జూన్ 19 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ హోమ్, విపత్తుల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన వంగలపూడి అనిత ని అఖిల భారత పంచాయితీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయితీ పరిషత్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అభినందనలు తెలిపారు. వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రెండో బ్లాక్ లో పదవి బాధ్యతలు చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హోంశాఖ విపత్తుల శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ని మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి చాంబర్‌లో శాలువాతో సన్మానించి పూలబొకేని అందజేశారు. జె అమర్ శేషంద్ర తదితరులు పాల్గొన్నారు.



## జీవన నైపుణ్యాలపై అవగాహన

పెదకూరపాడు, జూన్ 19 ప్రభాతవార్త : జీవన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని గుడ్‌షెఫర్డ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సిబ్బందికి రీసోర్స్‌పర్సన్ దిలీప్‌కుమార్ ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కిశోర బాలికల కోసం స్వీయ అవగాహన, సహానుభూతి, సమస్య పరిష్కారం, నిర్ణయాలు తీసుకోవడం, సృజనాత్మకత ఆలోచన, భావ వ్యక్తీకరణ, లక్ష్యాన్ని ఎంచుకోవడం తదితర అంశాలను ఏ విధంగా సూచించాలో తెలిపారు. బాలికల్లో శారీరక, మానసిక మార్పులు కౌమార దశలో ఏ విధంగా వస్తాయో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నరాసి పాల్గొని మాట్లాడుతూ లైఫ్ స్కిల్స్ జీవితంలో ఎదిగేందుకు చాలా అవసరమన్నారు. పెదకూరపాడు మండలంలో బాల్య వివాహాలు ఏమైనా జరిగితే 1098, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సిస్టర్ జ్యోతి, పవన్, బాలరాజు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.




## పొగాకు రైతుల ఆత్మీయ సమ్మేళనం

వినుకొండ, జూన్19, ప్రభాతవార్త: పొగాకు రైతులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం స్థానిక నర్సరావుపేట రోడ్డులోని గంగినేని కళ్యాణ మండపం నందు గాడ్ ఫ్రే ఫిలప్ ్స ఇండియా లిమిటెడ్ కంపెనీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన ్న ముఖ్య అతిథులు వైఎస్ ప్రెసిడెంట్ డిఎస్‌జె జితేందర్ మాట్లాడుతూ పొగాకు పంటకు వచ్చే మూడేళ్ళు మార్కెట్‌లో మంచి ధర ఉందన్నారు. జనరల్ మేనేజర్ ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ పొగాకును రైతులు సరైన పద్ధతిలో పండించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేనేజర్ పాటిల్, సీనియర్ మేనేజర్ బిఎం రవి, పి. కృష్ణ ప్రేమ్, జి. రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ వర్కర్ పి.వి సురేష్‌బాబుకు ఘనసన్మానం

వినుకొండ, జూన్19, ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యకర్త, మానవసేవా సమితి అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పి.వి సురేష్‌బాబును విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పేదలకు పలు సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు 83 సార్లు రక్తదానం చేసి అనేక మందికి ఆదర్శనీయులుగా పి.వి సురేష్‌బాబు నిలిచారని ఈ సందర్భంగా సంఘ సభ్యులు కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సేవా సంఘం ప్రెసిడెంట్ భువనగిరి సుబ్రహ్మణ్యం, సెక్రటరీ కృష్ణమూర్తి, ట్రెజరర్ కోటేశ్వరరావు, సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## కౌలురైతులకు సాగు హక్కు పత్రాలు మంజూరు చేయాలి

నూజెండ్ల, జూన్19, ప్రభాతవార్త: అర్హులైన కౌలు రైతులందరికీ పంటసాగుదారు పత్రాలు మంజూరు చేయాలని మండల తహశీల్ధార్‌ఎం. నయీమ్ అహ్మద్ ఆదేశించారు. బుధవారం మండల తహశీల్ధార్ కార్యాల యంలో రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది తో సమీక్ష, సమావేశం నిర్వహించారు. తహశీల్ధార్ మాట్లాడుతూ సీసీఆర ్స కార్డులతో కౌలు రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరు తాయన్నారు. డిటి అర్జున్‌నాయక్, ఏఈవో ఎలీషా, రెవిన్యూ, వ్యవసాయాధికారులు, పాల్గొన్నారు.



## రైలు బ్రిడ్జిపై నుంచి పడి వ్యక్తి మృతి



మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: రైలు బ్రిడ్జిపై నుంచి కిందపడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. పట్టణంలోని ఆజాద్‌నగర్‌కు చెందిన కందుల అశోక్ (30) తన భార్య విడిచి వెళ్లడంతో తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నాడు. మంగళవారం రాత్రి ఆజాద్‌నగర్ నుంచి పట్టణంలోకి రైలు పట్టాల మీదుగా వస్తున్నాడు. మద్యం మత్తులో అశోక్ మార్గ మధ్యంలోని 30 అడుగుల రైలు బ్రిడ్జిపై నుంచి కిందపడి మృతిచెందాడు. బుధవారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 28 నుంచి ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈనెల 28 నుంచి పట్టణంలోని బంగ్లా గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ. 1,33,318, రెండో బహుమతి రూ. 93,318, మూడో బహుమతి రూ. 63,318, నాలుగో బహుమతి రూ. 33,318లు అందించనున్నారు. మరిన్ని వివరాలకు సెల్: 7337400575, 7416465482లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: పట్టణంలోని రింగురోడ్డు, సుద్దగుంతల సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ రామయ్య తెలిపారు. సుద్దగుంతల, రైల్వేస్టేషన్, మార్కెట్, రింగురోడ్డు, మున్సిపాలిటీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అన్నా క్యాంటీన్ ఆధునీకరణకు రూ. 4 లక్షలు మంజూరు

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని అన్నా క్యాంటీన్ ఆధునీకరణకు రూ. 4 లక్షలు మంజూరు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అలాగే పట్టణంలోని ప్రధాన సెంటర్లలో టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటి ఎద్దడి అధికంగా ఉన్న ప్రాంతాలకు ఐదు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు. అలాగే వైసీపీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు అన్నెం అనంతరావమ్మ, షేక్ ఎస్‌కేబాబులు తమ పదవులు రాజీనామా చేశారని, రాజీనామాలు ఆమోదించబడ్డాయని కమిషనర్ వెంకటదాసు తెలిపారు.

## ఓపీఎస్‌ను అమలు చేయాలి



మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: వెంటనే ఓపీఎస్‌ను అమలు చేయాలని సీపీఎస్ రాష్ట్ర ఉద్యోగుల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతిబాయి కోరారు. బుధవారం ఆమె రాష్ట్ర గృహ, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన విప్ ధూళిపాళ్ల నరేంద్రలను కలిశారు. ఈ మేరకు తమ వినతిని విన్నవించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట పాలేల రామాంజనేయులు, ఉమామహేశ్వరరావు, రమేష్, మోహన్‌రావులు ఉన్నారు.

## కౌలు రైతులను గుర్తించండి: తహసీల్దార్



రెంటచింతల, జూన్ 19 ప్రభాతవార్త: మండల పరిధిలో కౌలు రైతులను గుర్తించాలని తహసీల్దార్ ఎస్ రామ్మోహనరావు వీఆర్వోలు, వ్యవసాయ అసిస్టెంట్లను ఆదేశించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వ్యవసాయ అసిస్టెంట్లు సీసీఆర్సీ కార్డులపై సమావేశం ఏర్పాటు చేశారు. కౌలు రైతులను ఎలా ఎంపిక చేయాలో సూచనలు చేశారు. పొలం యజమాని వద్ద కౌలు అగ్రిమెంట్, పొలం పాసు పుస్తకం జిరాక్స్, పాస్ ఫొటో, కౌలు దారు ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ ఖాతా బుక్ జిరాక్స్ కాపీలు అప్లికేషన్‌కు జతచేసి వీఆర్వోలకు దరఖాస్తు దారుడు అందించాలన్నారు. దరఖాస్తు దారుడు జతపరిచిన జిరాక్స్ కాపీ ప్రకారం ఫీల్డుకు వెళ్లి వెరిఫికేషన్ చేసి నిర్ధారించాలి. పొలంలో ఏ పంట వేసింది కూడా ఫోటో తీసి పెట్టాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉంటే ఆ రైతు కౌలుదారునిగా గుర్తించి కౌలు దారు పత్రాన్ని అందించాలి. ఈకేవైసీ కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బ్రహ్మారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ దాసరి కాంతారావు, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ అనిమియాపై అవగాహన



రెంటచింతల, జూన్ 19 ప్రభాతవార్త: సికిల్‌సెల్ అనిమియాపై బుధవారం రెంటచింతలలో పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతలో సికిల్ సెల్ అనిమియా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, సాధారణంగా రక్తంలో ఎర్రరక్త కణాలు వృత్తాకార బిళ్లల రూపంలో ఉంటుంది. కానీ సికిల్‌సెల్ అనిమియా బాధితుల్లో ఎర్రరక్త కణాలు కొడవలిమల్లా కనిపిస్తాయి. ఇవి రక్తంలో సులభంగా కదలవని, శరీర భాగాలకు రక్త ప్రసరణను నిలువరిస్తాయని, దీంతో రక్త సరఫరా తగ్గి ఆక్సిజన్ సరఫరా పడిపోయి స్ట్రోక్, కంటి సమస్యలు, మెదడు సమస్యలు వస్తాయన్నారు. అంతేకాకుండా మూత్రపిండాలు, నరాలు, ఇతర అవయవాలు దెబ్బతిని ప్రాణాపాయం ఏర్పడుతుందన్నారు. ఇది అధికంగా ఉండని తెలడంతో ప్రభుత్వం ఎస్టీ కాలనీలో 40 సంవత్సరాల వారందరికీ పరీక్షలు జరిపి వారిలో సికిల్ సెల్ ఉంటే జిల్లా వైద్యశాలకు పంపాలని ఆదేశించడాన్నారు. ఈ వ్యాధి లక్షణాలు వచ్చినప్పుడు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణకు ఎలక్ట్రోఫోరసిస్ ద్వారా మాత్రమే నిర్ధారించవచ్చని, అనుమానితులు ఉంటే ఆ పరీక్ష చేయించుకొని చికిత్స పొందితే వ్యాధి నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తన ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలి



రెంటచింతల, జూన్ 19 ప్రభాతవార్త: మండలం కేంద్రమైన రెంటచింతలలోని విత్తన దుకాణాలను బుధవారం స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. ఐదు దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వద్ద రశీదులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని స్క్వాడ్ ఏడీఏ రవిబాబు కోరారు. ఆయన మాట్లాడుతూ సకాల వర్షాలతో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు సరైన విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలన్నారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఖచ్చితమైన ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 90 శాతంకు మించి మొలక శాతం ఉంటేనే విక్రయించాలన్నారు. ఈయన వెంట ఏవో బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యతోనే అభివృద్ధి



పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: చదువు ద్వారానే అభివృద్ధి అన్న విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకొని, అందుకు అనుగుణంగా విద్యనభ్యసించాలని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలను టిడిపి నాయకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల విద్యార్థుల విద్యాభ్యాసానికి హితోధికంగా కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మొదటి నుంచి పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రోత్సహిస్తుందన్నారు. జనసేన నాయకులు షేక్ కరీముల్లా, యన్నం నాయుడు టిడిపి నాయకులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, టి.లక్ష్మీనారాయణచౌదరి, చెన్నుపాటి భాస్కర్, బిజెపి నాయకుడు గోవాడ వెంకటకృష్ణారావు, మన్నవ అనసూయాదేవి, పరాశరం రంగవల్లి, విజయలక్ష్మి తదితరులున్నారు.

## గ్రామాల్లో ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

కొల్లూరు, జూన్ 19 ప్రభాతవార్త : నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా సమగ్ర శిక్ష అధికారులు కొల్లూరు మండలంలోని మండల వనరుల విద్యా కేంద్రం, ప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎస్ఎస్ఏ పి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి స్టూడెంట్స్ కిట్లను అందించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను స్పెషల్ డ్రైవ్ ద్వారా గుర్తించినట్లు తెలిపారు. బాపట్ల ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ వి.సత్యసాగర్ , మండల విద్యాశాఖ అధికారి సౌభాగ్యజ్యోతి , ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేక అవసరముల రిసోర్స్ పర్సన్ టి.ధనరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వేగేశన



బాపట్ల, జూన్19,ప్రభాతవార్త:బాపట్ల వ్యవసాయ కళాశాలలో 56వ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గవర్నర్,కళాశాల చాన్సలర్ అబ్దుల్ నజీర్‌ను బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ చారిత్రాత్మక నేపథ్యం కల్గిన బాపట్లకు రావడం సంతోషంగా ఉందన్నారు. బాపట్ల ప్రాంత విశిష్టతను గవర్నర్‌కు వివరించారు. తాను పలు మార్లు బాపట్ల కు రావడం జరిగిందని ఈ ప్రాంతం తనకు ఎంతగానో నచ్చిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అనంతరం ఆయన వేగేశన నరేంద్రవర్మను మర్యాదపూర్వకంగా పలకరించారు.

## టిడిపి నాయకులపై అసత్య ప్రచారాలు మానుకోవాలి



కర్లపాలెం,,జూన్19,ప్రభాతవార్త: వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులపై చేస్తున్న అసత్యప్రచారాలను మానుకోవాలని కర్లపాలెం మండల టిడిపి అధ్యక్షులు భూపతిరావు అన్నారు.స్థానిక మండల పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్లపాలెంలోని వైసిపి జెండా దిమ్మను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పై వైసిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీ శ్రేణులపై అరోపణలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. పార్లమెంట్ నాయకులు నక్కల వెంకటస్వామి మాట్లాడుతూ వైసిపి జెండా దిమ్మను వారే ద్వంసం చేసి తిరిగి టిడిపి పై అరోపణలు చేస్తున్నారన్నారు. అంతే కాకుండా దాడులు చేసే సంస్కృతి తెలుగుదేశం పార్టీకి లేదన్నారు. వాటిని మా శాసన సభ్యులు నరేంద్ర వర్మరాజు ఎప్పటికి ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు అసలు ఎవరు ఈ దాడులకు పాల్పడ్డారు అనే విషయాన్ని తెలుసుకుని ఆరోపణలు చేస్తే మంచిదన్నారు. ఇటువంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. తాము కూడా పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి బాజి,టిడిపి నాయకులు వసంత రెడ్డి ,దాసు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తాం



బాపట్ల,జూన్19,ప్రభాతవార్త: సేవ సహాయాన్ని అందించటంలో ఫ్రెండ్స్ అదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందంజలో ఉంటుందని ఆర్గనైజేషన్ గౌవర అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిదిలోని మరుప్రోలువారిపాలెం గ్రామానికి చెందిన బ్లేస్సీ అనే పాలపకు వెన్నుముక పక్కకు జరగటంతో వైద్యశాలలో మెరుగైన చికిత్స కోసం అదర్శ యూత్ అద్వరనయంలో బుధవారం ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అపదలో ఉన్న వారికి తమ స్నేహితులంతా కలిసి అండగా నిలిచి కొంత ధైర్యాన్ని నింపుతున్నామన్నారు. బాదిత పాపలకు వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు సహాయంగా రూ.5వేల నగదును అందించటం జరిగిందన్నారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు బంద్రెడ్డి గోపి మాట్లాడుతూ స్నేహితుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ ద్వారా వివిధ రకాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాదితులకు ప్రతి నెల ఇరువురికి సహాయసహాకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నామన్నారు. కష్టాలలో ఉన్నవారిని అదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాదితురాలికి సహాయ సహాకారాలుఅ ందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి,ట్రెజరర్ జోగి,సువర్ణరాజు,సభ్యులు కందుల శ్రీకాంత్,సుభాని,చెల్లి అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నేనూ బడికి పోతా.. కార్యక్రమాన్ని విజయంతం చేయాలి



పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: ప్రతి ఉపాధ్యాయుడు, ఆయా పాఠశాలల పరిధిలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం నేనూ బడికి పోతా కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించి అక్షరాస్యతా శాతాన్ని పెంచడంతోపాటు విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలను నూరుశాతం విద్యార్థులకు చేరే విధంగా చూడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులను నిర్వర్తించాలన్నారు. నేనూ బడికి పోతా కార్య క్రమం జూన్ 13 నుంచి జూలై 12వ తేదీ వరకు నెల రోజులపాటు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్‌ను టిడిపి నాయకుల చేతుల మీదుగా ఎంఈఓ అందజేయించారు. ఈ కార్యక్రమంలో అలపర్తి చంద్రమోహన్, సిలార్‌బాషా, పాఠశాల ప్రధనోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు, పాఠశాల విద్యాకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## దుందుడుకు చర్యలు మంచివి కావు: 'అంబటి'



పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: ప్రజా స్వామ్యంలో గెలుపోటములు సహజమని, ఏ పార్టీ గెలుపొందినప్పటికీ సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ పార్టీ కార్యకర్త అయినా గెలుపోటములు సహజమని గ్రహించి, దుందుడుకు చర్యలకు ఉపక్రమించకూడదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. గెలిచినవారు ప్రత్యర్థులపై దూకుడుగా వెళ్ళడం, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడం వంటివి సరైన విధానం కాదన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని, ఏ చిన్న ఇబ్బంది కలిగినా అందుబాటులో నేను, పార్టీ ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఎవరు హింసను ప్రేరేపించినా అది సమాజానికి మంచిది కాదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును తాము విశ్వసిస్తున్నామన్నారు. సమావేశంలో బొనిగల నాగమల్లేశ్వరరావు, షేక్ నాజర్, భవనం వంశీరెడ్డి తదితరులున్నారు

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌కు అభినందన



తెనాలి,జూన్ 19, ప్రభాతవార్త : పొన్నూరు శాసన సభ్యులు దూళిపాళ్ల నరేంద్రకుమార్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్‌గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా తెనాలి మండల గ్రామమైన అంగలకుదురుకు చెందిన గణేష్‌యూత్ సభ్యులు వీరవల్లి మురళి, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, మోహిద్దీన్‌లు పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి ఎన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వీరవల్లి మురళి తెలియజేశారు.

## ఆక్రమణల తొలగింపుపై దృష్టిపెట్టిన పురపాలకులు



తెనాలి,జూన్ 19, ప్రభాతవార్త : గ్రేడ్ 1 పురపాలక సంఘంగా 40వార్డులతో విరాజిల్లుతున్న తెనాలి పట్టణంలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని చేదించుకుని బయటకు వెళ్ళేందుకు బ్రహ్మప్రళయమణే చెప్పాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి అంశంలోను ప్రక్షాళన ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో నిత్యం వేలాది మందితో రద్దీగా ఉండే మార్కెట్ కూడలిలో ఆక్రమణల తొలగింపుకు అధికారులు సిద్ధమయ్యారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ట్రాపిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న షాపులను, చిరు వ్యాపార సంస్థలను తొలగించారు. అదే విధంగా గాంధీ మున్సిపల్ మార్కెట్ ఎదురుగా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉన్న వ్యాపార వర్గాలను తొలగించారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు ఈ తొలగింపు కార్యక్రమాల్లో తమదైన పాత్ర పోషించారు.

## 'కాసు' మాట మీద నిలబడతారని ఆశిస్తున్నా

### వైసీపీ అరాచకాలను బయటకు తీయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది: 'యరపతినేని'

పిడుగురాళ్ల, జూన్ 19 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల సమయంలో కాసు మహేష్‌రెడ్డి సవాల్ విసిరారు.. ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్నారు.. ఎన్నికల్లో ఓడిపోయిన కాసు మహేష్‌రెడ్డి మాట నిలబడతారని కోరుకుంటున్నా.. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి వంశానికి చెందిన మహేష్‌రెడ్డి మాట తప్పడు అని బావిస్తున్నా అంటూ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రూ. 500 కోట్లు పెట్టి రాజభవనాలు కట్టారంటే ఎవరి సొమ్ము అని ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ అరాచకాలను వెలికి తీయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని, అవన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తారని అన్నారు. తప్పుడు కేసులు జైలులో వేయడం,



చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అనరాని మాటలు అనడం, పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును జైలులో పెట్టడంతోపాటు రాష్ట్రాన్ని లూఠీ చేశారన్నారు. అందుకే 11 సీట్లకే పరిమితమయ్యారన్నారు. గురుతర బాధ్యతను ప్రజలు మా భుజాలపై ఉంచారన్నారు. ఒన్‌సైడ్‌గా వచ్చిన ఫలితాలు మా బాధ్యతను పెంచుతాయన్నారు. పోలవరం కట్టాలి.. రాజధాని నిర్మించుకోవాలి.. యువతకు ఉపాధి కల్పించుకోవాల్సి ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను వెనక్కు పంపారన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎండోమెంట్, ప్రభుత్వ భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్లపై విచారణ జరగాల్సి ఉందన్నారు. వైసీపీ చేసిన తప్పులను, హింసను తాము చేయలేమన్నారు. టీడీపీ నేతలు చనిపోతే కేసులు కూడా పెట్టలేదన్నారు. దాడులకు పాల్పడవద్దని కేడర్‌కు సూచించామన్నారు. ఓ గ్రామంలో దాడి జరిగితే తమ పార్టీకి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేయించి కోర్టుకు హాజరుపరిచేలా చేశామన్నారు. వైసీపీ ఎన్నడైనా ఇలా చేసిందా అని ప్రశ్నించారు. మేనిఫేస్టోలో ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలో శ్మశానవాటికలు, కమ్యూనిటీ హాల్స్ వంటివి ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. నియోజకవర్గం, మండలాలు వారీగా యూనిట్‌గా తీసుకొని అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. మెడికల్ కళాశాల 20 శాతంగా ఉంటే శిలాఫలకాలు వేస్తున్నారన్నారు. దీనిపై తాను అధికారులను ప్రశ్నించినట్లు చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఒక కుటుంబంలా ఉండి పనిచేయాలన్నారు. అందరికీ సముచితస్థానం కల్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు అభివృద్ధిపై తెలుసుకుంటామన్నారు. గుత్తికొండ, దైదమోర్జంపాడు, గొట్టిముక్కలలో దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామన్నారు. రాబోయే 100 రోజులుగా ప్రణాళిక రూపొందించుకొని అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్లలో 11 మంది టీడీపీ నేతలు హత్య చేయబడ్డారన్నారు. దొంగ నోట్లు, పేకాట క్లబ్బులు ఒకటి కాదు అన్ని అరాచకాలు చేశారన్నారు. వైసీపీ అరాచకానికి 8 మంది చిన్నారులు బలైపోయారన్నారు. సొమ్ము గురజాల.. సోకు నరసరావుపేటగా కాసు వ్యవహరించారన్నారు. ఐదేళ్లు రాష్ట్రం గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. ఉపాధి లేక యువత ఇబ్బందులు పడ్డారన్నారు. మెగా డీఎస్సీ చంద్రబాబు తొలి సంతకం చేశారన్నారు. రెండు సంతకం ల్యాండ్ టైట్లింగ్ రద్దుపై చేశారన్నారు. పెన్షన్ రూ. 1000 పెంచుతూ మూడో సంతకం, ఐదు లక్షల మందికి నైపుణ్యాభివృద్ధికి నాలుగో సంతకం, పేదవాడికి పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదో సంతకం చేశారని ఎమ్మెల్యే యరపతినేని గుర్తు చేశారు.

## ఉపాధి హామీ పనుల్లో భారీ అవినీతి?!

### గతంలో చేసిన సీసీ రోడ్ల పనులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బిల్లులు డ్రా


### పనులకు రాని ప్రజాప్రతినిధులకు మస్టర్లు: ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

కారంపూడి, జూన్ 19 ప్రభాతవార్త: పనిలేని ప్రతిఒక్కరికీ పని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. జాబ్‌కార్డు కలిగిన వారికి 100 రోజులు పని కల్పించి తగిన వేతనం కూడా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పథకం అనుకూలంగా ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు దుర్వినియోగం చేస్తున్నారు. మండలంలో ఉపాధిహామీ పథకంలో భారీ అవినీతి జరిగినట్లు తెలుస్తుంది. 2023-24 మార్చి నెలకు సుమారు 7 కోట్ల 80 లక్షల రూపాయల పనులు జరిగినట్లు అధికారులు తెలుపుతున్నారు. గ్రామాలలో ఫీల్డు అసిస్టెంట్లతో పంట కాల్వలు, చెరువుల పూడిక తీయించారు. చింతపల్లి, సన్నెగండ్ల, మిరియాల, ఒప్పిచర్ల గ్రామాలలో చెరువు పనులు జరగకుండా మస్టర్లు వేశారనే ఆరోపణలు ఉన్నాయి. 2018-19 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న



సమయంలో వేసిన సీసీ రోడ్లకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రోడ్లు వేసినట్లు బిల్లులు డ్రా చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒప్పిచర్ల 10 లక్షలు, పేటసన్నెగండ్ల 6 లక్షల 30 వవేలు, చింతపల్లి 3 లక్షల 50 వేలు, గాదెవారిపల్లె 3 లక్షల 50 వేల రూపాయలు డ్రా చేసుకున్నట్లు తెలుస్తుంది. అధికారులు కూడా ప్రజాప్రతినిధులకు సానుకూలంగా ఉండటంతో నిధులు దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తుంది. 15 గ్రామాలలో 12 గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, విలేజి క్లినిక్‌లలో అవినీతి జరిగినట్లు సమాచారం. ఉపాధిహామీ పథకం ద్వారానే పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇష్టానుసారంగా బిల్లు డ్రా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఏ శాఖలో జరగని అవినీతి ఉపాధిహామీ పథకంలో జరిగినట్లు సమాచారం. జాబ్‌కార్డు కలిగి పనికి రాకపోయినా వారి ఖాతాలో పనికి వచ్చినట్లు నగదు జమ అవుతున్నాయి. అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం వారి ఉదాశీనతకు నిదర్శనం. గ్రామాలలో లేని వారికి, చనిపోయిన వారికి కూడా మస్టర్లు వేసి నిధులు దుర్వినియోగం అవుతున్నా ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అధికారులకు టార్గెట్ ఇస్తూ ఈ సమయంలో ఇంత పని చేయాలని ఆదేశాలు ఇస్తున్నారే తప్ప, ఇచ్చిన టార్గెట్‌కు పని జరిగిందా లేదా అని మాత్రం చూడటం లేదు. దీంతో ఉపాధి సిబ్బందికి కలిసివచ్చిన కాలంలా ఉంది. మండలంలో ప్రముఖ రాజకీయ నాయకులు కూడా కరవు పనికి వెళ్తున్నారనేది ఆశ్చర్యకరం. అతనికి అతని కుటుంబ సభ్యులకు ఏటా సుమారు 25 వేల నుంచి 30 వేల రూపాయల వరకు వారి ఖాతాలో నగదు జమయ్యాయి. కానీ వారు ఏనాడూ కరవు పనికి పోయిన దాఖలాలు లేవనేది వాస్తవం. మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై ఇటీవల కాలంలో సామాజిక తనిఖీ బృందం వచ్చింది. పనుల వివరాలు సేకరించి, కూలీలతో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు మండల కేంద్రంలో ప్రజావేదికను ఏర్పాటు చేసి పనుల వివరాలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జరిగిన అవినీతిని బయటకు రాకుండా గోప్యంగా ఉంచారు. ఉపాధిహామీ పథకంలో అవినీతి జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉపాధిహామీ పథకంలో జరిగిన అవినీతిని వెలికితీసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వెలుగు పీడీ



కారంపూడి, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను వెలుగుప్రాజెక్టు డైరెక్టర్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాలునాయక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. గిరిజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. స్పందించిన మంత్రి లోకేష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు దుర్గాబాయి, వెంకటేశ్వర్లు నాయక్, డీజీ నాయక్ ఉన్నారు.

## జిల్లా న్యాయ సలహా కమిటీ ఛైర్మన్‌గా మద్ది మల్లిఖార్జునరావు



తెనాలి,జూన్ 19, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం 24,25సంవత్సరానికి నూతన కార్యవర్గంలో జిల్లా న్యాయసలహా కమిటీ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మద్ది మల్లిఖార్జునరావును నియమిస్తూ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండ్యాల సుబ్బారావు బుధవారం నియామక పత్రాన్ని సంస్థ కార్యాలయంలో మద్ది మల్లిఖార్జునరావుకు అందజేశారు. పెండ్యాల వెంకట్రావు, తాతా శ్రీనివాసరావు,తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 'టీకాలతో ప్రాణాంతమైన వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చు'



కొల్లిపర,జూన్ 19 ప్రభాతవార్త: చిన్న పిల్లలకు టీకాలు వేయించటం వలన ప్రాణాంతమైన వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని మండల వైద్యాధికారి వేముల ప్రియాంక అన్నారు.బుధవారం మండల పరిధిలోని చివలూరులో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు టీకాలు వేసి సూచనలు,సలహాలు ఇచ్చారు. ఆరోగ్య విస్తరణాధికారి తుమ్మల నాగరాజు,ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' గ్రాండ్ రిలీజ్

ప్రణవ్‌ప్రీతం, షాజ్ఞశ్రీ వేణున్ జంటగా నటిస్తున్న సినిమా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు - 500143' ఈ చిత్రాన్ని ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందించారు డైరెక్టర్ శ్రీనాథ్ పులకురం. బ్లాక్ ఆంట్ పిక్చర్స్ బ్యానర్‌పై కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరించారు.



ఇంటర్మీడియట్ టీనేజ్ లవ్‌స్టోరీగా ఈ సినిమా తెరకెక్కింది. సెన్సార్ నుంచి యూ.ఏ సర్టిఫికేట్ అందుకున్న 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు - 500143' సినిమా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు శ్రీనాథ్ పులకురం మాట్లాడుతూ, 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు -500143' సినిమా ఈనెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఆ రోజు మా జీవితాల్లో ఒక బిగ్ డే అనుకోవాలి. ఎన్నో ఇబ్బందులు దాటి మా సినిమాను రిలీజ్ వరకు తీసుకు రావడమే పెద్ద విజయంగా భావిస్తున్నాం. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులను నచ్చే సినిమా. యువత, ఫ్యామిలీ అందరూ చూడొచ్చు. ట్రైలర్‌లో మీరు సినిమా క్వాలిటీ ఎంత బాగుందో చూశారు. మేము క్వాలిటీ కాంప్రమైజ్ కాకుండా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు -500143' సినిమా తెరకెక్కించాం. మూవీ మీకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, నాకు ఇండస్ట్రీవాళ్లతో పరిచయాలు లేవు. శ్రీనాథ్ ఒక సందర్భంలో కలిసినప్పుడు ఆయన చెప్పిన మాటలో సినిమా మీద ఆయనకున్న ప్యాషన్ అర్థమైంది. అలా 'జూనియర్ కళాశాల పుంగనూరు - 500143' సినిమా ప్రొడ్యూస్ చేస్తే మారాను. హీరోయిన్ షాజ్ఞ మాట్లాడుతూ, 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు- 500143' సినిమాతో హీరోయిన్‌గా మీ ముందుకు రావడం సంతోషంగా ఉంది అన్నారు. హీరో ప్రణవ్ ప్రీతం మాట్లాడుతూ, 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143' సినిమా మా అందరి లైఫ్‌లో ఎంతో స్పెషల్. ఈ సినిమాకు వర్క్ కావాలనే డ్రీమ్ లేదు. కొన్ని షార్ట్ ఫిలింస్ చేశాను. డైరెక్టర్ మా అందరికి లైఫ్ ఇచ్చారని చెప్పాలి. ఈ సినిమాలో హీరోయిన్ షాజ్ఞ క్యారెక్టర్ చాలా బాగుంటుంది. ఆమెకు మంచి పేరొస్తుందన్నారు.

# 'నింద' చాలా కొత్తగా ఉండబోతోంది..

**హీరో వరుణ్ సందేశ్**

వరుణ్ సందేశ్ హీరోగా 'నింద' అనే చిత్రాన్ని ది ఫెర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజేష్ జగన్నాథం. నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్‌తో యదార్థ సంఘటనల ఆధారంగా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రం జూన్ 21న రాబోతోంది. మైత్రీ మూవీస్ ఈ సినిమాను నైజాంలో రిలీజ్ చేస్తోంది. ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు హీరో వరుణ్ సందేశ్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన సంగతులివే..

**'నింద' కథను అంగీకరించడానికి ప్రధాన కారణం ఏంటి?**

రొటీన్ సినిమాలు చేస్తూ ఉండటంతో నాకే బోరింగ్‌గా అనిపించింది. ఎంట్రా ఇలాంటి సినిమాలే చేస్తున్నానని అనుకునే సందర్భాలు వచ్చాయి. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని యూఎస్ వెళ్లా. ఆ టైంలోనే రాజేష్ ఈ నింద కథను చెప్పారు. విన్న వెంటనే ఎంతో నచ్చింది. ఈ సినిమా చేసేద్దామని అన్నాను. **'నింద'లో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

'నింద'లో నా పాత్రకి, నిజజీవితంలోని నా పాత్రకి అస్సలు పోలిక ఉండదు. నేను బయట జాలీగా, చిల్‌లా ఉంటాను. నేను ఎప్పుడూ కూడా సీరియస్‌గా ఉండను కానీ ఈ చిత్రంలో నా వ్యక్తిత్వానికి, మనస్తత్వానికి పూర్తిగా భిన్నమైన పాత్రను పోషించాను. ఈ విధంగా ఎంతో సెటిల్డ్‌గా, మెచ్యూర్డ్‌గా కనిపిస్తాను.

**ఈ మూవీ దర్శకుడే నిర్మాతగా అవుతారని మీకు ముందే తెలుసా?**

'నింద' కథ విన్నప్పుడు ఈ మూవీని ఎవరు నిర్మిస్తారు? ఎవరు తీస్తారు అనే ఆలోచనలు రాలేదు. నాకు కథ నచ్చింది. రాజేష్ కథను నెరేట్ చేసిన విధానం మరింతగా నచ్చింది. ఇక ఆయనే సినిమాను నిర్మిస్తున్నారని తెలిసి మరింత ఆనందం వేసింది. తన కథమీద తనకు ఉన్న నమ్మకంతోనే నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఆయనకు చాలా గట్స్, ధైర్యం ఉండడడం వల్లే దర్శకుడిగా, నిర్మాతగా ఈ సినిమా చేశారు.

**'నింద' సినిమాలో కొత్తగా ఏం చెప్పబోతున్నారు? ఎలా ఉండబోతోంది?**

సస్పెన్స్, క్రైమ్,థ్రిల్లర్ జానర్లలో ఎన్నో సినిమాలు వచ్చాయి.నింద విషయంలో స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండబోతోంది. నెక్స్ట్ ఏం జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు, ఊహించలేరు. అసలు పూర్తి కథను, స్క్రీన్‌ప్లేని ఆర్టిస్టులెవ్వరికీ నెరేట్ చేయలేదు. దీంతో నటించే ఆర్టిస్టుల్లోనూ ఓ క్యూరియాసిటీ పెరిగింది. అసలు నేరస్తుడు ఎవరు? అనే విషయం తెలియకపోవడంతో సహజంగా నటించారు. కథ చెప్పినప్పుడు నేను గెస్ చేసేందుకు ప్రయత్నించాను.కానీ నేను కూడా చెప్పలేకపోయాను.

**'నింద' టెక్నికల్‌గా ఎలా ఉండబోతోంది?**

'నింద' లాంటి చిత్రాలకు ఆర్ఆర్, కెమెరా వర్క్ చాలా ఇంపార్టెంట్. మాకు మంచి టెక్నీషియన్లు దొరికారు. సాంతు ఓంకార్ తన ఆర్ఆర్, మ్యూజిక్‌తో నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లారు. రమీజ్ కెమెరా వర్క్ కూడా అద్భుతంగా ఉంటుంది.

**'నింద'లో షూటింగ్‌లో ఎదురైన సవాళ్లు ఏంటి?**

కానిస్టేబుల్ అనే సినిమా షూటింగ్‌లో నా కాలికి గాయమైంది. ఆ వెంటనే నింద షెడ్యూల్ ఉంది. అప్పటికే ఆర్టిస్టులంతా రెడీగా ఉన్నారు. సెట్ అయి ఉంది. నా ఒక్కడికోసం షూటింగ్ క్యాన్సిల్ చేయడం ఇష్టం లేక.. రాజేష్ డెడికేషన్, ప్యాషన్ చూసి ఆ గాయంతోనే షూటింగ్ చేశాను. రాజేష్ కోసమే ఆ రిస్క్ తీసుకున్నాను. దర్శక నిర్మాత రాజేష్ జగన్నాథంతో ప్రయాణం ఎలా ఉంది? రాజేష్‌గారి రూపంలో నాకు మంచి వ్యక్తి పరిచయం అయ్యారు. నాకు సొంత బ్రదర్‌లా మారిపోయారు. ఓ వయసు దాటాక మనకంటూ కొత్త స్నేహితులు ఏర్పడరు. కానీ రాజేష్ లాంటి మంచి వ్యక్తి ఈ చిత్రంలో పరిచయం అయ్యారు.

**మైత్రి వారు ఈ ప్రాజెక్టును ఎలా టేకప్ చేసి రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు?**

మా దర్శక నిర్మాత రాజేష్ ఫ్రెండ్ యూఎస్‌లో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నారు. ఆయన మైత్రి నవీన్‌కి తెలుసు అలా మైత్రి శశిగారు మా సినిమా చూశారు. మూవీ నచ్చితేనే రిలీజ్ చేస్తామని శశి అన్నారు. ఆయన చిత్రాన్ని చూశారు. బాగా నచ్చింది. అందుకే మా సినిమాను రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు.

**నెక్స్ట్ ప్రాజెక్టులు ఏంటి?** నింద తరువాత ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. నిందలోని క్యారెక్టర్‌కు ఆ సినిమాలోని పాత్రకు అస్సలు పోలిక ఉండదు. అది జులైలో ప్రమో షన్స్ స్టార్ట్ చేసి ఆగస్టులో రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. అది కాకుండా కానిస్టేబుల్ అనే సినిమాను కూడా చేస్తున్నాను.



# 'డార్లింగ్' నుంచి ఖలసే సాంగ్ రిలీజ్

పాన్ ఇండియా సెన్సేషన్ హను-మాన్ తర్వాత కె నిరంజన్ రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్, ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ పోషిస్తున్న కంప్లీట్ డిఫరెంట్ మూవీ 'డార్లింగ్'తో ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. శ్రీమతి చైతన్య ఈ రోమ్ - కామ్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. అశ్విన్ రామ్ డైరెక్ట్ చేస్తున్నారు. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్‌లను కిక్ స్టార్ట్ చేశారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఫ్రస్ట్రేషన్ ఆంథమ్ ఖలసే రిలీజ్ చేశారు. వివేక్‌సాగర్ పెప్పీ నంబర్‌ను కంపోజ్ చేశారు. ఈ పాటను హనుమాన్ సిహెచ్‌తో కలిసి రామ్ మిరియాల పాడారు. రామ్ మిరియాల వాయిస్‌లో ఫన్ వైబ్ మరింత ఎనర్జిని క్రియేట్ చేసింది. ఈ పాట కామన్ మ్యాన్ ఫ్రస్ట్రేషన్ ప్రజెంట్ చేస్తోంది. అతని చుట్టూ ఉన్న వ్యక్తులు లైఫ్‌లో చిల్ అవ్వమని చెబుతుంటారు. కాసర్లశ్యామ్ సాహిత్యం హ్యూమరస్‌గా వుంది. ఫ్రస్ట్రేషన్ ఆంథమ్‌గా ప్రమోట్ చేస్తున్న ఈ పాటలో ప్రియదర్శి తన డ్యాన్స్ స్కిల్స్ చూపించారు. టైటిల్ గ్లింప్స్ అద్భుతమైన స్పందన లభించగా, ఫస్ట్ సింగిల్ కూడా ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచింది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖులు నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. నరేష్ రామదురై డీవోపీ వ్యవహరిస్తుండగా, హేమంత్ డైలాగ్ అందిస్తున్నారు. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ ఇ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ



ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: ప్రియదర్శి, నభా నటేష్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అశ్విన్‌రామ్ సంగీతం: వివేక్‌సాగర్ డీవోపీ : నరేష్ రామదురై ఎడిటర్: ప్రదీప్ ఇ రాఘవ డైలాగ్స్: హేమంత్ ప్రొడక్షన్ డిజైనర్ : గాంధీ పబ్లిసిటీ డిజైనర్ : అనంత్ కంచర్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సీతారామ్ వై. లిరిక్స్: కాసర్ల శ్యామ్ కొరియోగ్రాఫర్ : విజయ్ పోలాకి, ఈశ్వర్‌పెంటి, ప్రాజెక్ట్ కన్సల్టెంట్: సన్నీ బాండ్, కాస్ట్యూమ్ డిజైనర్: పూర్ణిమారామస్వామి, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: ప్రశాద్‌రెడ్డి పన్నాల, వంశీనంగం, లైన్ ప్రొడ్యూసర్: మంచి వెంకట్, పీఆర్వో: వంశీ - శేఖర్ డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.



# 'లక్కీ భాస్కర్' నుంచి మొదటి గీతం 'శ్రీమతిగారు'

దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరి కలయికలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'లక్కీ భాస్కర్' చిత్రం నుంచి 'శ్రీమతి గారు' గీతం విడుదల వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మలయాళ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతా రామం' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'లక్కీభాస్కర్' సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచేసింది. జాతీయ అవార్డ్ గ్రహీత జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి 'శ్రీమతి గారు' అనే మొదటి గీతాన్ని జూన్ 19వ తేదీ చిత్ర బృందం ఆవిష్కరించింది. జి.వి.ప్రకాష్ కుమార్ స్వరపరిచిన ఈ మెలోడీ ఎంతో వినసొంపుగా ఉంది. వయొలిన్‌తో మొదలై, ఫ్లూట్ మెలోడీగా మారి, డ్రమ్ బీట్‌తో మరో స్థాయికి వెళ్లి జి.వి.ప్రకాష్ కుమార్ ప్రత్యేకశైలిలో ఎంతో అందంగా సాగింది. ఈ పాట. విశాల్‌మిశ్రా, శ్వేతామోహన్‌లు తమ మధుర స్వరాలతో చక్కగా ఆలపించి, పాటకు మరింత అందాన్ని తీసుకువచ్చారు. గీత రచయిత శ్రీమణి అందించిన సాహిత్యం, ఈ గీతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'కోపాలు చాలండి శ్రీమతి గారు.. కొంచెం కూల్ అవ్వండి మేడంగారు' అంటూ అందరూ పాడుకునేలా, తేలికైన పదాలతో అర్థవంతమైన సాహిత్యం అందించారు. కోపగించుకున్న భార్య పట్ల భర్తకు గల వాత్సల్యాన్ని తెలుపుతూ 'చామంతి నవ్వు', 'పలుకే ఓ వెన్నపూస' వంటి పదబంధాలను ఉపయోగిస్తూ, గాఢమైన ప్రేమను వ్యక్తీకరించారు. దర్శకుడు వెంకీ అట్లూరి గత చిత్రం 'సార్'లో స్వరకర్త జి.వి.ప్రకాష్ కుమార్, గాయని శ్వేతా మోహన్ కలయికలో వచ్చిన 'మాస్టారు మాస్టారు' గీతం ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఈ శ్రీమతిగారు గీతం కూడా ఆ స్థాయి విజయాన్ని సాధించి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహం లేదు. 1980-90ల కాలంలో, అసాధారణ విజయాన్ని సాధించిన ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ యొక్క ప్రయాణాన్ని 'లక్కీభాస్కర్' చిత్రంలో చూడబోతున్నాం. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది.'లక్కీ భాస్కర్' చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. నిమిష్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి కళ దర్శకుడిగా బంగ్లాన్, ఎడిటర్‌గా నవీన్ నూలి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈమూవీ తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'పోలీస్ వారి హెచ్చరిక' టైటిల్ లోగో

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్న 'పోలీస్ వారి హెచ్చరిక' సినిమా టైటిల్ లోగోను యూనిట్ ఆవిష్కరించారు. ఈ చిత్రం లలో పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని తెలిపారు. సన్నీ అఖిల్, అజయ్‌ఘోష్, రవికాలే, గిడ్డేశ్, శుభలేఖ సుధాకర్, షియాజీ షిండే, హిమజ, జయవాహిని, శంకరాభరణం తులసి, ఖుషిమేథున, రుచిత, గోవింద, హనుమ, బాబూరావు తదితరులు ఈ చిత్ర తారాగణం. కాగా.. కెమెరా : నళినీకాంత్, సంగీతం : గజ్వేల్‌వేణు, ఎడిటర్ : శ్యామ్ శివ, పబ్లిసిటీ అండ్ స్టిల్స్ : శ్రీకాంత్ ఫోక్లే, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్: హనుమంత రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎన్.పి సుబ్బు రాయుడు, నిర్మాత: బెల్లిజనార్దన్, రచన, దర్శకత్వం: బాబ్జీ తదితరులు. యెస్స్ ఐఏఎస్ డైరెక్టర్ తేజ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా దర్శకుడు తేజ మాట్లాడుతూ 'ఏ సినిమాకైనా ప్రేక్షకులను ఆకర్షించేది, వారిని థియేటర్ల వద్దకు నడిపేలా చేసేది టైటిల్ మాత్రమే అని.. ఈ 'పోలీస్ వారి హెచ్చరిక' అనే టైటిల్ కూడా అలాంటి శక్తివంతమైన మాస్ టైటిల్ అని, ఈ టైటిల్ దర్శక నిర్మాతలకు కొంగు బంగారంగా మారి విజయాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. విజయాలను సెంటిమెంట్‌గా మలుచుకున్న సక్సెస్‌ఫుల్ దర్శకుడు తేజ చేతులమీదుగా మా సినిమా పబ్లిసిటీని ప్రారంభించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, దీనిని ఒక శుభసూచికగా మేము భావిస్తున్నామని నిర్మాత బెల్లి జనార్దన్ పేర్కొన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అద్భుతమైన లొకేషన్






శ్రీలీల న్యూ లుక్

# మహిష మూవీ షూటింగ్ పూర్తి

స్క్రీన్ ప్లే పిక్చర్స్ ప్రొడక్షన్‌లో, ప్రవీణ్ కె.వి దర్శకత్వంలో సరికొత్త కాన్సెప్టుతో నిర్మించిన మహిష మూవీ షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్లో ఉండగా మూవీ ఫస్ట్‌లుక్‌ను రామకృష్ణ గౌడ్ (తెలుగు ఫిల్మ్ చాంబర్ కామర్స్ అధ్యక్షుడు) ఆధ్వర్యంలో హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మూవీ కాన్సెప్ట్ కొత్తగా ఉందంటూ, ప్రేక్షకులు ఇలాంటి సినిమాని ఆదరిస్తారు అని కోరుకుంటూ, ఈ సినిమా గొప్ప విజయం సాధించాలి అని, మహిష మూవీ టీమ్‌కి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇదే సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ ఈ సినిమా మంచి సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని నటీనటులతో సంబంధం లేకుండా కథ ఆధారంగా సినిమా అద్భుతం మంచి సస్పెన్స్‌గా ముందుకి సాగుతుందని అంటూ, ప్రజలందరూ ఈ సినిమాని ఆదరించాలని కోరుకుంటున్నారు.



కాగా ఈ సినిమా సంగీతాన్ని శ్రీ వెంకట్ అందించగా, భార్గవి పిళ్ళై, గీతామాధురి, సాయిచరణ్ పాడిన పాటలు జనాలు ఇష్టపడతారు అని త్వరలో సినిమాలోని ఐదు పాటలను ఒక్కొక్కటిగా విడుదల చేస్తాం అని తెలియ చేసారు.

# 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషన్

మోస్ట్ ఎవైటెడ్ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషన్ కంటెంట్‌తో గ్లోబల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రాండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. నిన్న విడుదలైన 'భైరవ అంథమ్' ఇండియన్ బిగ్గెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఈ ఎక్సయిట్మెంట్‌ని మరింతగా పెంచుతూ మేకర్స్ ఎపిక్ జర్నీ ఎపిసోడ్ 1 - ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి 2898ఎడిని రిలీజ్ చేశారు. ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి 2898ఎడి వీడియోలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, ఈ కథ బేసిక్‌గా అన్నిటికి క్లైమాక్స్. కలియుగంలో ఏం జరిగొచ్చు. ఇలాంటి వాటన్నిటికి ఇది క్లైమాక్స్. కేవలం ఇండియన్‌లోనే కాదు వరల్డ్‌లో అందరూ ఈ కథకు రిలేట్ అవుతారు. చిన్నప్పటి నుంచి పౌరాణిక చిత్రాలంటే చాలా ఇష్టం. 'పాతాళభైరవి', 'భైరవ ద్వీపం', 'ఆదిత్య 369'నాకు ఇష్టమైన సినిమాలు. హాలీవుడ్ 'స్టార్‌వార్స్' లాంటి సినిమా చూసినప్పుడు చాలా బావున్నాయనిపించింది. అయితే ఇవి మనకథలు కావా? ఎప్పుడూ వెస్ట్‌లోనే జరగాలా? అనిపించేది. మహాభారతంలో ఎన్నో గొప్ప పాత్రలున్నాయి. కృష్ణవతారంతో అది ఎండ్ అవుతుంది. అక్కడి నుంచి కలియుగంకు ఎంటరైనప్పుడు ఈ కథ ఎలా వెళుతుందనేది ఐడియాతో రాసుకున్నది. ఈ కథ రాయడానికి 5 సంవత్సరాలు పట్టింది. సరికొత్త ఈ సైన్స్ ఫిక్షన్ మైథాలజీ ఆటెంప్ట్‌ని చూసి ప్రేక్షకులు ఎలా రియాక్ట్ అవుతారని క్యూరియస్ ఎదురుచూస్తున్నాను అన్నారు. 'కల్కి 2898 ఎడి'లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికాపదుకొణె, దిశాపటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సంపాదించుకున్నారు. ప్రతి యుగంలో కలి పురుషుడిలా ప్రవర్తించేవారు ఉన్నారు. ఒక యుగంలో రావణుడు, దుర్యోధనుడు.. ఇలా అన్నిట్లో ఒక రూపం తీసుకొని కలియుగంలో ఒక అల్టిమేట్ ఫైనల్ రూపం తీసుకుంటే అతనితో పోరాటం ఎలా ఉంటుందనేది పూర్వ క్రియేటివ్ ఇమాజినేషన్.దీన్ని కథలా రాయాలనుకున్నా మనం చదివిన పురాణాలు, ఎపిక్స్ అన్నిటికి ఒక క్లైమాక్స్‌లా వుంటుంది.



విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్

20-6pg5.qxd:20-6pg5.qxd 01/01/01 6:34 AM Page 1



# ఢిల్లీలో భారీగా వడగాడ్పులు



## మండుటెండలకు 15 మంది బలి

### బీహార్, యుపి, రాజస్థాన్‌లోను అధిక ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఉత్తర భారతదేశంలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, ఝార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో వాతావరణం నిప్పుల కుంపటిలా మారింది. 51 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు రాష్ట్రాల్లో రోజుకు పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం ఇప్పటికే రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఢిల్లీలో గరిష్ఠంగా 51 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జూన్ నెల సగటుతో పోలిస్తే ఇది 6 డిగ్రీల అధికం. దీంతో ఎండ వేడిమి, వేడిగాలుల ధాటికి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో గడిచిన 72 గంటల్లో వడదెబ్బతో 15 మంది మృతి చెందారు. వీరిలో ఢిల్లీ ఆర్ఎంఎల్, సఫ్దర్‌జంగ్, ఎల్ఎన్‌జెపి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ అయిదుగురు మృత్యువాత పడ్డారు. నోయిడాలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ ఆర్ఎంఎల్ ఆసుపత్రిలో ఇప్పటికే వడదెబ్బతో 36 మంది చికిత్స పొందుతుండగా వారిలో లైఫ్ సపోర్ట్‌పై 12 మంది రోగులు ఉన్నారు.

ఇలాగే వేడిగాలులుకొనసాగితే పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉండడంతో ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. వడదెబ్బ కారణంగా ఢిల్లీలో మరణాల రేటు 60 నుంచి 70 శాతంగా ఉంది. నెల రోజులుగా ఢిల్లీ వాసులు అధిక ఉష్ణోగ్రతలు ఎండవేడితో అల్లాడిపోతున్నారు. ఢిల్లీలో బుధవారం వరకు వేడిగాలులు వీచే అవకాశముందని, రేపు, ఎల్లుండి కాస్త ఉపశమనం ఉండవచ్చునని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాలు రావడానికి మరో రెండు వారాల సమయం ఉందని, ఈ నేపథ్యంలో అప్పుడే ఎండల నుంచి ఉపశమనం ఉండకపోవచ్చునని తెలిపింది. ఢిల్లీతో పాటు ఇతర నగరాల్లో ఎండవేడి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేసి మెరుగైన చికిత్స అందించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా అధికారులకు సూచించారు.



# ఢిల్లీలో ముదిరిన నీటి సంక్షోభం

### రెండు రోజుల్లో పరిష్కరించకపోతే ఆమరణ దీక్ష: అతిశి

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఢిల్లీలో నెలకొన్న నీటి సంక్షోభాన్ని రెండు రోజుల్లోగా పరిష్కరించకుంటే తాను నిరవధిక దీక్ష చేపడతానంటూ ఆప్ నేత అతిశి ప్రధానికి మోడీకి రాసిన లేఖలో డిమాండ్ చేశారు. ఒకవైపు భానుడి ప్రతాపం .. మరో వైపు నీటి సంక్షోభం ఢిల్లీ ప్రజలను పీడిస్తున్నాయి. నీటి కొరతతో నగరవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కేంద్రాన్ని ఢిల్లీ ప్రభుత్వం కోరింది. నగరంలో నెలకొన్న నీటి ఎద్దడికి రెండు రోజుల్లో ముగింపు పలికే చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి మోడీకి లేఖ రాసింది. తమ నీటి వాటాను హరియాణా ప్రభుత్వం సరైన సమయానికి విడుదల చేయకపోవడంతో ఢిల్లీలో నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. 'వాటా ప్రకారం.. హరియాణా నుంచి ఢిల్లీకి 613 ఎమ్‌జిడి రావాల్సి ఉంది. కానీ, నిన్న 513 ఎమ్‌జిడిలను మాత్రమే విడుదల చేశారు. ఒక ఎమ్‌జిడి నీరు 28,500 మంది అవసరాలకు వినియోగించవచ్చు. అంటూ 28 లక్షల మందికి పైగా నీటి కొరతతో నరకం చూస్తున్నారు. అక్కడి ప్రభుత్వానికి లేఖ రాశాన్న అని ఆప్ మంత్రి అతిశీ తెలిపారు.

ప్రస్తుతం హీట్‌వేవ్ కారణంగా ఇబ్బంది పడుతున్న నగరవాసులకు నీటి సంక్షోభం కూడా తోడైందని ఢిల్లీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 'ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని మోడీకి లేఖ రాశా. ఒక వేళ జూన్ 21లోగా వారు స్పందించపోతే.. నిరవధిక దీక్ష చేపడత్నా అని అతిశీ స్పష్టం చేశారు. కాగా యమునాది నదీ ప్రవాహం తగ్గడంతో ఢిల్లీ నీటి అవసరాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను కొంతైనా తగ్గించేందుకు నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతినకుండా అధికారిక బృందాలు గస్తీ కాస్తున్నాయి.



## హజ్ యాత్రలో 600 మంది మృతి

### వారిలో 68 మంది భారతీయులే

**న్యూఢిల్లీ, జూన్ 19:** హజ్ యాత్రకు వచ్చి ఈ సంవత్సరం 600 మందికి పైగా మృతి చెందారని, అందులో 68 మంది భారతీయులు ఉన్నారని సౌదీ అరేబియా దౌత్యవేత్త ఒకరు బుధవారం వెల్లడించారు. భారత్ నుంచి వచ్చిన వారిలో 68 మంది మృతి చెందినట్లు గుర్తించామన్నారు. ఇందులో కొందరు సహజంగా, మరికొందరు వృద్ధాప్యం కారణంగా మృతి చెందిన వారు ఉన్నట్లు వెల్లడించారు. ఇంకొంత మంది వాతావరణ పరిస్థితుల కారణంగా మృతి చెందినట్లు అరబ్ ప్రతినిధులు తెలిపారు. మక్కాలో ఉష్ణోగ్రలు దాదాపు 52 డిగ్రీలుగా నమోదైంది. మృతి చెందిన వారిలో ఈజిప్ట్, సౌదీ అరేబియాకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ఎండవేడికి తట్టుకోలేక మరో 2,000 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రాహుల్ త్వరలో దేశప్రధాని

## ఎన్డీఏ సర్కార్ ఏక్షణంలోనైనా కూలవచ్చు

### నితీశ్, చంద్రబాబు దయాదాక్షిణ్యాలపై మోడీ సర్కార్

### లాక్‌సభ ఎంపి మల్లురవి, రాజ్యసభ ఎంపి అనిల్ కుమార్



**హైదరాబాద్, జూన్19,ప్రభాతవార్త:** ఎన్‌డిఏ ప్రభుత్వం ఏక్షణంలోనైనా కూలవచ్చు దేశానికి రాహుల్ ప్రధానమంత్రి కావొచ్చని లోక్‌సభ ఎంపి మల్లురవి జోస్యం చెప్పారు. గాంధీ భవన్‌లో బుధవారం రాహుల్‌గాంధీ పుట్టిరోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి హాజరై కేక్ కట్‌చేశారు. మూడు వందల మంది కాంగ్రెస్ కార్యకర్తల చేత రక్తదానం చేయించారు. డర్‌మత్‌కరో అనే నినాదం రాహుల్‌గాంధీ ఇవ్వడమే కాదు వారికి బాసటగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి అణగారిని వర్గాల ప్రజలకు బాసటగా నిలిచారు. బలహీనవర్గాలు బాగుండాలంటే రాజ్యంగాన్ని కాపాడుకోవాలని దానికోసం ప్రాణాలను కూడా లెక్కచేయననే సంకేతం రాహుల్ ఇచ్చారని అన్నారు. మాట్లాడుతూ దేశంలోని మైనార్టీ అణగారిన వర్గాలు భయపడకండి రాహుల్ దేవుడి రూపంలో కిందికి వచ్చిన మనిషి అని ఆయన అభయం ఇచ్చారు. పేదల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. మోడీ పాలనలో జనాలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. మోడ 400 సీట్ల వస్తాయని చెప్పి ఇపుడు కేవలం 240సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. నితీష్‌కుమార్ చంద్రబాబు దయాదాక్షిణ్యాలపై మోడీ ప్రభుత్వం మనగలుగుతుందని వారికి కోపం వస్తే అది కూలిపోవడం ఖాయమని మల్లు రవి అన్నారు.

రాష్ట్రంలో బిజెపి ఎంపి గెలిచిన చోట బిఆర్ ఎస్‌కు కనీసం డిపాజిట్‌కూడా రాలేదని రవి ఎద్దేవా చేశారు. మెదక్‌లో బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని హరీష్‌రావు చెప్పాడు అందుకే అక్కడ బిజెపి గెలిచిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్‌లో 40వేల ఓట్లుకూడా పడవని కానీ బిఆర్‌ఎస్ వాళ్ల చెప్పడంతో బిజెపికి ఓట్లు వేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నైతికంగా 14సీట్లు గెలిచినట్లే బిఆర్‌ఎస్ బిజెపితో కలిసి ఉండకపోతే 14సీట్లు వచ్చి ఉండేవని ఆయన భాష్యం చెప్పారు. రేవంత్‌రెడ్డి 21గంటలు పని చేస్తు రాష్ట్రంను అభివృద్దిపథంవైపు నడుపుతున్నారని రవి కితాబు ఇచ్చారు.

రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రజలకోసం పోరాటంచేసే నాయకుడు మహాత్మాగాంధీ వారసుడిగా ఆయన తరువాత దేశంలో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. బిజెపి పేద ప్రజల నమ్మకంను కోల్పోయింది అందుకే సీట్లు తగ్గాయి అని అన్నారు,

# సునాక్ నోట 'స్వదేశీ' మాట..



### ఎన్నికల వేళ ట్రోల్స్!

**లండన్, జూన్ 19:** యుకెలో ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న వేళ ప్రచారం ఊపందుకొంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై విమర్శలు ఎక్కువవుతున్నాయి. తాజాగా స్వదేశీ ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ కూరగాయలు, పండ్లపై ఆధారపడటాన్ని ఎలా తగ్గించుకోవాలో సూచించిన ఆయన స్థానిక ఉత్పత్తులకు అండగా నిలవాలన్నారు. దేశ ప్రజలు బ్రిటిష్ ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని సునాక్ పిలుపునివ్వడంపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్ మొదలయ్యాయి. 'మనం విదేశీ ఆహారం మీద ఆధారపడకూడదు. బ్రిటిష్‌వి కొనండి' అని ఎక్స్ ఖాతాలో రిషి సునాక్ పేర్కొన్నారు. ఈ పోస్టుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు ఆయన వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతుండగా మరికొందరు మాత్రం అది అసాధ్యమంటూ కొట్టిపారేశారు. దేశం వ్యవసాయం సంక్షోభం ఎదుర్కొంటున్నవేళ స్థానిక వస్తువులను కొనుగోలు చేయడం ఎంతో కష్టమని చెబు తున్నారు. బ్రిటిష్ వ్యవసాయం సంక్షోభంలో ఉందని మీ ప్రభుత్వమే పేర్కొంది. దిగుమతులను అనుమతించి స్థానిక ఆహార పదార్థాలను పాడు చేశారంటూ ఓ మహిళా యూజర్ మండిపడ్డారు. బ్రెగ్జిట్ వల్ల ఇటువంటి సమస్యలు పరిష్కారమవుతాయని అప్పట్లో చెప్పారని, ప్రస్తుత పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో భారత స్వాతంత్ర సంగ్రామ సమయంలో 'స్వదేశీ' విధానాన్ని గుర్తు చేసిన కొందరు సునాక్ కూడా అదే బాటలో వెళుతున్నట్లు కనిపిస్తుందని కామెంట్లు విసురుతున్నారు. జులై 4న అక్కడ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ సొంత పార్టీతోపాటు విపక్షం నుంచి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు.

# జులై 3దాకా కేజ్రీవాల్ రిమాండ్ పొడిగింపు



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ రిమాండును జులై మూడవ తేదీ వరకు పొడిగించారు. ఈ మేరకు సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్‌ను గత మార్చి నెల 21వ తేదీన ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంలచి ఆయన తీహార్ జైల్లో రిమాండులో వున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆప్ తరపున ప్రచారం చేసు కునేందుకు వీలుగా కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు 17 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సమయంలో గత మే నెలలో ఆయన తీహాడ్ జైలు నుంచి విడదలయ్యారు. దీని తరువాత ఈ నెల రెండవ తేదీన తిరిగి తీహాడ్ జైలు అధికారుల ఎదుట లొంగిపోయారు. కాగా కేజ్రీవాల్ రిమాండు గడువు ముగియడంతో ఈడీ అధికా రులు వర్చువల్ ద్వారా సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. కాగా ఇదే సమయంలో ఆయన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పైనా కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు, కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగాయి.

కేజ్రీవాల్‌ను ఎలాంటి ఆధారం లేకుండా ఈడీ అరెస్టు చేసిందని ఆయన తరపున వాదించిన న్యాయవాదులు వాదించగా వీటిని ఈడీ తరపు న్యాయవాదులు ఖండించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ వందకోట్ల రూపాయ లను డిమాండ్ చేసినట్లు తమ వద్ద వాదనలు వున్నాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత న్యాయమూర్తి కావేరి బవేజ కేజ్రీవాల్ రిమాండును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కేజ్రీవాల్‌ను జూలై రెండవ తేదీన కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.



## ఎఐసిసి కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంకగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. వారి సమక్షంలో రాహుల్ కేక్ కోసి తినిపించారు. ఇందులో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారంతా అగ్రనేతకు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ మీ నిబద్ధత, నిజాయతీ ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది. బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూ ముందుంటారు. ఈ మిషన్ ఇలాగే కొనసాగాలి. భిన్నత్వం, సామరస్యం, కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం. ఇవన్నీ మీ పనుల్లో కనిపిస్తాయి. సడలని పట్టుదలతో రాజ్యాంగ పరిరక్షణ కోసం మీరు పోరాడారు. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నా అని ఖర్గే తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 'ప్రియమైన సోదరుడా మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మనదేశ ప్రజల పట్ల మీకున్న అంకితభావం మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుంది. మీరు నిరంతరం పురోగతి సాధిస్తూ విజయం మీ కేరాఫ్ కావాలని కోరుకుంటున్నా అని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'నా ప్రియమైన సోదరుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు. రాహుల్ నా స్నేహితుడు. నా తోటి యాత్రికుడు, మార్గదర్శి, తత్వవేత్త, గొప్ప నాయకుడు' అని ప్రియాంక గాంధీ ప్రశంసించారు.

# అప్రమత్తత తోనే రైలు ప్రమాదాల నివారణ

### రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్..



రైలు ప్రమాదాల నివారణకు కృషి చేసిన భద్రతా విభాగాల సిబ్బందికి మ్యాన్‌ఆఫ్‌ది మంత్ అవార్డును అందజేస్తున్న జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19 ప్రభాతవార్త :** రైల్వే భద్రతా విభాగంలో పని చేస్తున్న సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండటం ద్వారా రైలు ప్రమాదాలను నివారించగలమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘా టించారు. రైళ్ల నిర్వహణ, భద్రత అంశాలపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. జనరల్ మే నేజర్ అరుణ్‌కుమార్ జైన్ జోన్ పరిధిలో ప్రమాదాలను నివారించేందుకు కృషి చేసిన భద్రతా విభాగాల సిబ్బందికి మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన సిబ్బంది, తమ విధుల నిర్వహణ అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వహించిన 12 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశాన్ని దక్షిణ మధ్య రైల్వే భద్రతా విభాగం నిర్వహించింది.

ఈ సందర్భంగా అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయులతో పాటు ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ కె.వెంకటరమణా రెడ్డి వివిధ విభాగాలకు చెందిన ప్రదానాధికా రులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయ వాడ, గుంతకల్లు, గుంటూరు, నాందెడ్ డివిజన్లకు చెందిన డీఆర్ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన 12 మంది ఉద్యోగులు విధి నిర్వహణలో అప్ర మత్తంగా ఉంటూ ప్రమాదాల నివారణకు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకుగాను మ్యాన్ ఆఫ్‌ది మంత్ అవార్డులను ప్రధానం చేశారు. సికింద్రాబాద్ డివిజన్ 03, హైదరాబాద్ డివిజన్01, విజయవాడ డివిజన్02, గుంతకల్లు డివిజన్ 03, నాందేడ్ డివిజన్01, గుంటూరు డివిజన్02 మ్యాన్ ఆఫ్‌ది మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మ్యాన్, కీ/గేట్ మ్యాన్, ట్రాక్ మెయింటెయినర్లు, మొదలైన వివిధవర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ అవార్డులు ఇతర రైల్వే ఉద్యోగులను సంకల్ప దీక్షతో విధులను నిర్వహించేందుకు ఎంతగానో ప్రేరేపిస్తాయని, అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం జైన్ జోన్‌లోని రైలు కార్యకలాపాల భద్రతపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జోన్ పరిధిలో సేఫ్టీ డ్రైవ్‌లను కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండేందుకు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, షంటర్స్, గ్యాంగిమెన్, గార్డులు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు భద్రతపై నిత్యం కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## అంతరిక్ష పరిశోధనల ద్వారా విలువైన సమాచారం

### ఇస్రో ఛైర్మన్‌ను కలిసిన కేంద్రమంత్రి సురేష్ గోపి



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను కలిసిన కేంద్రమంత్రి సురేష్‌గోపి

**శ్రీహరికోట (తడ), జూన్ 19 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనల ద్వారా దేశాభివృద్ధికి ఎంతో విలువైన సమాచారం అందుతోందని, ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టగలుగుతున్నామని కేంద్రమంత్రి సురేష్‌గోపి అన్నారు. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో బుధవారం ఆయన ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ను కలుసుకున్నారు. కేరళలోని ముల్లాపెరియార్, ఇడుక్కి ఆనకట్టలు, వాటి మీద తుపాను ప్రభావాల గురించి అంతరిక్ష పరిశోధనల ద్వారా ఇంకా విలువైన ముందస్తు సమాచారం అందించాలని కోరారు. కేరళకు చెందిన సురేష్‌గోపి సముద్ర తీరంలోని పలు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మీద ఇస్రో కూడా దృష్టి పెట్టాలన్నారు. ప్రకృతి వైపరిత్యాలను ముందుగానే కనుక్కోవడం వల్ల తీరప్రాంతాలకు ఎంతో మేలవుతుందని, వీటి వల్ల కలిగే కష్టనష్టాలను నివారించడానికి పరిశోధనలు అవసరమని చర్చించారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలతో తాము ఇవ్వగలిగిన సమాచారం గురించి. ఇప్పటిదాకా చేపట్టిన వివిధ పరిశోధనల గురించి కేంద్రమంత్రికి వివరించారు.

## అయోధ్య రామమందిరం వద్ద భద్రతా సిబ్బంది కాల్పుల్లో ఒకరు మృతి!



**లక్నో, జూన్ 19:** అయోధ్య రామ మందిరం వద్ద విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది తుపాకీ కాల్పుల్లో మరణించాడు. అతడిపై ఎవరైనా కాల్పులు జరిపారా? ప్రమాదవశాత్తు గన్ పేలిందా? లేదా తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడా? అన్నది స్పష్టం కాలేదు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. యూపీ స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన 25 ఏళ్ల శత్రుఘ్న విశ్వకర్మ నూతన రామాలయానికి 150 మీటర్ల దూరంలోని కోటేశ్వరాలయం విఐపి గేట్ వద్ద సెక్యూరిటీ విధుల్లో ఉన్నాడు. బుధవారం తుపాకీ కాల్పుల వల్ల అతడు మరణించినట్లు సీనియర్ అధికారి తెలిపారు. మృతుడి నుదిటిపై తుపాకీ గాయం ఉందని చెప్పారు.

# శ్రీలక్ష్మి, రజత్ భార్గవ జెఎడికి అప్పగింత

## మరికొందరు ఐఎఎస్‌లకూ అదే దారి

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వంలో వివాదస్పద ఐఎఎస్ అధికారులపై చంద్రబాబు గవర్నమెంట్ ఉహించని దెబ్బ తీసింది. పోరుగు రాష్ట్రాలనుంచి ప్రత్యేక అభ్యర్ధనపై ఆ అధికారులు జగన్ ప్రభుత్వంలో పనిచేసారు. ఇటీవల వెన్కకు పంపాలని ప్రభుత్వాన్ని అభ్యర్ధించినప్పటికి ప్రభుత్వం తగిన రీతిలో స్పందించలేదు. పురపాలక శాఖ ప్రత్యే ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మినిచ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రజత్ భార్గవ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని సాధారాణ పరిపాలన శాఖ(జేఏడీకి అటాచ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో సీబిఐ కేసులో జైలు జీవితం అనుభవించిన శ్రీలక్ష్మికి తెలంగాణలో పోస్టింగ్ లభించింది.ఆమె ఆంధ్రాకు ప్రత్యేక శ్రద్ధపై వచ్చి పలు విమర్శలు ఎదు ర్కొన్నారు. ఇటీవల తాజా సీఎం చంద్రబాబు, పురపాలక శాఖ అవమాన పరిచినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో కీలక సామాజిక వర్గానికి చెందిన శ్రీలక్ష్మికి ప్రభుత్వంలో కీలక బాధ్యత లభిస్తుందని భావించారు.అయితే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆ దిశలో స్పందించలేదంటున్నారు.జగన్ ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ వర్గాలకు దూరం చేసినట్లు అభియోగాలను ప్రవీణ్ ప్రకాశ్ ఎదుర్కొన్నారు. రజత భర్గపై పలు ఆరోపణలు ఉన్నారు.ఈ ముగ్గురు ఐఏఎస్‌లను జీఏడీకి అప్పగించారు. జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్‌ను, పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి ముఖ్య కార్యదర్శిగా శశిభూషణ కుమార్, వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, కార్మిక శాఖ ప్రత్యేక ప్రత్యేక కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది,.పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్ సింఘాల్, పౌరసంబంధాల శాఖ కమీషనర్‌గా సిద్దార్ధ్ జైన్, ఉన్నత విద్యా కార్యదర్శిగా సౌరబ్‌గౌర్, నైపుణ్యాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా సౌరబ్‌గౌర్‌కు అదనపు బాధ్యతలు,పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా సౌరబ్‌గౌర్‌కు అదనపు బాధ్యతలు, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగ కోన శశిధర్, ఐటీ ,ఆర్టీజీఎస్ కార్యదర్శిగా కోనశశిధర్‌క అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఉద్యార,మత్స్యశాఖ సహకార విభాగాల కార్యదర్శి బాబు,ఏ, ఏపీ సీఆర్డీఏ కమిషనర:గా కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి కార్యదర్శిగా ప్రద్యుమ్నచ ఆర్థిక వ్యయవిభాగం కార్యదర్శిగా ఎం,.జానకిపశు సంవర్ధక కార్యదర్శిగా ఎంఎం నాయక్, గనుల శాఖ డైరెక్టర్‌గా .కమీషనర్‌గా ప్రవీణ్‌కుమార్, ఏపీఎండీసీ ఎండీ అదనపు బాధ్య తలపై ప్రవీణ్‌కుమార్ నియవించారు. మురళీ ధర్‌రెడ్డిని జీఏడీకి రిపోర్ట్ చేయమన్నారు.ఆర్థిక శాఖ కార్యదర్శిగా వి.వినయ:చంద్‌ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్:కుమార్ ప్రపాద్ ఉత్తర్వులు జారీ చేసారు.

# 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన



సభలో ప్రసంగిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకాంతి లాల్ దండే

**గిరిజన ప్రాంత తెగలపై సికిల్ సెల్ ఎనీమియా ప్రభావం**

**ప్రతి 86 మందిలో ఒకరికి సికిల్ సెల్ ఎనీమియా**

**వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు..**

**ఉచితంగా చికిత్స, మందుల పంపిణీ..**

**శ్రీ.కాంతి లాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ**

**విజయవాడ, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి** సికిల్ సెల్ (వ్యాధి) రక్తహీనత (ఎనిమియా) ను 2047 నాటికి నిర్మూలించడమే లక్ష్యంగా 2023 లో కేంద్ర ప్రభుత్వం మిషన్‌ను ప్రకటించిందని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ.కాంతిలాల్ దండే అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) లో సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంతిలాల్ దండే మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశవ్యాప్తంగా సికిల్ సెల్ ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-40 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న 7 కోట్ల మందికి అవగాహన కల్పించడం, నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించడమ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ ప్రధాన ఉద్దేశమన్నరు. సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచ వ్యాప్తంగా జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ అవేర్‌నెస్ డేని పాటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా గిరిజన తెగలలో సంభవించే సికిల్ సెల్ వ్యాధిని నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హిమో గ్లోబిన్ తక్కువ ఉన్న వాళ్లకి ఈ వ్యాధి వస్తుందన్నారు. దీనిని నిరోధిం చేందుకు గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించామని, ఇప్పటికే మొదటి దశ పరీక్షలు పూర్తయ్యాయి తెలిపారు. తల్లిదండ్రులలో ఎవరైనా ఈ లోప భూయిష్ట జన్నువును పొందినపుడు సదరు వ్యక్తి వ్యాధి యొక్క వాహకంగా మారవచ్చని వివరించారు. సికిల్ సెల్ ఎనీమియాను సకాలంలో నిర్ధారించడం వల్ల, చికిత్స ను వెంటనే ప్రారంభించడానికి సహాయపడుతుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి తీవ్రంగా మారకుండా నిరోధించడమే ఉత్తమమైన మార్గమని కాంతిలాల్ దండే స్పష్టం చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ.జె.వెంకట మురళీ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖల సమన్వయంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి వ్యాప్తిని పరిశీలించినట్లయితే ప్రతి 86 మంది ట్రైబల్ జనాభాలో ఒకరికి ఈ వ్యాధి వ్యాపిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్‌ను చేపట్టిందన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 7 కోట్ల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన, వైద్యం, ఆర్థిక సహాయం చేసి వారందరూ మెరుగైన జీవితాన్ని పొందేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు.

# ప్రజాస్వామిక వ్యవస్థలో చట్టసభలు అత్యంత కీలకం



**- రాష్ట్ర ఆర్థిక, శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్**

**- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేత పత్రం విడుదల**

**- రాష్ట్ర శాసనసభా వ్యవహారాలు,ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల**

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామిక వ్యవస్థలో చట్టసభాలు అత్యంత కీలకమైనవని రాష్ట్ర ఆర్థిక,శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.రానున్న శాసనసభ సమావేశాలల్లో రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి సంబంధిఇ అర్ధవంతమైన చర్యలు జరగాలని కోరుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాల కారణంగా సంక్షోభంలో ఉందన్నారు.త్వరలోనే రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.టీడీపీ ఎల్పీ కార్యాలయంలోని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులను పయ్యావుల తెలిపారు.అనంతనం శాసనసభా కార్యాలయంలో మంత్రిగా బాధ్యతలను పయ్యావుల కేశవ్ స్వీకరించారు. శాసనసభ ఏర్పాట్లుకు చెందిన ఫైల్స్ పైగా తొలి సంతకాలు చేసారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ తనంతో కూడిన పారదర్శక పాలనను చంద్రబాబు అంది స్తారన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అత్యంత అంకిత భావంతో జరుగుతా యన్నారు. శాసనసభ కార్యదర్శి పీపీకే రామాచార్యులు. సంయుక్త కార్యదర్శి విజయరాజు, ఉప కార్యదర్శి కె.రాజ కుమార్ .పీఏవో కె.పద్మజ ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది, స్టేట్ అధికారులు పయ్యావుల కేశవ్‌కు అభినందనలు తెలిపారు. శాసన సభాలో సంఖ్యా బలం చేత స్వపక్షమైన,విపక్షమైన తామేనన్నారు. అయితే ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి విపక్ష నాయకునిగా మాజీ సీఎం జగన్ శాసనసభకు రావాలన్నారు. సమర్ధవంతమైన పాలన, నిర్మాణాత్మకంశాల్లో ప్రభుత్వానికి విపక్షాల సూచనలు, సలహాలు అవసరమన్నారు.జగన్ అది గుర్తుంచుకోవాలన్నారు.కూటమి పార్టీలకు ప్రజాస్వామ్య పట్ల ఒక నిబద్ధత గౌరవం ఉన్నాయన్నారు.ఈ నెల 21.22 తేదిల్లో శాసనసభా సమావేశాలు జరుగుతాయన్నారు. ప్రోటెర్మ్ స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య వ్యవహరిస్తారన్నారు.ఎన్నికైన శాసనసభ్యులతో ప్రమాణం చేయిస్తారన్నారు.తరువాత స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఎన్నికలు జరుగుతాయన్నారు. అయిదేళ్ళ పాటు ఎంతో ఆదర్శనీయంగా తమ ప్రభుత్వ హయంలో పరిపాలన సాగుతుం దన్నారు. మంచికి అందరు సహకరించాలన్నారు. మాజీ సీఎం జగన్‌కు రావడం వలన అనేక ప్రజా సమస్యలపై మాట్లాడటానికి వీలు చిక్కు తుందన్నారు. శాసనసభ అంటే ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇలా ఉంటుందనే రీతిలో సభను నడుపుతామన్నారు.ఆర్థిక శాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, సీఎం చంద్రబాబుతో చర్చించి శ్వేత పత్రం విడుదల చేయాల్సి వుందన్నారుర. అన్ని రకాల అప్పులు,రాష్ట్ర ఆర్థిక స్థితిగతులుపై ఓ నివేదికను ఇవ్వాలని ఆర్థిక శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు.

# కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

**హెల్త్ కార్డులతో సహా డిమాండ్లన్నీ పరిష్కరిస్తాం**

**టియూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి**

**మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**జర్నలిస్టులకు కొద్దిరోజుల్లోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాథ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూ డబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పద ేళ్లుగా జర్నలిస్టుల భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బందిపడ్డారో అందరికి తెలుసునని అన్నారు. ఇందిరిమ్మ ప్రభుత్వం జర్నలిస్టుల డిమాండ్లను నూరుశాతం పరిష్కారం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొన్ని చోట్ల కోర్టు క్లియరెన్స్ వచ్చినప్పటికి గత ప్రభుత్వం స్థలాలు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీడియా ఆకాడమీ చైర్మన్‌గా ఐజేయు జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని నియమించామన్నారు. ఆయన జర్నలిస్టుల సమస్యలపై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారని అన్నారు. వారితో చర్చించి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు వచ్చే విషయంలో ఒక సమగ్రమైన పాలసీని తీసుకొస్తున్నామని అన్నారు. ముందుగా ఖమ్మంనగరంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపునకు ఒక జీవో ముందుగా ఇచ్చారని, ఆ జీవో అమలుకు ఇంకొంత పని ఉన్నప్పటికి దానిని పరిష్కరించి కొద్ది రోజుల్లోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. ముందుగా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. జివో ప్రకారం స్థలం కొంత తక్కువగా ఉన్నందున వేరే చోట ఆ స్థలాన్ని కేటాయించే విషయంలో జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడి సాధ్యమైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అక్రిడేషన్, హెల్త్‌కార్డులు వంటి జర్నలిస్టుల డిమాండ్లు సమంజసమైనవని, గొంతెమ్మ కోర్కెలు కావని అన్నారు. అక్రిడేషన్ల రెన్యువల్ మరో మూడు నెలల వరకు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**జర్నలిస్టులు వృత్తినైపుణ్యం పెంచుకోవాలి: కె.శ్రీనివాసరెడ్డి**

వర్కింగ్ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మీడియా ఆకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో ఆ వృత్తి పట్ల గౌరవాన్ని పెంచుకునే బాధ్యత కూడా వర్కింగ్ జర్నలిస్టులపైనే ఉందని ఆయన అన్నారు. మహాసభల్లో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్ల నుండి ఒక సమాచార శాఖ మంత్రి జర్నలిస్టుల వేదికపై కూర్చోవడం ఇదే తొలిసారి అని అన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు తమ సమస్యలను చెప్పు కునేందుకు నాటి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఇక సమాచార శాఖ అంతర్ధానం అయిపోయిందని ఆయన అన్నారు. ఇంకా ఈ సభలో ఐజేయు మాజీ అధ్యక్షులు ఎస్ఎన్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం ప్రస్తుతం ప్రమాదంలోఉందని, నిత్యందాడులతో కాలం గడుస్తోందన్నారు. జర్నలి స్టులపై దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్య, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ఐజేయు సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, రాష్ట్ర గిడ్డంగుల నిర్వహణా సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఐజేయు స్టీరింగ్ కమిటి సభ్యులు ఎంఏ మాజీద్, ఐజేయు కార్యదర్శులు వై.నరేందర్‌రెడ్డి, డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లీకూతుళ్లను చిదిమేసిన లారీ

## గాయాలతో బయటపడ్డ తండ్రి కొడుకులు తాండూర్ కాగ్నా వంతెన సమీపంలో ఘటన

**యాలాల, జూన్ 19, ప్రభాతవార్త:** యాలాల మండల పరిధిలోని కాగ్నా బ్రిడ్జి వద్ద బుధవారం ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్సై విఠల్‌రెడ్డి తెలిసిన కథనం ప్రకారం కోట్‌పల్లి మండలం సల్‌బత్తాపూర్ గ్రామానికి చెందిన కోసి నర్సి ములు తన భార్య అనిత (25) కూతురు చిట్టి (1) కుమారునితో కలిసి యాలాల మండల కేంద్రం లోని ఆధార్ కేంద్రానికి వెళ్లారు. సాయంత్రం తిరిగి తన స్వగ్రామానికి బయలు దేరారు.ఈ క్రమంలో మార్గ మధ్యలో కాగ్నా నది బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న తల్లి అనిత , కూతురు చిట్టి కిందపడిపోయ్యారు. అనిత తలకు తీవ్ర గాయాలు కాగా కూతురు చిట్టి తలపై నుంచి లారీ చక్రాలు దూసుకెళ్లడంతో చితికి పోయింది. ప్రమాదానికి కారణమైన లారీ అంతకు ముందే బాలరాజు లక్ష్మీ అనే దంపతులు ప్రయాణిస్తున్న బైక్‌ను కూడఢీకొట్టగా వారు స్వప్ప గాయాలతో బయటపడ్డారు. లారీ ఢీకొట్టిన దుర్ఘటనలో నర్సి ములు బోరును విలపించారు. మృతి చెందిన తల్లీకూతుళ్ల మృతదేహాలను పోస్టుమార్ట తాండూరు ప్రభుత్త ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు.

# దేశ ఆర్థికాభివృద్ధి, ప్రగతిలో వ్యవసాయం కీలక పాత్ర

**- ఆచార్య ఎన్జీరంగా వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్**

**బాపట్ల,జూన్19,ప్రభాతవార్త:** భారత దేశ అభివృద్ధి, గ్రామీణ జనాభా సంక్షేమంలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తోందని రాష్ట్ర గవర్నర్. విశ్వవిద్యా లయం చాన్సలర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్సం బాపట్లలోని వ్యవసాయ కళాశాలలోని బివి నాథ్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్, విశ్వ విద్యాలయం చాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ ఉత్పాదకత, వనరుల వినియోగాన్ని పెంచడానికి కృత్రిమ మేదస్సు, డ్రోన్,రిమోట్ సెన్సింగ్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ పరిశోధన విద్యార్థులు అందిపుచ్చు కోవాలన్నారు. భారత దేశం ప్రపంచ వ్యవసాయానికి శక్తి కేంద్రంగా నిలుస్తోందన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాలను ఉత్పత్తి చేస్తుందన్నారు. వ్యవసాయం తప్పు దోవ పడితే మిగతాదేది సరిగ్గా జరిగే అవకాశం ఉండదన్నారు. దేశ ఆర్థికాభివృద్ది ప్రగతిలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని ,స్థిరమైన వ్యవసాయం,విలువ అదారిత ఉత్పత్తులు, మార్కెట్ అనుసందానాల కోసం సృజనాత్మకంగా అలోచిం చాలన్నారు. వినూత్న పద్దతిలో పరిష్కారాలను అబివృద్ది చేయాలన న్నారు. వ్యవసాయ భవిష్యత్తు మీ భుజాలపైనే ఉందనే విషాన్ని విస్మరించకూడదన్నారు. ప్రపంచంలోనే అత్యదిక పశువులు,గోదుమలు,బియ్యం, పత్తి,సాగులో ఎక్కువ విస్తీర్ణం మన దేశానికే ఉందన్నారు. వాతావరణంలో మార్పు వ్యవసాయ ఉత్పత్తుల సరళీని మార్చేస్తుందన్నారు. అదే విధంగా జనాబా పెరుగుదల వనరులపై ఒత్తిడి పెడుతుందన్నారు. భౌగోళిక ఉద్రిక్తతలు ప్రపంచ అహార భద్రతను ప్రమాదంలో పెడుతుందన్నారు. ఈ సవాళ్ళను ఎదుర్కోనడానికి కొత్త తరహా వ్యవసాయ నిపుణులు అవసర మన్నారు. జ్ఞానం,కొత్త అలోచనలు, వ్యాపారాత్మక భావన కల్గిన వ్యక్తులు ముందుకు రావాలన్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ విశ్వవిద్యా లయం నుంచి పట్టభద్రు లైన గ్రాడ్యుయేట్స్ అందరూ కీలక పాత్ర పోషించాలన్నారు. అంధ్రప్రదేశ్, భారత దేశం ప్రపంచం లోని వ్యవసాయ భూబాగాన్ని మార్చగల శక్తి మీకుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డైరెక్టర్ జనరల్ ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ సెక్రటరీ,డిపార్ట్‌మెంట్ అఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో భారత దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్ళాలన్నారు.


విద్య ఖాళీ మనస్సు తెరిచిన మనసుగా మార్చి దేశానికి సేవ చేసేలా నురికొలుపుతుందన్నారు.

# కార్పొరేటర్ నుంచి కేంద్రమంత్రి బిజెపిలోనే సాధ్యం

**రాష్ట్ర, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి అధిక నిధులు తెస్తా**

**నేటి సెల్యూట్ తెలంగాణ కార్యక్రమానికి తరలిరండి**

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



బుధవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, ప్రభాతవార్త:** తనకు కేంద్ర మంత్రి పదవి దక్కడం కరీంనగర్ ప్రజలతోపాటు కార్యకర్తలు పెట్టిన భిక్షేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కార్యకర్తలారా... ఆనాడు నాతో కలిసి మీరు కేసీఆర్ మూర్ఖపు పాలనపై పోరాడితే లాఠీ దెబ్బలు తిన్నరు, కేసులు ఎదొర్కన్నారనీ తెలిపారు. జైళ్లకు వెళ్లారు, రక్తం చిందిం చారన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో నాతో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ కష్టాలను లెక్క చేయకుండా 155 రోజులపాటు 1600 కిలోమీటర్లకుపైగా నడిచారన్నారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పారు. అందుకే ప్రస్తుతం నాకీ పదవి వచ్చిందన్నారు.. ఈ పదవి మీరు పెట్టిన భిక్షే, ప్రజలకు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నా అని వ్యాఖ్యానించారు. బుధవారం కేంద్ర మంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్‌కు విచ్చేసిన బండి సంజయ్‌కు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కరీంనగర్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్‌కు వచ్చా నన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్‌కు, తెలంగాణ రాష్ట్రానికి సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. ఈ పదవి వచ్చిందంటే కరీంనగర్ ప్రజలు పెట్టిన భిక్షే, ప్రజలు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే ఈరోజు మంత్రిగా మీ ముందున్నా అని తెలిపారు. కార్పొరేటర్ నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగానంటే.. ఇది కేవలం బీజేపీవల్లే సాధ్యమైం దన్నారు.. ముఖ్యంగా నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తెలం గాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ కార్యకర్తలపై ప్రయోగించిన లాఠీదెబ్బలకు నాకు గుర్తింపు వచ్చిందన్నారు. బీఆర్ఎస్ మూర్ఖత్వ పాలనను నిరసించిన కార్యకర్తలను జైలుకు పంపడం ద్వారా నాకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ కార్యకర్తలపై రౌడీషీట్లు తెరిచినందున నాకు గుర్తింపు వచ్చిందన్నారు.. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కిలోమీటర్లు తిరిగగితే, నా అడుగులో అడుగు వేసి కార్య కర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చిందన్నారు. అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితమని చెప్పారు.. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే.. లాఠీ దెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదన్నారు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో లేదా అక్రమంగా సంపాదించుకోవడానికో కాదు, కానీ దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం... తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తానని తెలిపారు.. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పదవిని ఉపయోగిస్తాన్నారు.నేను సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తను, దేశం కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తానని మరోసారి స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకు పనిచేస్తాన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానని తెలిపారు... నేడు కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి బీజేపీ పార్టీ కార్యాలయానికి వెళుతున్నానని అన్నారు.. సెల్యూట్ తెలంగాణ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రూ.2,324 కోట్లతో ఐటిఐ ఆధునీకరణ

**మినీ స్టేడియం నిర్మాణానికి రూ.కోటి మంజూరు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హుజూర్‌నగర్‌టౌన్/ హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నూతనంగా రూ.40 కోట్లతో నిర్మించనున్న ఐటిఐ కళాశాల భవ న నిర్మాణ సముదాయానికి ఆయన ఎంపి రఘువీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జ రిగిన ఉద ్యమంలో ఉద్యోగాలు కావాలనే నిరుద్యోగుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 2,324 కోట్లతో రాష్ట్రంలోని ఐటిఐ కళాశాలల ఆధునీకీకరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో 65 ప్రభుత్వ, 225 ప్రైవేట్ ఐటిఐ క ళాశాలలు ఉన్నాయని, ఈ కళాశాలల్లో 32 కోర్సు లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఏడాది మొత్తం 76,900 మంది విద్యార్థులు ఐటిఐ శిక్షణ పొందుతున్నార ని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కొత్తగా సోలార్ టెక్నిషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి నూతన కోర్సు లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. హుజూర్ నగర్‌లో ఏర్పాటు చేస్తున ్న ఐటిఐ కళాశాలలో 40 ఎలక్ట్రికల్, 40 ఫిట్టర్, 48 డ్రాఫ్ట్‌మెన్ సివిల్, 40 వెల్డర్ కోర్సు ల సీటు్ల ఉనా ్నయని తెలిపారు. ఐటిఐ కళాశాల లో ప్రతినెల 2వ సోమవారం అప్రెంటిస్ మేళా నిర్వహించడం జరుగుతుందని, అప్రెంటిస్ శిక్షణ కోసం విద్యార్థులకు నెలకు రూ.8 వేల నుంచి రూ.11,500లు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందనా ్నరు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్స రాల పాలన కాలంలో 2 లక్షల ఉద్యో గాలు ఖాళీగా ఉంచి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఐటిఐ కళాశా లలో టాటా టెక్నాలజి సంస్థ దా ్వరా ఆధునాతన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తునా ్నమన్నారు. హుజూర్‌నగర్‌లో ఇండ్లు లేని నిరు పేదలకు 2,160 సింగిల్ బెడ్ రూం ఇండ్లు అక్టోబర్, నవంబర్ నాటికి పూర్తి చేసి అందజేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా అర్హులైన పేదలను గుర్తించి పార దర్శకంగా అవినీతికి ఆస్కారం లేకుండా ఇండ్లు కేటాయించడం జరుగుతుందనా ్నరు. నియోజకవర్గంలోని రైతుల కోసం లిఫ్టుల సామర్థ్యం పెంచి ప్రతి ఎకరాకు నీరు అందేలా కృషి చేస్తున్నామన్నారు.

20-6P7exHMNWJQE.qxd:20-6P7exHMNWJQE.qxd 01/01/01 7:23 AM Page 1






బుధవారం మాసబ్ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో పిఇసెట్‌ఫలితాలను విడుదల చేస్తున్న అధికారులు

# పిఇసెట్ టెస్ట్‌లో 96 శాతం అర్హత

## 1705 మంది పరీక్షకు హాజరు.. 1645 మంది ఉత్తీర్ణత

### ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి, శాతవాహన వర్సిటీ ఇన్‌ఛార్జ్ విసి సురేంద్ర మోహన్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)- 2024లో 96.48 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. పరీక్షకు 1705 మంది హాజరు కాగా.. వారిలో 1645 మంది ఉత్తీర్ణత సాధించారని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీ ఐఏఎస్ అధికారి సురేంద్ర మోహన్ తెలిపారు. బుధవారం మాసబ్ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ మహమూద్, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పీఈసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశం పాల్గొన్నారు. బీపీడీ, డీపీడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీఈసెట్-2024ని శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న వారికి జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ టెస్టులను నిర్వహించారు. బీపీఈడీకి 1650 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1198 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకి హాజరైన వారిలో 1156 మంది అర్హత సాధించారు. ఇక డీపీఈడీలో 742 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 507 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 489 మంది అర్హత సాధించారు. బీపీఈడీలో 96.49 శాతం.. డీపీఈడీలో 96.45 శాతం మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో 17 బీపీఈడీ కాలేజీలు ఉండగా వాటిలో 1760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఉన్న సీట్ల కంటే తక్కువ మంది (1760 సీట్లు, 1645 మంది అర్హత) ఉత్తీర్ణత సాధించారు. అలాగే 4 డీపీఈడీ కాలేజీలు ఉండగా వాటిలో 350 సీట్లు అందు బాటులో ఉన్నాయి. డీపీఈడీలో 489 మంది అర్హత సాధించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేస్తామని ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు.

# నేటి నుంచి పాలీసెట్-2024 కౌన్సెలింగ్

### 24 వరకు దరఖాస్తుకి అవకాశం
### 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్
### 22 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం
### 30న సీట్ల కేటాయింపు
### అడ్మిషన్స్ కన్వీనర్ బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 కౌన్సెలింగ్ నేటి(జూన్ 20 గురువారం) నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 24 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలని అడ్మిషన్స్ కన్వీనర్, సాంకేతిక విద్య శాఖ కమిషనర్ బుర్రా వెంకటేశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 22 నుంచి 25 వరకు నిర్వహించ నున్నారు. వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 27 వరకు చేపట్టడానికి అవకాశం కల్పించారు. ఇక మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. పాలీసెట్-2024 పరీక్షలో 84.20 శాతం అర్హత సాధించారు. పాలీసెట్‌కి రాష్ట్ర వ్యాప్తంగా 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు. వారిలో 46,313 మంది పరీక్షకి హాజరు కాగా అందులో 37,269 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన బాలురులో 80.47శాతం మంది అర్హత సాధించారు. బాలికలు 41,190 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 36,496 మంది పరీక్షకి హాజరయ్యారు. వారిలో 32,459 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన వారిలో 88.94 శాతం మంది అర్హత సాధించారు.

# వంద రోజుల్లో హామీల అమలెక్కడ?

## కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగిస్తోంది: సుభాష్

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీవి ఎప్పుడు కుట్ర రాజకీయాలు అన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం అని ఇండీ కూటమి అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ ఎంపి మల్లు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అధికార పైత్యం ఎంత పట్టుకుందో అర్థమవుతుందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు పన్నడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీవి నీచ రాజకీయాలు అని మరోసారి రుజువైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తెలంగాణాలో ఆరు గ్యారెంటీల పేరుతో గారడీ చేసి 400 పైగా హామీలతో 420 వేషాలకు తెరదీశారన్నారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా మోడి ప్రభుత్వం కృషి చేస్తుంటే విభజన భారత్ కోసం కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కంచికి చేరిందని మొన్నటి లోకసభ ఎన్నికల ద్వారా మరోసారి రుజువైందన్నారు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమిని చవి చూసిన బుద్దిరాని ఇండీ కూటమీ బిజెపి, ఎన్‌డిఏ సంఖ్యాబలాన్ని తగ్గిచేందుకు, తద్వారా తమ ఉనికిని కాపాడుకునేందుకు కుట్రలు మొదలు పెట్టడం నీచ రాజకీయానికి పరాకాష్టే అన్నారు.



అవార్డు అందుకుంటున్న శాస్త్రవేత్తలు డా.రామ్ ప్రకాష్,డా.పద్మజ

## కలుపు యాజమాన్య విభాగానికి పరిశోధన కేంద్రం అవార్డు

**అత్తాపూర్ జూన్19,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కలుపు యాజమాన్య విభాగం దేశంలోనే అత్యుత్తమ పరిశోధన కేంద్రం అవార్డును దక్కించుకొంది. ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో జరుగుతున్న అఖిల భారత కలుపు యాజమాన్య సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ వార్షిక సమావేశాల్లో 2023-24 సంవత్సరానికి గాను హైదరాబాద్ కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ టి.రామ్ ప్రకాష్ ,డాక్టర్ టి. పద్మజలు ఒడిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.కె రౌల్,డైరెక్టర్ ఆఫ్ వీడ్ రిసెర్చ్ డాక్టర్ జె.ఎస్ మిశ్రా కటక్‌లోని సిఆర్ ఆర్ఐ సంచాలకులు డాక్టర్ ఎ.కె నాయక్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు.జబల్పూర్ కేంద్రంగా పనిచేస్తున్న అఖిల భారత కలుపు యాజమాన్య మరియు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో 24 కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో దేశంలోనే అత్యుత్తమ పరిశోధనలు నిర్వహించినందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కలుపు యాజమాన్య పరిశోధన విభాగం మొదటి స్థానంలో నిలిచి ఈ అవార్డును దక్కించుకుంది. ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును దక్కించుకోవడం పట్ల విశ్వవిద్యాలయ పరిశోధనా సంచాలకు డాక్టర్ రఘురామిరెడ్డి, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్ర సహసంచాలకులు డాక్టర్.మల్లారెడ్డి, శాస్త్రవేత్తలను అభినందించారు.

## రెవెన్యూ లక్ష్యాన్ని చేరుకోవాలి: జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** జలమండలి అధికారులు రెవెన్యూ లక్ష్యాలను ఈ నెలాఖరులోపు చేరుకోవాలని జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ ఎండి సమీక్షా సమావేశం నిర్వహించారు. జలమండలి పరిధిలోని డివిజన్ల వారీగా రెవెన్యూ కలెక్షన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని ఈనెలాఖరులోపు చేరుకోవాలని సూచించారు. ప్రధానంగా మొండి బకాయిలు, కమర్షియల్ వినియోగదారుల బకాయిలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. బిల్లులు కలెక్షన్ చేసేలా మీటర్ రీడర్లను ప్రొత్సాహించాలని సూచించారు. వచ్చే 10రోజుల్లో టార్గెట్ చేరుకునేలా పనిచేయాలన్నారు. అన్ని సర్కిళ్ల సిజిఎంలు, జిఎంలు, డిజిఎంలు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ మాటలకు విలువ లేదా?

### కులగణన చేసి బిసి రిజర్వేషన్లు పెంచకపోతే తిరుగుబాటు తప్పదు
### బిసి మేధావుల సదస్సులో అఖిలపక్ష బిసి సంఘాల హెచ్చరిక



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో అభివాదం చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బిఎస్.రాములు, జాజుల శ్రీనివాస్‌గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఎస్పీ సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** అటుదేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ సమగ్ర కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదేపదే చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుందని ..రాష్ట్రంలో రాహుల్‌గాంధీ మాటకు విలువల లేదా అని బిసిసంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై ఫైరయ్యారు. ఎన్నికల కోడ్ ముగియగానే స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర కులగణన చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కోడ్ ముగిసి పక్షం రోజులు దాటినా నేటివరకు మౌనం దాల్చడం అర్థం ఏంటని ప్రశ్నిం చారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే ఉంటే వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జులై మొదటివారం నుంచి అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు బాసర నుంచి భాగ్యనగరం వరకు బిసిల బస్సుయాత్ర చేపట్టి ఆగస్టు మొదటిఆవరంలో లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్భందిస్తామని హెచ్చరించారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్ లక్డీకపూల్‌లోని ఓహోటల్‌లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో సమగ్ర కులగణనకు సవాళ్లు -డెడికేషన్ కమిషన్ ఏర్పాటు -స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల పెంపు అనే అంశంపై మేధావులతో సమావేశం నిర్వహించారు. దీనికి జాతీయ బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ వం గాల ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, తెలంగాణ బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ బిఎస్.రాములు, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ తిరుమలి , వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థినాయకులు పాల్గొన్నారు. ఈసందర్బంగా సమావేశంలో మొదటల్లో బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై రిజర్వేషన్ల వాటాలపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఈసందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కులగణనను చేసి బిసి రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పిస్తామని చెప్పిందుకే దేశవ్యాప్తంగా ఓబిసిలు కాంగ్రెస్‌కు అండడగా నిలబడా రన్నారు. కానీ రాహుల్ మాటకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిం చడం బాధాకరమన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసికులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షనమే బిసి మేధావులను చర్చలకు ఆహ్వానించి బిసి రిజర్వే షన్లపెంపుపై మార్గదర్శ కాలను విడుదల చేయాలన్నారు. ఈసమా వేశంలో కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, బిసిఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్‌విజయ్ భాస్కర్, బిసి మేధావుల ఫోరం సుంకర సత్యనారా యణ, ప్రొఫెసర్ వినయ్‌బాబు, ప్రొఫెసర్ వెంకట రాజయ్య, సమ్మయ్య విక్రంగౌడ్, శ్యాంకురుమ, కుల్కచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌పరీక్షను రద్దుచేసి..సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ చేయాలి: కృష్ణయ్య




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం నీట్‌పరీక్షను రద్దుచేసి పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జ్‌తో విచారణ చేయించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం విద్యానగర్‌లో బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్‌పరీక్షల్లో జరిగిన అవకతవకలతో 24లక్షల మంది విద్యార్థులు భవిష్యత్ అందకారంలో పడిందన్నారు. దీనికి కారణమైన ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్‌పరీక్ష నిర్వాహణను ఏరాష్ట్రానాకి ఆరాష్ట్రంలో నిర్వహించుకునే విధంగా బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇంతటి వివాదానికి కారణమైన వ్యక్తులు ఎవరున్నా వారిని వదిలిపెట్టొద్దని లేకుంటే డబ్బుతో ఏదైనా చేయొచ్చనే భావన అందరిలో కలిగి ఆవ్యవస్థలపై పూర్తిగా నమ్మకం పోతుందన్నారు. కావున ఈవిషయంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి నీట్ విద్యార్థు లకు న్యాయం జరిగేవరకు పోరాడుతామని తెలిపారు. ఈసమావేశంలో నాయకులు అనంతయ్య, నందగోపాల్, రామ్‌దేవ్, బలరామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసుల అదుపులో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ .**

బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నీట్‌పరీక్షకు వ్యతిరేకంగా బర్కత్‌పురలో మహార్యాలీని తలపెట్టగా పోలీసులు అయన్ను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఉదయమే మలక్‌పేట్‌లోని గుజ్జకృష్ణ నివాసానికి చేరుకున్న చాదర్‌ఘాట్ పోలీసులు ర్యాలీకి అనుమతిలేదంటూ ఆయన్ను అరెస్ట్ చేసి కాచిగూడ స్టేషన్‌కు తరలించారు. ఈసంద ర్భంగా పలువురు బిసి నాయకులు కాచిగూడ పిఎస్‌కు చేరుకుని గుజ్జకృష్ణకు మద్దతు తెలిపారు. అలాగే విద్యానగర్‌లోనిబిసి భవన్ వద్ద ఎలాంటి ర్యాలీలు నిర్వహించకుండా పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందికి కొత్వాల్ సన్మానం



పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన పోలీసులను సన్మానించిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో అదనపు సిపి విక్రం సింగ్ మాన్ తదితరులున్నారు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ ఉప ఎన్నికల సమయంలో కీలక వి భాగాలో వుంటూ కీలకంగా వ్యవహరించి ఎన్నికలు సాఫీగా సాగేలా చూసిన 250 మంది పోలీసు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందిని కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు ఘనంగా సన్మానించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలోని ఆడిటోరియంలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరిని కమిషనర్ సన్మానిం చడంతో పాటు అందరికి మెమెంటోలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక కూడా సాఫీగా ముగియడంలో అందరు పోలీసుల సమిష్టి కృషి వుందని అన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సెల్, పోస్టల్ బ్యాలెట్ వింగ్, సిటీ సాయుధ బలగం, ఐటి విభాగం, ఆ యుధాల విభాగం, ప్రధాన కంట్రోల్ రూం, కమ్యూనికేషన్ విభాగం, కమాండ్ కంట్రోల్ వంటి కీలక విభాగాల్లో పనిచేసిన 250 మంది అధికారులు, సిబ్బంది కృషి మరింత ఎక్కువగా వుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సిపి (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా హన్నా నూతన్ సహా పలువురు డిసిపిలు పాల్గొన్నారు.

# జూలై 29 నుంచి ఆగస్టు 3 వరకు సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్

**హైదరాబాద్ (చార్మినార్), జూన్ 19 ప్రభాతవార్త :** సుప్రీం కోర్టులో పెం డింగ్‌లో ఉన్న కేసులను సామరస్య పరిష్కారానికి,సత్వర న్యాయం అందించటానికి జూలై నెల 29వ తేదీ నుంచి ఆగష్టు నెల 3వ తేదీ వరకు ప్రత్యేక లోక్ ఆదాలత్ నిర్వహించాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందని మెంబర్ సెక్రటరీ (జిల్లా సెషన్స్ జడ్జీ) తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ సి.హెచ్.పంచాక్షరి,తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.కళార్చనలు తెలిపారు.రాష్ట్ర హైకోర్టు ఆవరణలో ఉన్న తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ,న్యాయ సేవా సదన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు. సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్‌కు సంబంధించిన బ్రోచర్‌ను వారు విడుదల చేశారు. సుప్రీం కోర్టులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సివిల్,సర్వీస్ మేటర్,రిక్రూట్‌మెంట్‌తో పాటు అన్ని రకాల కేసులు 295 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వారు తెలియజేశారు.కాగా కేసులకు సంబంధించిన వారు సుప్రీం కోర్టు లోక్ అదాలత్‌కు వెళ్ల వలసిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక లీగల్ సర్వీసెస్ ఆధారిటీ,జిల్లా, మండల, నగర,రాష్ట్ర స్థాయి న్యాయస్థానాల జడ్జీల ముందు ఇరు పార్టీలకు చెందిన వారు నిబంధనల ప్రకారం రాజీకీ సంబంధించిన ఫారంను నింపి అందజేయాలని వారు తెలిపారు.ఆ ఫారాలను సుప్రీం కోర్టుకు పంపిస్తామని,ఈ అవకాశాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసు కోవాలని వారు తెలియజేశారు.ఇతర వివరాలకు 040 23446723 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలి.




సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న సి.హెచ్ పంచాక్షరి, జి.కళార్చన

## విదేశాలకు పంపిస్తామని రూ. 70 లక్షలు వసూలు చేసి బిచాణ ఎత్తివేసిన నిర్వాహకులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**హైదరాబాద్(మలక్‌పేట), జూన్ 19 ప్రభాతవార్త:** విదేశాలకు పంపిస్తామని పలువురి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి బిచాణ ఎత్తివేసిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేటలో డేగా డెస్టినేషన్ పేరుతో కిరణ్‌కుమార్ గండి కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. విదేశాలకు పంపిస్తామని ఒక్కక్కరి వద్ద నుండి రూ. లక్షల నుండి రూ. 9 లక్షల వరకు ఇవ్వడం జరిగింది. సుమారు 16 మంది నుండి దాదాపు రూ. 70 లక్షలకు వసూలు చేసారు. రోజులు గడుస్తున్నప్పటికీ విదేశాలకు పంపిం చకపోవడంతో కార్యాలయానికి వెళ్లి చూడగా తాళం వేసి ఉండడంతో బాధితులు ఆందోళన నిర్వహించారు. అనంతరం మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసారు.

# ప్రైవేట్ క్లినిక్‌లపై విస్తృతంగా దాడులు

### నిబంధనలు పాటించని ఆసుపత్రులు సీజ్
### మేడ్చల్ మల్కాజ్‌గిరి డీఎంహెచ్‌వో డా.రఘునాథస్వామి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్‌లపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజ్‌గిరి డీఎంహెచ్‌వో డా.టి.రఘునాథస్వామి స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లను సీజ్ చేయడంతో పాటు భారీ మొత్తంలో జరిమానా కూడా విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈమేరకు రాష్ట్రంలో పేట్రేగిపోతున్న నకిలి వైద్యులు అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై బుధవారం వివరణ ఇచ్చారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ క్లినిక్‌లు, ఆసుపత్రులపై ప్రజలు, రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా మీడియాలో సంబంధిత వార్తలు ప్రచురితమైనా వెంటనే వాటిని తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సి సెక్షన్ గణాంకాలు సైతం పరిశీలిస్తున్నామనీ, డయాగ్నస్టిక్స్ సెంటర్లపై సైతం నిఘా ఉంచి వాటి పనితీరును పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాలు తరచూ నిర్వహిస్తూ ప్రైవేట్ డయాగ్నస్టిక్స్‌లో లింగ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా కఠినచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే, ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ నుంచి జిల్లా వైద్య శాఖాధికారి కార్యాలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులకు ముడుపులుఅందుతున్నట్లు వచ్చిన వార్తలో ఎలాంటివాస్తవంలేదని స్పష్టంచేశారు. అలాగే, ప్రీ కన్సెప్షన్, ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ అంశంలో సైతం కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీలలో వైద్య,ఆరోగ్యశాఖ నిబంధనలు పాటిం చని పలుప్రైవేట్ ఆసుపత్రు లు,క్లినిక్‌లు, డయాగ్నస్టిక్స్‌కు భారీ జరిమానా విధించడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు కొన్నింటిని సీజ్‌చేశామని ఈ సందర్భంగా డా.రఘునాథస్వామి స్పష్టం చేశారు.



బుధవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు

# గుడిసె వాసులకు న్యాయం చేయాలి

## సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన సిపిఐ నాయకులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్ మండలం పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో సీపీఐ అధ్వర్యంలో భూదాన భూమిలో 8వేల గుడిసెలు వేసుకున్న వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతోపాటు రంగారెడ్డిజిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి తదితరులు బుధవారం సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నర నుంచి ఎండనక, వాననక చిన్న పిల్లలతో నిరుపేద ప్రజలు అక్కడే జీవిస్తున్నారని నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గుడిసెల్లో నివశిస్తున్న వారందరూ బడుగు, బలహీన వర్గాలకి చెందిన వారని చెప్పారు.

దాదాపు 400 మంది విద్యార్థులు అక్కడి నుంచే స్కూల్‌కి వెళు తున్నారని తెలిపారు. భూదాన భూమి పేదలకే చెందేవిధంగా చూడాలని, అక్కడ మౌలిక సదు పాయాలైన కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రైవేటు రియల్ ఎస్టేట్ వ్యాపారు లతో రెవిన్యూ పోలీస్ అధికారులు కుమ్మక్కైయి ఈ నెల 13న గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారని రేవంత్ రెడ్డికి కూనంనేని సాంబశివరావు వివరించారు. గుడిసె వాసులకి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని సీపీఐ నాయకులు తెలిపారు.



బుధవారం ఒయులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొ.లింబాద్రి తదితరులు

# ఒయులో విజయవంతమైన జాతీయ సదస్సు

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 19ప్రభాతవార్త :** ప్రభుత్వ డిగ్రీకళాశాల మల్కాజిగిరి హిందీ విభాగం, ఉస్మానియా వర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ హిందీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో డా. మోహన్ సింగ్ వ్యక్తిత్వం, రచనలు అనే అం శంపై ఒక రోజు జాతీయ సదస్సును బుధవారం ఒయు ఆర్ట్స్ కాలేజ్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.లింబాద్రి పాల్గొని ప్రొ.మోహన్ సింగ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆయన హిందీ, తెలుగు సాహిత్యాలకు చేసిన సేవలు గొప్పవన్నారు. విశిష్టఅతిథి కాకతీయ యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ ప్రొ.సాయన్న పేద విద్యార్థులకు మార్గదర్శిగా ఆచార్య మోహన్ సింగ్‌ను గుర్తు చేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ అర్జున్‌రావు మాట్లాడుతూ పరిపాలనాదక్షులుగా ఆయన ఆర్ట్స్ కాలేజ్‌కి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో సదస్సు కన్వీనర్ డా. జగన్ సదస్సు లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్,హయ్యర్ ఎడ్యూకేషన్ ఛైర్మన్ మహమూద్, ప్రొ. మాణిక్యాంబ, ప్రొ.వేణు గోపాల్ రెడ్డి, బాలీజీ సింగ్, డా. దత్త, డా.శ్యాం సుందర్, డా.సంగీత, డా. ఆజయ్, డా. బ్రిజేష్, డా. స్వప్న, డా. సీతారాం, డా. బండి రాజు పాల్గొన్నారు.

20-6pg10.qxd:20-6pg10.qxd 01/01/01 6:49 AM Page 1



# న్యూజిలాండ్ కెప్టెన్సీకి విలియమ్సన్ గుడ్ బై



**ఢిల్లీ:** న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. ఏడాది కాలానికి అంటే 2024-25 గాను తాను బ్లాక్ కాప్స్‌కు దూరంగా ఉండనున్నట్లు స్పష్టం చేశాడు. అదే విధంగా పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీకి వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఈ విషయాన్ని ధృవీకరించింది. దీనిపై స్పందిస్తూ విలియమ్సన్ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని పేర్కొంది. సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి తప్పుకున్నా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు మాత్రం అందుబాటులోనే ఉంటానని అతడు చెప్పినట్లు వెల్లడించింది. తమ అత్యుత్తమ బ్యాటర్‌కు ఈ వెసులుబాటు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. కాగా ప్రస్తుత టీ 20 ప్రంచ కప్-2024లో న్యూజిలాండ్ చేదు అనుభవం ఎదుర్కొంది. గ్రూప్ దశలో 4 మ్యాచ్‌లకు గాను 2 మాత్రమే విజలియమ్సన్ టీమ్ గెలిచింది. సూపర్-8 స్టేజ్‌కు కూడా చేరకుండానే వరల్డ్ కప్ టోర్నీ నుండి నిష్క్రమించింది.

ఈ నేపథ్యంలో కెప్టెన్ విలియమ్సన్ టీ 20 కెరీర్‌పై నీలి నీడలు కమ్ముకోగా, ఇప్పట్లో రిటైర్ కాబోనని మాత్రం చెప్పాడు. అయితే అనూహ్యంగా సెంట్రల్ కాంట్రాక్ట్ నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించాడు. ఇందుకు విదేశీ లీగ్ (టీ20)లలో అవకాశాలు అందిపుచ్చుకోవడం, కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేన్ విలియమ్సన్ కివీస్ బోర్డుకు వెల్లడించాడు. సుదీర్ఘకాలం పాటు న్యూజిలాండ్‌కు సేవలు అదించే క్రమంలో తన కెరీర్‌ను పొడిగించుకునేందుకే ఈ ఏడాది కాలం పాటు దూరంగా ఉండనున్నట్లు వివరించాడు.



# రెండో వన్డేలోనూ భారత్ విక్టరీ

### ఉత్కంఠ పోరులో పోటా పోటీగా శతకాలు

### భారీ లక్ష్య ఛేదనలో 5 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

### విరుచుకుపడుతున్న టీమిండియా మహిళలు

**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మహిళల వన్డే సిరీస్‌లో టీమిండియా బ్యాటర్లు విరుచుకుపడుతున్నారు. దీనికి తగినట్లుగా దక్షిణాఫ్రికా బ్యాటర్లు కూడా అదే రేంజ్‌లో ఎదుర్కొన్నారు. అయితే భారీ లక్ష్య ఛేదనలో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసి 5 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమిపాలైంది. భారత్, దక్షిణాఫ్రికా బ్యాటర్లు విరుచుకుపడుతూ ఒకరిపై ఒకరు పోటా పోటీగా శతకాలతో చెలరేగిపోయారు. దీంతో ఇరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు జరిగినా చివరకు రెండో వన్డేలో 5 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. టీమిండియా నిర్ణీత 50ఓవర్లలో 3వికెట్ల నష్టానికి326 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు దక్షిణాఫ్రికా చివరి వరకూ అలుపెరగని పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. బెంగుళూరులో బుధవారం జరిగిన రెండో వన్డేలో తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా బ్యాటర్లు పట్టపగ్గాలు లేకుండా విధ్వంసం సృష్టించారు. భారత్ ఇన్నింగ్స్‌లో మంధన, హర్మన్ సెంచరీలతో విజృంభించగా, షఫాలీ వర్మ, దయాలన్ హేమలత, రిచా ఘోష్ ఓ మోస్తరు స్కోరు చేశారు. ముఖ్యంగా వైస్ కెప్టెన్ స్మృతి మంధన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పట్టపగ్గాలు లేకుండా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ సిరీస్‌లో భాగంగా తొలి వన్డేలో 127 బంతుల్లో 117 పరుగులు, 12 ఫోర్లు, సిక్స్‌లు సాధించిన మంధన రెండో వన్డేలోనూ శతకొట్టింది. 120 బంతుల్లో 136 పరుగులు, 18 ఫోర్లు, 2 సిక్సులు చేసి తన సత్తా చూపించింది. ఈ మ్యాచలో మంధన మెరుపు శతకంతో విరుచుకుపడితే హర్మన్‌ప్రత్ కౌర్ సుడిగాలి చెంచరీతో అలరించింది. 88 బంతుల్లో 103 పరగులు, 9ఫోర్లు, 3 సిక్స్‌లతో నాట్‌గా నిలిచింది. ఇక షఫాలీ వర్మ 38 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు, దయాలన్ హేమలత 41 బంతుల్లో 24 పరుగులు, 1 ఫోరు, 2 సిక్స్‌లు, రిచా ఘోష్ 13 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్ చేసి నాటౌట్‌గా నిలిచింది. దీంతో 3 వికెట్ల నష్టానికి 50 ఓవర్లలో 325 పరుగుల భారీ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ముందుంచింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు లూరా వల్వ్లేడ్ 135 బంతుల్లో 135 పరుగులు, 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా సత్తా చాటింది, మరో బ్యాటర్ మార్జినే కాప్ 94 బంతుల్లో 114 పరుగులు, 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో టీమిండియా బౌలర్లను పటిష్టంగా ఎదుర్కొన్నారు. వీరితో పాటు నదీని డి కెర్లాక్ 22 బంతుల్లో 28 పరుగులు, అన్నేక్ బోస్క్ 23 బంతుల్లో 18 పరుగులు చేసి జట్టు స్కోరు పెంచేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. టీమిండియా బౌలర్లు అరుంధతీరెడ్డి, దీప్తి శర్మ, మంధన తలా ఒక వికెట్, పూజా వస్త్రాకర్ 2 వికెట్లు పడగొట్టారు. దీంతో 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 321 పరుగులతో దక్షిణాఫ్రికా పరాజయం చెందింది.

### పావో నుర్మీ గేమ్స్‌లో..

# నీరజ్ చోప్రాకు స్వర్ణం



**ఢిల్లీ:** పావో నుర్మీ గేమ్స్‌లో ప్రపంచ, ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. దీంతో ఈ సీజన్‌లో తన జోరును కొనసాగిస్తూ ఇప్పుడు మూడో పతాకాన్ని సాధించడం విశేషం. ఫిన్‌లాండ్‌లోని టర్కులో జరిగిన పావో నుర్మీ గేమ్స్‌లో భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జావెలిన్‌ను 85.97 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని సంపాదించి విజేతగా నిలిచాడు. ఇక ఫిన్‌లాండ్‌కు చెందిన టోనీ కెరనెన్ 84.19 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో రజతాన్ని నెగ్గగా, ఫిన్‌లాండ్‌కే చెందిన ఒలివెర్ హెలాండర్ 83.96 మీటర్ల దూరం విసిరి మూడో స్థానం కింద కాంస్య పతకాన్ని సంపాదించాడు.

ఇక గ్రెనెడాకు చెందిన, రెండుసార్లు ప్రంచఛాంపియన్ అండర్సన్ పీటర్స్ 82.58 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది నీరజ్ దోహా డైమండ్ లీగ్ మీట్‌లో రెండో స్థానాన్ని పొందగా, భువనేశ్వర్‌లో జరిగిన ఫెడరేషన్ కప్ మీట్‌లో పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

# టీమిండియా 'హెచ్ కోచ్'పై ఉత్కంఠ!

### అడ్వైజరీ కమిటీ ఇంటర్వ్యూకు గంభీర్, రామన్

### కమిటీ సిఫార్సు మేరకు బిసిసిఐ నిర్ణయం

**ఢిల్లీ:** భారత్ మాజీ ఓపెనర్లు గౌతమ్ గంభీర్, డబ్ల్యూవీ రామన్‌లు టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఆన్ లైన్ వేదికగా అడ్వైజరీ కమిటీ హెడ్ అశోక్ మల్హోత్రా నిర్వహించిన ఇంటర్వ్యూలో వీరిరువురూ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వారిని పలు ప్రశ్నలు అడిగారు. తదుపరి గంభీర్, రామన్‌లు తమ అనుభవాలు తదితర వివరాలను ప్రజెంటేషన్ ఇచ్చారు. సుమారు 40 నిముషాల పాటు ఈ ఆన్ లైన్ ఇంటర్వ్యూ జరిగింది. టీమిండియా కోసం వచ్చే మూడేళ్ల పాటు తమ అనుభవాలను ఎలా ఉపయోగిస్తారనే దానితో పాటు, పూర్తి స్థాయిలో సర్వీసు అందించేందుకు ఉన్న అవకాశాలను గూర్చి ఇరువురూ ఇంటర్వ్యూలో విపులీకరించారు. కాగా ప్రస్తుత టీ 20 వర్ద్ కప్-2024 టోర్నీ పర్యటనలో ఉన్న టీమిండియాతో పాటు, వారితో ఉన్న హెచ్ కోచ్, బ్యాటింగ్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం గత ఏడాది నవంబరు నెలతో ముగిసింది. అయితే అమెరికా, వెస్టిండీస్‌లలో జరుగుతున్న టీ 20 ప్రపంచ కప్ కోసం ద్రవిడ్‌కు తాత్కాలికంగా పొడిగింపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం ఇది వరకే భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు (బిసిసిఐ) అన్వేషణ ప్రారంభించింది. ఇందులో భాగంగా హెడ్ కోచ్ పదవి భర్తీ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు, దరఖాస్తుల స్వీకరణ, స్క్రూటినీ పూర్తియ్యాయి. స్క్రూటినీ పూర్తయ్యాక చివరకు ఇద్దరిని ఎంపిక చేసింది. వీరిలో గంభ్రీర్, రామన్‌లలో ఒకరిని ఖాయం చేసేందుకు క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగానే తుది ఇంటర్వ్యూను ఏర్పాటు చేసింది. ఇంటర్వ్యూ ముగిసిన తర్వాత క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇచ్చిన నివేదికలో సిఫార్సు చేసిన మేరకు నిర్ణయాన్ని వెలువరించాలనే యోచనలో క్రికెట్ కంట్రోల్ బోర్డు ఉంది.



# భారత్ ఆర్చరీ టీమ్‌కు టాప్ సీడింగ్



**ఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-3 టోర్నీ కాంపౌండ్ విభాగంలో భారత్ మహిళల, పరుషుల జట్లకు టాపన సీడింగ్ లభించింది. టర్కీలోని అంటాల్యాలో జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో ఆసియా క్రీడల ఛాంపియన్, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ వెన్నం జ్యోతి సురేఖ, ప్రపంచ చాంపియన్ అదితి స్వామీ, ప్రణీత్ కౌర్‌లతో కూడిన భారత్ మహిళల జట్టు 2100 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఫలితంగా టీమ్ విభాగంలో భారత్ జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. జ్యోతి సురేఖ 705 పాయింట్లతో 2వ స్థానంలోన, అదితి 699 పాయింట్లతో 10వ స్థానంలో, పరిణత్ 696 పాయింట్లతో 14వ స్థానంలో నిలిచారు. నఅలాగే భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు క్వాలిఫయింగ్‌లో భారత్ జట్టు అగ్రస్థానాన్ని దక్కించుకుంది. 710 పాయింట్లతో ప్రియాంశ్, 710 పాయింట్లతో అభిషేక్ వర్మ, 705 పాయింట్లతో ప్రధమేశ్‌లతో కూడిన భారత్ పురుషుల కాంపౌండ్ జట్టు క్వాలిఫయింగ్ రౌండ్‌లో 2125 పాయింట్లు సాధించి అగ్రస్తానాన్ని దక్కించుకుంది.

# చెస్ టోర్నమెంట్‌లో టైటిల్ దక్కించుకున్న అర్జున్

**ఢిల్లీ:** తెలంగాణ యువ చెస్ ఆటగాడు ఇరిగేసి అర్జున్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక టైటిల్ చేరింది. ఆర్మేనియాలోని జెర్ముక్ వేదికగా జరిగిన స్టెపన్ అవగ్యన్ మెమోరియల్ చెస్ టోర్నీమెంట్‌లో అర్జున్ విజేతగా నిలిచాడు. ఈ చెస్ టోర్నమెంట్ చివరి 9వ రౌండ్‌లో నల్లపావుతో బరిలోకి దిగిన అర్జున్, ఆర్మేనియాకే చెందిన పెట్రోస్యన్‌తో గేమ్‌ను 43 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. దీంతో 6.5 పాయింట్లతో అర్జున్ టైటిల్ నెగ్గాడు.

ఈ టోర్నీలో 9 గేములు ఆడిన అర్జున్ నాలుగింటిలో గెలిచి 5గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. పెట్రోస్యన్‌తో మ్యాచ్ కంటే ముందే రష్యా ఆటగాడు వోలోడర్ ముర్జిన్‌ను ఓడించి మరో రెండు రౌండ్లు ఉండగానే టైటిల్ ఖాయంచేసుకున్నాడు. తాజావిజయంతో ప్రపంచ చెస్‌లైవ్ ర్యాంకింగ్స్‌లో2,778 పాయింట్లతో నాలుగోస్థానానికి దూసుకెళ్లాడు. కార్ల్‌సన్,నకమురా, ఫాబియానో తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

## వాణిజ్యం


# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో బుధవారం ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు ఆద్యంతం అదే జోరును కొనసాగించలేకపోయాయి. కొత్త గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. చివరికి సెన్సెక్స్ 36 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 41 పాయింట్లు నష్టపోయింది. ఉదయం 77,543 పాయింట్ల వద్ద ఉత్సాహంగా మొదలైన సెన్సెక్స్ ఒక దశలో 77,851 పాయింట్ల వద్ద సరికొత్త జీవనకాల గరిష్టానికి చేరింది. అయితే దేశీయంగా దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలను దెబ్బ తీశాయి. దీంతో ఇంట్రాడేలో 76,954 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచీ, చివరికి 36.45 పాయింట్ల స్వల్పంగా లాభపడి 77,337.59 పాయింట్ల వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 23,412-23,664 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 41.90 పాయింట్లు నష్టపోయి 23,516 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.45 వద్ద ముగిసింది. బ్యాంకింగ్, ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. మెటల్, చమురు, రియాల్టీ, ఆటో మొబైల్ సూచీలు 1-3 శాతం మేర నష్టపోయాయి. నిఫ్టీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, హిండాల్కో, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## ఎంపిక చేసిన మార్గాల్లో ప్రీమియం ఎకానమీ సేవలు

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశీయంగా ఎంపిక చేసిన కొన్ని మార్గాల్లో జులై నుంచి ప్రీమియం ఎకానమీ సేవలు ఆరంభిస్తున్నట్లు ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలియచేసింది. దేశీయ సంస్థల్లో ప్రస్తుతం విస్తారా మాత్రమే డొమెస్టిక్ మార్గాల్లో ఈ శ్రేణి సేవలు అందిస్తోంది. ఇప్పటికే మూడు శ్రేణుల కాన్ఫిగరేషన్‌తో రెండు ఏ320 నియో విమానాల్లో మార్పులు చేయించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. వీటిల్లో 8 బిజినెస్ క్లాస్, అదనపు లెగ్ రూమ్‌లతో మరో 24 ప్రీమియం ఎకానమీ, 132 ఎకానమీ సీట్లు ఉండనున్నట్లు వెల్లడించింది. తమ అతిథులకు మెరుగైన ఆప్షన్లు ఉండాలనే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సంస్థ పేర్కొంది. తమ చిన్న శ్రేణి విమానాల్లో తొలిసారి ఎయిరిండియా ఇటువంటి సేవలను అందుబాటులోకి తెచ్చింది. 'మా విమానాల్లో ప్రయాణ అనుభవాన్ని మెరుగుపర్చేలా చిన్నశ్రేణి విమానాల్లో ఇంటీరియర్‌లో మార్పులు చేసి త్రీక్లాస్ క్యాబిన్‌ను అందుబాటులోకి తెచ్చాం' అని ఎయిరిండియా సిఇఒ, ఎండి క్యాంప్‌బెల్ విల్సన్ పేర్కొన్నారు. కంపెనీ నిర్వహిస్తున్న దేశీయ, స్వల్పదూరం ప్రయాణించే అంతర్జాతీయ విమానాల్లో ఈ సౌకర్యాలను తొలుత అప్‌గ్రేడ్ చేయనున్నాయి. వీటిల్లో ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ బి777 విమానాలు ఉండనున్నాయి. ఇక పెద్ద విమానాల్లో రానున్న రెండేళ్లలో ఇటువంటి అప్‌గ్రేడ్లు చేసే అవకాశం ఉంది. వచ్చే యేడాదిలోపు ఎయిరిండియా త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌ను మొత్తం చిన్న ఆకారం విమానాల్లో సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం ఉన్న విమానాలను మెల్లగా రీఫిటింగ్‌కు పంపనున్నారు. కొత్తగా వచ్చేవి మాత్రం త్రీక్లాస్ కాన్ఫిగరేషన్‌తోనే వస్తాయి.



# ఇండస్ టవర్స్‌లో ఎయిర్‌టెల్ వాటా విక్రయం..



**ముంబై, జూన్ 19:** బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లో ఇండస్ టవర్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. వాస్తవానికి వొడాఫోన్ సంస్థ తన టవర్స్ వ్యాపారంలో దాదాపు 20శాతం విక్రయించడంతో పెద్ద ప్రకంపనలు నమోదయ్యాయి. ఈ క్రమంలో భారీగా కంపెనీ షేర్లు బుధవారం చేతులు మారాయి. టెలికం దిగ్గజం ఎయిర్‌టెల్ బుధవారం ఇండస్ టవర్స్ కంపెనీలో ఒకశాతం వాటాను కొనుగోలు చేయడం విశేషం. ఈ క్రమంలో టెలికం దిగ్గజం ఏకంగా 2.695 కోట్ల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసింది. అయితే దీనికి ముందు ఇండస్ టవర్స్ వ్యాపారంలో ఎయిర్‌టెల్ 47.95 శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. వొడాఫోన్ గ్రూప్ ఇండస్ టవర్స్ కంపెనీకి చెందిన 53.3 కోట్ల షేర్లను విక్రయించి రూ.17,065 కోట్లను సమీకరించింది. వొడాఫోన్ తన ఆర్థిక పరిస్థితులను క్రమబద్ధీకరించడానికి ఈ విక్రయం తీసుకుందని వెల్లడైంది. అయితే ఇంట్రాడేలో ఇండస్ టవర్స్ కంపెనీ షేర్లు దాదాపు 6శాతం పడిపోయాయి. బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌గ్రూప్ ఇండస్ టవర్‌నస కంపెనీలో దాదాపు 19శాతం వాటాను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. అయితే బ్లాక్ డీల్ లావాదేవీకి ముందు, వొడాఫోన్ గ్రూప్ 567.2 మిలియన్ షేర్లను లేదా టవర్ కంపెనీలో 21శాతం వాటాను కలిగి ఉంది. అదే సమయంలో బ్లాక్ డీల్ కోసం ధర బ్యాండ్ ఒకోనక షేరుకు రూ.310-341 మధ్య నిర్ణయించబడింది.

# 49% పెరిగిన డిజిటల్ రుణాలు

**ముంబై, జూన్ 19:** డిజిటల్ రుణాల గురించి ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, వాటి డిమాండ్ మాత్రం గణనీయమైన వేగంతో పెరుగుతోంది. తాజాగా పరిశ్రమల సంఘం ఫిన్‌టెక్ అసోసియేషన్ ఫర్ కన్స్యూమర్ ఎంపవర్‌మెంట్ (ఫేస్) నివేదిక 2023-24 ఆర్థిక సంవత్సరంలో డిజిటల్ రుణాలు ఏకంగా 49శాతం పెరిగి రూ.1.46 లక్షల కోట్లకు చేరుకున్నాయని వెల్లడించింది. అలాగే డిజిటల్ రుణాలసంఖ్య 35శాతం పెరిగి 10కోట్లకుపైగా చేరాయని తెలిపింది. మొత్తం 37 రిజిస్టర్డ్ ఫిన్‌టెక్ కంపెనీల నుంచి ఫేస్ సమాచారం సేకరించింది. డిజిటల్ రుణాల విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆందోళనలు వ్యక్తం చేస్తూనేఉంది. అటువంటి రుణాల్లో జరిగే మోసాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ మార్గదర్శకాలను రూపొందిస్తోంది. నివేదిక ప్రకారం, ఈ యేడాది మార్చి త్రైమాసికంలో ఫిన్‌టెక్ కంపెనీలు సగటున రూ.13,418 రుణాన్ని అందించాయి. మొత్తం రూ.40,322 కోట్ల విలువైన 2.69 కోట్ల రుణాలను పంపిణీ చేశాయి. గతేడాది ఇదే సమయంలో సగటు డిజిటల్ రుణం రూ.12,648గా ఉందని పేర్కొన్నాయి.

# 'టాటా' వాహనాల ధరల పెంపు



**ముంబై, జూన్ 19:** ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటామోటార్స్ మరోసారి వాహనాల ధరల పెంపునకు సిద్ధమైంది. వాణిజ్య వాహనాల ధరలను పెంచనున్నట్లు బుధ వారం ప్రకటించింది. ఎక్స్‌షోరూం ధరలపై 2 శాతం వరకు పెంపు ఉంటుందని పేర్కొంది. కొత్త ధరలు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. నిర్వహణ వ్యయాలు, ముడి సరుకుల ధరలు పెరిగిన నేపథ్యం లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా మోటార్స్ ఎక్స్చేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. నిర్దిష్ట మోడల్, వేరియంట్ ఆధారంగా ధరల పెంపులో మార్పు ఉంటుంది. అయితే కంపెనీ వాణిజ్య వాహన ధరల్ని పెంచడం ఈ యేడాదిలో ఇది మూడోసారి. మరోవైపు కంపెనీ టాటా మోటార్స్‌ను రెండు వేర్వేరు నమోదిత సంస్థలుగా ప్రకటించింది. ఇకపై కమర్షియల్ వాహనవిభాగం, దాని పెట్టుబడులు ఓ సంస్థగా ఉంటాయి. ప్యాసింజర్, ఎలక్ట్రిక్,జాగ్వార్ ల్యాండ్‌రోవర్‌తో కూడిన ప్రయాణికుల వాహనవిభాగం, దాని పెట్టుబడు లు ఇంకో సంస్థగా ఉండనున్నాయి.

# భారీగా బంగారం, వెండి దిగుమతులు

**న్యూఢిల్లీ, జూన్ 19:** యుఎఇ నుంచి బంగారం, వెండి దిగుమతులు గత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెరిగాయి. 210 శాతం అధికంగా 10.7 బిలియన్ డాలర్లు విలువైన బంగారం, దిగుమతులు నమోదైనట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీయేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ అధ్యయనంలో తెలిసింది. 2022-23లో బంగారం, వెండి దిగుమతుల విలువ 3.5 బిలియన్ డాలర్లుగానే ఉంది. భారత్-యుఎఇ సమగ్ర అర్థిక భాగస్వామ్య ఒప్పందం (సిఇపిఎ) కింద యుఎఇకి భారత్ కల్పించిన కస్టమ్స్ డ్యూటీ రాయితీలే ఈ పెరుగుదలకు కారణమని జిటిఆర్ఐ ఓ నివేదికలో వెల్లడించింది. పెరిగిన దిగుమతులను నియంత్రించేందుకు కస్టమ్స్ డ్యూటీ రాయితీలను సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. యుఎఇ నుంచి వెండి దిగుమతులపై 7శాతం టారిఫ్ రాయితీని భారత్ కల్పిస్తోంది. దిగుమతుల పరిమాణంపై ఎలాంటి పరిమితి విధించలేదు. అదే బంగారం అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో 160 మెట్రిక్ టన్నుల వరకు ఒక శాతం డ్యూటీ రాయితీ కింద అనుమతించింది. 2022 మే నుంచి రెండు దేశాల మధ్య సిఇపిఎ అమల్లోకి వచ్చింది. దీనికి తోడు గిఫ్ట్ సిటీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్చేంజ్' ద్వారా యుఎఇ నుంచి ప్రైవేట్ సంస్థలు బంగారం, వెండి దిగుమతులకు ప్రభుత్వం అనుమతించింది. బంగారం, వెండి మినహా యుఎఇ నుంచి ఇతర ఉత్పత్తుల దిగుమతులు గత ఆర్థిక సంవత్సరంలో క్షీణించాయి. 2022-23లో 48బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు యుఎఇ నుంచి భారత్‌కు రాగా 2023-24లో 9.8శాతం తక్కువగా 48బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. యుఇఎ నుంచి బంగారం, వెండి దిగుమతులు ఇక ముందూ ఇదే స్థాయిలో కొనసాగకపోవచ్చని జిటిఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఎందుకంటే యుఎఇలో బంగారం లేదా వెండితవ్వకాలు లేవని, ఆ దేశానికి ఈ ఉత్పత్తుల ఎగుమతులతో ఒనగూడే అదనపు విలువ ఏమంత ఉండదన్నారు. 'ప్రస్తుతం భారత్‌లో బంగారం, వెండి ఆభరణాల దిగుమతులపై 15శాతం సుంకం అమలవుతోంది. ఇదే అసలు మూలంలోని సమస్య. టారిఫ్‌లను 5శాతా నికి తగ్గించినట్లయితే అక్రమ రవాణా, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుది' అని శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు. యుఎఇ నుంచి దిగుమతులపై తక్కువ టారిఫ్ నేపథ్యంలో ఆర్బిట్రేజ్ ట్రేడింగ్‌ను నియంత్రించేందుకు రాయితీతో కూడి కస్టమ్స్ సుంకాలను సమీక్షించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.



# 4% తగ్గిన డీజిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశవ్యాప్తంగా జూన్ ప్రథమార్థంలో డీజిల్ వినియోగం 4శాతం క్షీణించింది. కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న తీవ్ర వేడి వాతావరణ పరిస్థితులు రవాణాపై ప్రభావం చూపించడం వల్లే వినియోగం తగ్గినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఎన్నికల తరుణంలో ఇంధన విక్రయాలు పెరుగుతుంటాయి. కానీ ఈ యేడాది ఎన్నికల సమయంలో వినియోగం నెలవారీగా క్షీణిస్తూ వచ్చింది. ఎన్నికలు ముగిసిన మరుసటి నెలలోనూ వినియోగం తగ్గడం వాతావరణ పరిస్థితుల వల్లేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జూన్ 1 నుంచి 15 మధ్య 3.95 మిలియన్ టన్నుల డీజిల్ విక్రయాలు నమోదైనట్లు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ సంస్థల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 3.9శాతం తక్కువ కావడం విశేషం. అంతేకాకుండా ఈ యేడాది మార్చిలో 2.7శాతం, ఏప్రిల్‌లో 2.3 శాతం, మే నెలలో 1.1 శాతం చొప్పున డీజిల్ విక్రయాలు క్షీణించాయి. ఇక జూన్ మొదటి 15 రోజుల్లో పెట్రోల్ అమ్మకాలు 1.42 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. క్రితం యేడాది ఇదే కాలంలోనూ 1.41 మిలియన్ టన్నుల విక్రయాలే జరిగాయి. మే నెల మొదటి అర్థ భాగంలోని విక్రయాలతో పోల్చి చూస్తే అమ్మకాలు 3.6శాతం తగ్గాయి. వేసవిలో అధిక వేడి నుంచి ఉపశమనం కోసం కార్లలో ఏసీ వినియోగం పెరుగుతుంది. ఇది అధిక ఇంధన వినియోగానికి దారితీస్తుంది. అయినా కానీ, ఈ వేసవిలో ఇంధన అమ్మకాలు క్షీణించాయి. ఏప్రిల్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.2 చొప్పున ప్రభుత్వ రంగ సంస్థలు తగ్గించడం కూడా అమ్మకాలకు ప్రేరణ నివ్వలేదని తెలుస్తోంది. పెట్రోలియం ఉత్పత్తుల మొత్తం అమ్మకాల్లో డీజిల్ వాటా 40శాతంగా ఉంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14